9-9Pg1exHMNWJQE.qxd:9-9Pg1exHMNWJQE.qxd 01/01/01 8:55 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

9-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 222 పేజీలు: 12 వెల: 6.50




తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు 3లో

బ్రిక్స్ సదస్సుకోసం రష్యాకు అజిత్ దోవల్ 9లో


# వరద నష్టం రూ.6882 కోట్లు

- ప్రాథమిక నివేదిక సిద్ధం
- విజయవాడలోకి ఇక వరద నీరు రాకుండా చర్యలు
- బుడమేరు మూడుగండ్లు పూడ్చివేత
- నేటి నుంచి ఇంటింటికి వెళ్లి పూర్తినష్టం అంచనా



**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల కారణంగా రూ.6,882 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రాథమిక నివేదికను రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపిస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.వినాయక చవితిరోజు రాష్ట్రంలో చారిత్రాత్మక దినమన్నారు.బుడమేరు మూడు గండ్లు పూడ్చివేసామన్నారు.మన ఇంజినీరింగ్ విభాగం పనితీరును ఆర్మీ ప్రశంసిందన్నారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు జరిగిన చర్యలను వానను లెక్క చేయకుండా మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్ పర్యవేక్షించారు,వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ లోకి నీళ్ల రావని, భవిష్యత్తులో కూడ వరదలు వచ్చినా నీళ్ల రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆర్ అండ్ బీకి రూ.2,164.5 కోట్లు,నీటి వనరుల శాఖకు రూ.1568.5 కోట్లు,పురపాలక శాఖకు రూ.1,160 కోట్లు,రెవిన్యూ శాఖకు రూ.750 కోట్లు,విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.201 కోట్లు,పంచాయితీ రోడ్లకు రూ.167.5 కోట్లు,మత్స్య శాఖకు రూ.157.86 కోట్లు,గ్రామీణ నీటి సరఫరాకు రూ.75.5 కోట్లు,ఉద్యానశాఖకు 39.9 కోట్లు,పశుసంవర్థక శాఖకు రూ.11.5 కోట్లు,అగ్నిమాపక శాఖకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్రంలో పర్యటించి వరదను అంచనా వేశారు.ఆదివారం సైతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వరద భాధితుల కష్టాలను దృష్టిలో ఉంచుకునే పండుగ పూట కూడా అవిశ్రాంతంగా పనిచేస్తున్నామన్నారు. నిత్యావసరాల పంపిణీ,పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. బాధిత ప్రజలకు త్వరితగతిన రిలీఫ్ ఇచ్చేందుకు పండుగ నాడు కూడ పని చేయాలని కోరారు. రేపు సాయంత్రానికి పూర్తిగా వీధుల్లో వరద నీరు తగ్గిపోతుందన్నారు. బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కూడ శరవేగంగా జరుగుతోందన్నారు. పంపిణీ త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వరద ప్రభావం వల్ల 6వ డివిజన్‌లో నిత్యావసర సరుకులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కోరుతున్నారని,వారికి కూడ సరుకుల కిట్‌లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లల్లోజరిగిన నష్టంపై >>2



ఆదివారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

## వరద పరిస్థితి, సహాయ చర్యలపై గవర్నర్‌కు వివరించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఆదివారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. బుడమేరు వరద ముంపుతో విజయవాడ పట్టణానికి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలకు జరిగిన భారీ నష్టాన్ని గురించి సిఎం చంద్రబాబు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు. ప్రధానంగా బుడమేరు ముంపుతో విజయవాడ విలయవాడగా మారిందని, వరదలు తెరపిచ్చి,వారం దాటుతున్నా అనేక ప్రాంతాలు ఇంకా ముంపులో ఉన్నాయని వివరించారు. తాజాగా మళ్లీ బంగాళాఖాతంలో >>2



ఆదివారం బోర్నగూడెం వద్ద లోయలో పడిన బస్సు

# లోయలోపడిన ఆర్టీసీ బస్సు

## బోర్నగూడెం వద్ద దుర్ఘటన, 16 మందికి గాయాలు

**రాజవొమ్మంగి , సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామ సమీపంలో ఆదివారం మద్యాహ్నం ఓ బస్సు ఆర్‌అండ్‌బి రహదారిపై ఉన్న ఇనుప వంతెనను ఢీకొట్టి ప్రక్కనే ఉన్న లోయలోకి దూసుకుని వెళ్లింది. ఈప్రమాద సమయంలో 25 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు.ఆసమయంలో రాజవొమ్మంగి నుండి అడ్డతీగల మండలం తిమ్మాపురంలో జరిగే ఓ కార్యక్రమానికి వెళ్తున్న అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షుడు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అద్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి దన్నుదొర,శివ,మరిచర్ల శ్రీనివాస్, లోవరాజు, నూకరాజులు బస్సులో నుండి ప్రయాణికులను బయటకు తీసారు. కొంతమంది అద్దాలను బద్దలు కొట్టుకుని బయటకు వచ్చారు. గాయాలు అయిన అందరినీ ఆటోలో తరలించడానికి టిడిపి నాయకులు సహకరించినట్లు బాధితులు తెలిపారు. జెడ్డంగి పిహెచ్‌సికి చేరిన 16 మందికి వైద్యాధికారి డా.నాగార్జున వైద్య పరీక్షలను చేసి వారిలో ఆరుగురిని మెరుగైన వైద్యానికి రాజమండ్రి, ఏలేశ్వరం, నర్సీపట్నం రిఫర్ చేసారు. ప్రయాణికులు ఇచ్చిన పిర్యాదుపై రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు >>2

# మున్నేరుకు మరింత వరద

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

## డేంజర్ జోన్‌లో మున్నేరు పరీవాహక ప్రాంతం



**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** మున్నేరు వరద ప్రమాదం పొంచి ఉండటంతో ఉభయ తెలుగురాష్ట్రాల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ఖమ్మంలోని మున్నేరుకు వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం ప్రవాహం 16 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 24 అడుగులకు చేరితో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. అధికారులు వరద ప్రభావిత కాలనీల్లోని బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతం డేంజర్ జోన్‌లో ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆదివారం అర్థరాత్రికి మళ్లీ వరద వచ్చే అవకాశం ఉంది. ఈ వరద ప్రభావం ఆంధ్ర ప్రాంతంపై స్పష్టంగా కనపడే అవకాశం ఉంది.దిగువ నీరు తన్నుకుని రావడంతో ఇటీవల ఎన్టీఆర్ జిల్లా పరిధిలో క్యాజ్‌వే కొట్టుపోయిన లింగాల వత్సవాయి,ఖమ్మం ప్రాంతాల్లో మున్నేరు ఉధృతంగా ఉంది.పెనుగంచి ప్రోలు దగ్గర వరద పొంగి ప్రవహిస్తుంది.నందిగామ,కీసర వంతెనల దిగువన మున్నేరు వరద ఉధృతి అధికంగా ఉంది.దీంతో ఏపి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.వారిని సిఎం చంద్రబాబు ఎలెర్ట్ చేసారు. ఇదే సందర్భంలో ఖమ్మం ప్రాంతంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయనున్నారు. అక్కడి ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. శనివారం రాత్రి మున్నేరు ముందు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.

ఆదివారం మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రానున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. వరద తీవ్రత పెరిగినా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆదివారం రాత్రి కలెక్టర్,సిపీ ముందు కాలనీల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

మరోవైపు ఎగువన ఉన్న మహబూబాబాద్, గార్ల,బయ్యారం మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది.

### బుడమేరు వరద నీటిలో చిక్కుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నానికి చెందినసాఫ్ట్‌వేర్ ఉద్యోగి కలిదిండి ఫణికుమార్ బుడమేరు వరద నీటిలో చిక్కుకున్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఆయన వినాయకచవితి సందర్భంగా స్వగ్రామానికి వెళ్లారు. శనివారం గన్నవరంలోని బంధువుల ఇంటికి వెళ్లి సాయంత్రం తిరిగి మచిలీపట్నం బయల్దేరాడు. విజయవాడ మీదుగా వెళ్లాలని స్థానికులు చెప్పినా వినిపించుకోలేదు. కేసరపల్లి-ఉప్పులూరు-కంకిపాడు మీదుగా వెళ్తానంటూ దూసుకొచ్చి బుడమేరు వాగు వరద నీటిలో చిక్కుకున్నాడు. అతడిని బయటకు తీసేందుకు స్థానికుల సహాయంతో పోలీసులు యత్నిస్తున్నారు.



# వర్షాలపై అధికారులు అప్రమత్తం కావాలి

## హెచ్చరించిన డి.సిఎం పవన్

## నేడు కాకినాడ జిల్లా పర్యటన

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వరదలు,భారీ వర్షాల హెచ్చరికలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.ఇక్కడి తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా వరదలు,సహయక చర్యలపై ఏలేరు రిజర్వాయర్‌పై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్‌కి జల ప్రవాహం పెరుగుతుండటం,వర్షాల కారణంగా వరద ముప్పు పొంచి ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు.ముంపు ప్రభావిత గ్రామాల పరిస్దితిపై పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం చేపట్టాలన్నారు. 24 టీఎంసీల సామర్ద్యం కలిగిన ఏలేరు రిజర్వా యర్‌కి ఇప్పటికి 21 టీఎంసీలకు చేరడం వలన అందరం జాగ్రత్త పడాలన్నారు. >>10



పిల్లాడిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

# బోటులోనే డెలివరీ!

## అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలింపు

## వరద ప్రాంతం నుంచి గర్భిణిని కాపాడిన అధికారులు

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 8,ప్రభాత వార్త:** వాంబే కాలనీలో నొప్పులతో భాధపడుతున్న గర్భిణీ స్త్రీని సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ వరకు తరలించే దారిలో,నగరపాలక సంస్థ బోటులోనే సదరు మహిళ ప్రసవించింది. నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్‌వారి బృందం అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్ వద్దకు బోటును తీసుకొచ్చాక అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి,బిడ్డ క్షేమమని డాక్టర్ తెలిపారు. సిఎం ఆదేశాలతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి వచ్చిన అత్యవసర ఫిర్యాదును,విజయవాడ నగరపాలక సంస్థ బృందం,తక్షణమే చర్యలు తీసుకున్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో నేటినుంచి ఆరోగ్య సర్వేలు

## విజయవాడలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న మెడికల్ క్యాంపులు

## లక్ష పైగా మెడికల్ కిట్ల పంపిణీ, వ్యాధులు సంక్రమించకుండా గట్టి చర్యలు : మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ముంపు ప్రాంతాలో ఈ నెల 9వ తేది నుండి 3 రోజులపాటు ఆరోగ్యన సర్వేలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. విజయవాడ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో విపత్తు సంభవించింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో సిఎం చంద్రబాబు వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షను నిర్వహించారు.ఈ వివరాలను సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు, ఇప్పటికే విజయవాడ నగర 32 వార్డుల్లో 184 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసాం.లక్షకు పైగా మెడికల్ కిట్లు పంపిణీ చేశాం. రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాల్లో కూడ పంపిణీ.సర్వే ద్వారా ఇతర ఆరోగ్య సమస్యలున్న వారికి కూడ చికిత్సను అందిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

దార్శనికత,ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కల్గిన నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో ఇప్పుడు విజయవాడలో చూస్తున్నామన్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బుడమేరుకు గండ్లు ఏర్పడ్డాయని, భారీ వర్షాలు వరద ధాటికి 32 వార్డు సచివాలయాలు నీట మునిగాయన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో సిఎం చంద్రబాబు కలెక్టరేట్‌నే క్యాంపు ఆఫీస్‌గా మార్చుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్యశాఖ కూడ మరింత అప్రమత్తమైందని, 32 వార్డు సచివాలయాల్లో 184 మెడికల్ >>2

### డక్కిలి వెలుగు కార్యాలయంలో ఏడుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

**డక్కిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా డక్కిలి మండల వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందిపై సస్పెన్స్ వేటు పడింది. ఈ కార్యాలయంలో పనిచేస్తూ పేదలు, నిరక్ష్యరాసులు అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను మళ్లించి వారు స్వాహ చేసిన వ్యవహారంలోఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఆ జిల్లా డిఆర్‌డీఏ పీడీ సాంబ శివారెడ్డి ఈనెల 6వతేదిన ఆదేశాలు ఇచ్చారు. ఈవ్యవహారానికి సంబంధించి పూర్వపరాలు >>10



ఆదివారం ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్ల పనులు పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# 'ప్రకాశం' గేట్ల పనులు పరిశీలించిన సిఎం


## బ్యారేజి పటిష్టతకు నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశం

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజి గేట్లను సిఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు. గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లను ఆయన పరిశీలించారు. కృష్ణానదీ ప్రవాహం గురించి ఇంజనీర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుండి భారీగా ప్రవాహం వస్తోందని ఇంజనీర్లు సిఎంకు వివరించారు. కౌంటర్ వెయిట్ల నిర్మాణంలో కృషి చేసిన వారిని ఈ సందర్భంగా ఆయన అభిందించారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతకు నివేదిక ఇవ్వాలని సిఎం కోరారని కన్నయ్య నాయుడు తెలిపారు. డ్యామ్‌కు, గేట్లకు ప్రమాదం జరుగకుండా.. ప్రవాహానికి అడ్డుగా ఉన్న నాలుగు బోట్లు తీయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణానదికి వరద ఉధృతి మళ్లీ పెరుగుతుంది.

దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ఈ సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక చేసే అవకాశం ఉంది.ఎగువ నుంచి వస్తున్న నీటి వలన ప్రకాశం బ్యారేజీకి వరద నీరు చేరింది.శ్రీశైలం డ్యాం వద్ద ఇన్‌ఫ్లో 2.86,ఔట్ ఫ్లో 3.09 లక్షల క్యూసెక్కులు వస్తుంది.నాగార్జున సాగర్ వద్ద ఇన్‌ఫ్లో,ఔట్ ఫ్లో 2.99 లక్షల క్యూసె >>2

9-9pg2exHMNWJQE.qxd:9-9pg2exHMNWJQE.qxd 01/01/01 8:48 AM Page 1





ఆదివారం సిఎం చంద్రబాబుకు రూ.కోటి విరాళం చెక్కును అందజేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# రూ. 6882 కోట్లు

>> ఎన్యూమరేషన్ కూడ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్యపనులను అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ల శుభ్రతను మరింత వేగవంతం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సిఎం చంద్రబాబుకు కాన్ఫరెన్స్‌లో అధికారులు వివరించారు. బుడమేరు గండ్ల పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్‌ఫోర్సు విభాగం పనిచేస్తోంది. యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టి, ఇప్పటికే మూడు గండ్లను పూడ్చివేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యావసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహార్ వీటిని పంపిణీ చేస్తారు. మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసారు. ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, రెండు కిలోల చొప్పున ఉల్లిపాయలు, బంగాళ దుంపలు లీటరు నూనె ఉంటాయి, మొత్తం రెండు లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు వీటిని ఏర్పాట్లు చేసారు. ఈపోస్ మీషన్ ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. రేషన్‌కార్డు లేని వారికి ఆధార్, బయోమెట్రిక్ ద్వారా కిట్‌లను అందించనున్నారు., ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లిటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. ఇంటింటికి వెళ్ళి మందుల కిట్లు ఇవ్వాలన్నారు. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. వరదలకు ముంపుకు గురయ్యే ప్రాంతాలకు భారీగా నిధులు కేటాయించి, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్లల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక స్టవ్వో, ఏసీనో, ఫ్రిజ్ ఇలా వివిధ వస్తువులు పోయాయి. బట్టలు, ఫర్నిచర్ వంటివీ పాడయ్యాయి. ఇలాంటి దానికి ఏం చేయాలో ఆలోచిస్తున్నాం. మొదటగా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించాం. రుణాల రీషెడ్యూల్ లేదా రుణ భారం తగ్గించడం ఇలా ఏం చేయగలుగుతామో సీరియస్‌గా ఎకసర్‌సైజ్ చేస్తున్నాం, వరద బాధితులకు రేషన్ చేరుస్తున్నాం. నిన్నటికి 4,17,080 మందికి బ్రేక్‌ఫాస్ట్‌ను పంపామన్నారు. 66,454మందికి రేషన్ చేర్చామన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నుండి నష్ట గణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇందుకోసం బయటి నుండి ఎన్యూమరేటర్స్‌ను పిలిపించాం. వారందరికీ ఆదివారం శిక్షణ ఇస్తాం. ఇళ్లు, దుకాణాలు, ఇలా అన్నింటినీ ఎన్యూమరేట్ చేసి చేస్తాం. ఏ మాత్రం అశ్రద్ద చేయకుండా ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడానికి కార్యక్రమాలు చేపడుతోంది.

చాలా మంది బురదలో ఉండిఉండి మానసికంగా ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది. వీరు బయటకు వెళ్లడం వల్ల ఆందోళన కొంత తగ్గుతుందని భావించి ఉచితంగా బస్సు సర్వీసులు కూడ నడుపుతున్నామన్నారు.

## సిఎం సహాయనిధికి రూ.కోటి విరాళం

### అందజేసిన డి.సిఎం పవన్


**విజయవాడ, సెప్టెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ కల్లెక్టరేట్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. వరద బాధితులకు సహాయార్థం ప్రకటించిన రూ.కోటి చెక్కును చంద్రబాబు నాయుడుకు పవన్‌కల్యాణ్ అందచేశారు. పవన్‌కల్యాణ్ ఆరోగ్యంపై ముఖ్యమంత్రి ఆరా తీసారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకునికి ఉపముఖ్య మంత్రి పూజాదికాలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా రూ.ఆరుకోట్లు విరాళం ప్రకటించారు. ఆయన ఇందులో ఎపి సిఎం వరదసహయనిధికి రూ.కోటిని ప్రకటించి, ఆ చెక్కును వ్యక్తిగతంగా అందించారు. పవన్ తెలంగాణ వరద బాధితులకు అక్కడి ముఖ్య మంత్రి సహాయనిధికి రూ.1కోటిని ప్రకటించారు. 400 గ్రామ పంచాయితీలు ఒక్కింటికి రూ.లక్ష ప్రకటించారు.

## పరిశీలించిన సిఎం

>> క్కులు, పులిచింతల వద్ద ఇన్‌ఫ్లో 2.75 ఔట్ ఫ్లో 2.97 లక్షల క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 3.88 లక్షల క్యూసెక్కులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతాయి. జాగ్రత్తగా ఉండాలి. తీర ప్రాంతాలను అప్రమత్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. దీంతో పాటు రాష్ట్రంలో మళ్లీ వర్షాలు బంగాళా ఖాతంలో అల్ప పీడనం కారణంగా కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉన్నందున ప్రాజెక్ట్ స్టోరేజీ కెపాసిటిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని అక్కడి అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఆర్టీసీ బస్సు

>> తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రి నుండి నర్సీపట్నం వైపు వస్తున్న ఎపి.37 యుఎన్. 1288 నెంబరు గల అల్ట్రా పల్లెవెలుగు రాజమండ్రి డిపో బస్సులో 25 మంది ప్రయాణికులున్నారన్నారు. ఏలేశ్వరం కాంప్లెక్సు నుండి 11.45 ని.బయలుదేరి బొర్నగూడెం గ్రామ సమీపంలో వాగుపై ఉన్న ఇనుప వంతెనను బస్సు ఢీకొట్టి లోయలోకి పడిపోయిందన్నారు, ప్రమాద ప్రాంతాన్ని సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బంది పరిశీలించి జెడ్డంగి పిహెచ్‌సిలో వైద్యసేవలను పొందుతున్న వారిని ప్రమాద పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి ఇచ్చిన పిర్యాదుపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



ఆదివారం సిఎం చంద్రబాబుకు విరాళం చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

## వరద బాధితులకు శిద్దా రూ. 50 లక్షల విరాళం

**ఒంగోలు, ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రూ.50 లక్షలు విరాళాన్ని మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్య ప్రకాశరావులు సిఎంకు అందజేశారు.

ఆదివారం సాయంత్రం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో కలిసి రూ. 50 లక్షల రూపాయల చెక్కును సిఎంకు అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకు అండగా సిఎం సహాయనిధికి రూ.50లక్షల విరాళం అందజేసిన శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

## సిఎం చంద్రబాబు భేటీ

>> ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మళ్లీ నదులు పొంగుతున్నాయన్నారు. ఇటీవల వరద ముంపు తగ్గిందనుకున్న ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో వానలకు మున్నేరు పొంగుతుందని వివరించారు. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర పంటనష్టం, ఆస్తినష్టం భారీగా ఉందని తెలిపారు. 33మంది మరణించారని, పశు, పంటనష్టం భారీగా జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో రూ.6,882కోట్లు వరద నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేసారని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో రాష్ట్ర పరిస్థితిని కేంద్రానికి వివరించాలని రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను చంద్రబాబు కోరారు. వరద బాధిత ప్రాంత ప్రజలను గమనించినప్పుడు ఎంతో హృదయ విదారకంగా కన్పించిందన్నారు. రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్రంలో వరద సహాయక చర్యలు విషయంలో సిఎం చంద్రబాబు తీసుకుంటున్న శ్రద్దను కొనియాడారు. స్వయంగా బాధితుల దగ్గరకు వెళ్లి సేవలను గమనించడం. వారికి భరోసా కల్పించడం ప్రశంసాపూర్వకం అంశంగా రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అభిప్రాయపడ్డారు.

## ఆరోగ్య సర్వేలు

>> క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ఆరు రకాల మందులతో కూడిన లక్షకు పైగా మెడికల్ కిట్లను ఇప్పటికే పంపిణీ చేశామని, రానున్న రోజుల్లోల ఈ మెడికల్ కిట్లను రాష్ట్ర వ్యాప్తంగా కూడ పంపిణీ చేస్తామన్నారు. తొమ్మిదో తేదీ నుండి మూడు రోజుల పాటు డోర్ టు డోర్ మెడికల్ సర్వే నిర్వహిస్తామన్నారు. మెడికల్ క్యాంపుల్లో 71 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు 6 వేల ఓపి సర్వీసులు వచ్చాయని, 2900 విష జ్వరాలకు సంబంధించి 900 డయేరియా కేసులు, 6వేల శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చాయన్నారు. అత్యవసరమైన వైద్య సాయం అందించేందుకు వెయ్యి మంది ఆరోగ్య సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. డోర్ టు డోర్ డిసీస్ సర్వే నిర్వహిస్తారని, వ్యాధులపై అవగాహన కల్పిస్తారని, దోమలు ప్రబలే అవకాశం ఉండటంతో దోమకాటును నివారించేందుకు కేంద్రంతో మాట్లాడి ఇనె ్రక్ట్ నెట్స్ అందిస్తామన్నారు. కొందరు బాధ్యతారహితంగా విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో నిర్లక్ష్యం చేసిన కారణంగా నేడు ప్రజలు కష్టాలనెదుర్కొంటున్నారని, ప్రజా సంక్షేమాన్ని వాళుల పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ది ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడని, మునిగిపోయిన ఇళ్లనే కాదు, మునిగిపోయిన జీవితాలను కూడ బాగు చేయాలని ఆలోచిస్తున్నారన్నారు. దెబ్బతిన్న వ్యాపారాలను నిలబెట్టాలన్న ఉద్దేశ్యంతో వారికి బ్యాంకుల ద్వారా లోన్లు మంజూరు చేసే అంశంపై ఆలోచిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
షష్టి రా.9.53,
విశాఖ సా.6.03
వర్జ్యం రా.10.23-12.07
దు.ము.12.38-1.27, (2) ము.3.06-3.55
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.4.00-5.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం** : ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**వృషభం** : ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**కర్కాటకం** : అనుకోని అతిథుల ద్వారా ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. వస్తు సేకరణ.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య** : ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**తుల** : సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకోర్చి పనులు పూర్తిచేస్తారు.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన వస్తుకొనుగోలు.

**కుంభం:** చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. శ్రమపడ్డా ఫలితం కనిపించదు.

**మీనం** : మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీదపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 07/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 777263
2nd Prize Rs.7000/- 36410
3rd Prize Rs.3500/-
07100 14652 17243 21093 22789
28491 29922 33202 86062 89329
4th Prize Rs.200/-
0365 1408 3003 3088 5879
6715 6737 7625 8012 9306
5th Prize Rs.100/-
0309 0960 1439 3158 4810
5830 6011 8028 8943 9940
6th Prize Rs.50/-
0050 2568 4458 5540 7160 8628
0170 2666 4517 5680 7176 8642
0277 2682 4583 5781 7268 8666
0300 2765 4761 5903 7351 8681
0352 3032 4771 6166 7730 8868
1022 3241 4782 6185 7845 8908
1207 3314 4844 6248 7858 9063
1417 3415 4987 6293 7965 9082
1464 3587 5080 6399 7984 9152
1479 3692 5168 6475 8091 9384
1482 3732 5219 6536 8176 9427
1499 3754 5247 6594 8196 9496
1567 3937 5263 6671 8287 9525
1726 4010 5290 6714 8417 9709
1984 4015 5312 6733 8428 9711
2027 4044 5355 6914 8494
2192 4075 5422 6978 8558

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 910094
2nd Prize Rs.7000/- 03142
3rd Prize Rs.3500/-
02793 10489 33834 48698 53311
80042 82415 88040 89605 91565
4th Prize Rs.200/-
1549 1697 1940 3165 5299
5618 6468 7409 8606 9734
5th Prize Rs.100/-
1396 2060 2168 2500 3116
4801 5400 6718 8627 8752
6th Prize Rs.50/-
0197 2110 3146 5002 7002 8378
0297 2200 3164 5066 7049 8457
0339 2207 3443 5160 7064 8557
0481 2389 3449 5243 7094 8764
0709 2474 3552 5327 7219 8886
0737 2625 3605 5526 7300 9071
0771 2674 3915 5564 7586 9118
0856 2689 3984 5659 7648 9638
1203 2770 4059 5709 7776 9676
1236 2778 4146 5934 7816 9678
1237 2853 4386 6049 7850 9686
1634 2893 4425 6199 7959 9855
1648 2909 4530 6273 7961 9903
1673 2915 4565 6600 8008 9905
1776 3051 4610 6638 8035 9909
1870 3065 4633 6743 8192
2109 3132 4980 6781 8370

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 601683
2nd Prize Rs.7000/- 07230
3rd Prize Rs.3500/-
04452 07003 09410 21444 34404
44540 72287 84942 88028 88932
4th Prize Rs.200/-
1054 1178 1494 3692 4783
5779 6081 8262 8292 9364
5th Prize Rs.100/-
1102 1210 3047 3745 4420
7612 8528 8949 9865 9967
6th Prize Rs.50/-
0159 1824 3399 5257 7390 8606
0202 1825 3416 5263 7409 8724
0249 1911 3429 5551 7430 8791
0322 1914 3638 5660 7436 8867
0449 1923 3753 5677 7465 9041
0481 1971 3883 5727 7535 9058
0606 1974 4158 5778 7589 9379
0648 2035 4292 5829 7699 9418
0823 2172 4440 5972 7702 9470
0928 2207 4474 6079 7848 9570
1043 2242 4512 6199 8114 9636
1078 2298 4563 6423 8261 9823
1467 2455 4573 6429 8312 9845
1603 2524 4704 6667 8440 9852
1613 2583 4762 7055 8507 9896
1715 3017 5095 7146 8522
1764 3389 5137 7185 8533

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 446988
2nd Prize Rs.7000/- 64265
3rd Prize Rs.3500/-
00798 11080 35879 36268 70468
72509 77424 78014 87658 91423
4th Prize Rs.200/-
0904 2359 3013 3202 3964
4185 7200 7826 8503 8734
5th Prize Rs.100/-
0396 3936 4465 5720 5981
7145 8274 9550 9636 9868
6th Prize Rs.50/-
0032 1987 3428 4891 6372 8346
0095 1997 3568 5011 6443 8419
0183 2109 3760 5060 6468 8441
0209 2149 3794 5184 6487 8700
0246 2153 3935 5230 6507 8891
0307 2270 4066 5234 6618 8942
0395 2320 4075 5814 6806 9112
0633 2332 4079 5835 6846 9145
0743 2862 4115 5924 7001 9311
0759 2883 4197 6034 7067 9465
0772 2893 4234 6050 7154 9598
1053 3001 4240 6128 7374 9715
1057 3040 4452 6212 7453 9785
1144 3068 4573 6221 7501 9896
1361 3207 4688 6305 7535 9982
1405 3281 4868 6352 8066
1535 3376 4888 6364 8138

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 442674
2nd Prize Rs.7000/- 78542
3rd Prize Rs.3500/-
19453 21710 30985 40721 42463
47935 58901 79818 82397 93237
4th Prize Rs.200/-
0267 0831 1165 1751 2611
4769 4862 4883 5521 9945
5th Prize Rs.100/-
1359 2064 2301 2763 4741
4884 6697 7702 9163 9478
6th Prize Rs.50/-
0077 2467 3789 5593 7729 8616
0082 2514 4018 5642 7757 8650
0374 2517 4228 5685 7786 8734
0576 2519 4236 5774 7837 9074
0748 2553 4393 5930 7863 9138
0795 2567 4486 5933 7994 9144
0906 2615 4592 6226 8009 9157
0988 2662 4608 6270 8040 9307
1286 2770 4649 6344 8076 9342
1561 2812 4761 6442 8162 9414
1834 2834 4808 6552 8210 9554
1989 2905 4921 6804 8340 9593
2135 2954 5098 7051 8344 9634
2368 2976 5321 7175 8384 9640
2416 3436 5360 7339 8431 9980
2436 3486 5463 7533 8470
2455 3612 5484 7573 8532

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 872516
2nd Prize Rs.7000/- 04429
3rd Prize Rs.3500/-
04761 18037 26499 31659 33770
62758 69776 74233 74327 85598
4th Prize Rs.200/-
0203 1878 1886 2662 4366
6020 6316 7512 8465 9944
5th Prize Rs.100/-
0551 1130 1571 1848 4013
5224 6185 6310 7532 9135
6th Prize Rs.50/-
0029 1942 3547 5157 6071 8441
0165 2190 3581 5217 6179 8517
0415 2246 3666 5275 6201 8555
0424 2321 3962 5300 6382 8653
0459 2361 3966 5405 6436 8965
0516 2514 4010 5455 6767 9041
0602 2551 4187 5474 6864 9088
0647 2640 4369 5489 6927 9290
0682 2650 4412 5625 6969 9292
0789 2741 4524 5742 7114 9574
0831 2793 4569 5750 7229 9642
0979 2840 4570 5767 7451 9788
1007 2849 4689 5772 7647 9830
1008 3216 4728 5854 7907 9872
1470 3233 4730 6012 7946 9975
1686 3267 4747 6024 8186
1889 3394 5006 6060 8355

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 792134
2nd Prize Rs.7000/- 51603
3rd Prize Rs.3500/-
07179 08158 09124 25288 37905
39012 42197 42767 75487 99223
4th Prize Rs.200/-
1035 1317 2136 2934 3098
4415 5116 5222 8349 9171
5th Prize Rs.100/-
0048 0122 1170 2467 3145
3159 4640 5191 6110 7604
6th Prize Rs.50/-
0026 1150 2471 4404 6044 7464
0233 1227 2530 4426 6120 7525
0344 1398 2548 4615 6173 7556
0511 1536 2584 4651 6240 7668
0512 1669 2654 4657 6319 8021
0530 1736 2707 4729 6335 8632
0542 1742 2728 4791 6424 8645
0627 1774 2765 5051 6604 8844
0669 1935 2844 5168 6770 8846
0709 1970 3057 5223 6794 9287
0763 2009 3222 5260 6828 9429
0800 2025 3299 5430 6892 9606
0881 2070 3352 5591 7041 9627
0988 2186 3739 5600 7187 9697
1013 2206 3927 5679 7262 9804
1057 2221 4105 5859 7263
1131 2358 4178 5958 7268

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 954420
2nd Prize Rs.7000/- 46323
3rd Prize Rs.3500/-
18336 32788 36176 40636 50888
72258 81413 82706 86231 97535
4th Prize Rs.200/-
1666 2682 3747 4462 4537
4972 6908 9077 9486 9610
5th Prize Rs.100/-
0062 0264 0530 1830 3480
4205 5534 6109 7946 9993
6th Prize Rs.50/-
0074 1976 3675 4855 6846 8598
0295 2284 3740 5022 6905 8603
0520 2405 3874 5323 6941 8724
0613 2487 3926 5372 7096 8964
0678 2505 3934 5565 7167 9018
0739 2570 4017 5625 7197 9057
0805 2632 4061 5755 7255 9278
0814 2723 4267 5776 7441 9312
0917 3009 4352 5898 7868 9315
0918 3203 4443 5921 8086 9411
1169 3271 4509 5959 8146 9544
1230 3358 4532 6034 8287 9688
1231 3505 4547 6313 8364 9743
1300 3523 4572 6504 8377 9813
1345 3548 4587 6568 8438 9898
1504 3595 4588 6639 8527
1597 3655 4653 6765 8576

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 838369
2nd Prize Rs.7000/- 93549
3rd Prize Rs.3500/-
01177 02322 07724 11312 16371
22360 35025 60777 63333 86980
4th Prize Rs.200/-
0298 0671 1838 2232 3673
3782 4147 4958 5112 5317
5th Prize Rs.100/-
0143 2209 3201 4777 5405
5769 6181 6755 7413 9094
6th Prize Rs.50/-
0116 1883 3761 5208 6995 8756
0205 2275 3796 5435 7035 8979
0228 2369 3888 5445 7124 9032
0296 2692 3943 5526 7154 9081
0496 2754 4123 5615 7204 9096
0758 2883 4131 5756 7352 9207
0955 2979 4159 5839 7481 9265
1014 2980 4373 6046 7581 9463
1020 3010 4386 6053 7681 9649
1093 3056 4642 6174 7717 9673
1238 3151 4649 6695 7718 9690
1447 3210 4704 6703 7723 9723
1493 3463 4789 6711 7983 9790
1545 3464 4834 6775 8248 9956
1561 3565 4854 6791 8373 9967
1628 3592 4955 6840 8613
1882 3698 5011 6950 8682

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 463661
2nd Prize Rs.7000/- 86756
3rd Prize Rs.3500/-
04529 16379 28913 30012 34986
37512 48961 56681 88698 99825
4th Prize Rs.200/-
0310 0712 1462 1933 2679
5122 6037 6214 9286 9520
5th Prize Rs.100/-
0796 0870 3428 4198 4894
7049 7158 7451 9252 9404
6th Prize Rs.50/-
0067 2371 3417 5747 7604 8850
0118 2431 3564 5829 7625 9044
0325 2494 3579 5880 7692 9133
0957 2518 3600 5995 7741 9234
1059 2542 4041 6424 7743 9329
1193 2662 4158 6526 7956 9401
1213 2795 4167 6622 8009 9533
1294 2845 4221 6689 8022 9605
1373 2938 4315 6754 8026 9622
1646 2959 4452 6860 8070 9784
1669 3005 4845 6901 8167 9786
1878 3153 4856 7181 8210 9813
1997 3201 4983 7251 8289 9927
2057 3301 5014 7413 8412 9940
2132 3308 5134 7458 8550 9979
2258 3344 5593 7565 8630
2277 3346 5621 7582 8761

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 546849
2nd Prize Rs.7000/- 92278
3rd Prize Rs.3500/-
13234 13643 24359 35876 46266
57451 57952 68808 79519 81590
4th Prize Rs.200/-
0219 0333 3004 3247 4166
6341 6372 7372 8017 9050
5th Prize Rs.100/-
0279 2199 3860 5184 6130
6367 8137 9024 9235 9839
6th Prize Rs.50/-
0028 2203 3900 5436 7123 8385
0127 2253 4005 5543 7142 8418
0145 2536 4064 5634 7284 8548
0360 2645 4102 5668 7350 8569
0665 2654 4143 5698 7369 8591
1312 2764 4155 5776 7601 8724
1343 2963 4181 5777 7622 8876
1384 2966 4230 5802 7737 9018
1483 3080 4276 5852 7776 9155
1565 3090 4392 6008 7832 9222
1700 3104 4533 6101 7857 9313
1749 3235 4589 6192 7940 9603
1795 3268 4678 6199 8051 9609
1959 3489 5006 6572 8074 9650
2035 3516 5035 6738 8211 9692
2070 3736 5211 6822 8315
2167 3795 5343 7072 8328

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 434114
2nd Prize Rs.7000/- 67120
3rd Prize Rs.3500/-
12562 23912 34457 45332 45864
67560 78313 89570 91284 91760
4th Prize Rs.200/-
0118 0138 0315 1882 1964
3789 5218 6007 6725 8899
5th Prize Rs.100/-
0878 3273 3503 3851 4152
5687 6427 7261 7732 8555
6th Prize Rs.50/-
0000 1057 2915 4835 6635 8416
0092 1104 2942 4942 6662 8554
0137 1146 3154 4978 6844 8762
0312 1189 3170 5014 7105 8799
0374 1204 3190 5031 7187 8983
0467 1288 3251 5070 7193 9008
0485 1329 3274 5815 7215 9059
0534 1352 3409 5915 7400 9187
0603 1421 3565 5955 7414 9212
0605 1590 3580 6015 7424 9286
0674 1625 3867 6032 7574 9439
0730 1668 4047 6071 7850 9587
0732 1856 4191 6073 8022 9686
0840 2018 4475 6133 8050 9766
0897 2134 4479 6359 8053 9840
0935 2538 4667 6481 8076
1039 2805 4672 6559 8173

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 699418
2nd Prize Rs.7000/- 96870
3rd Prize Rs.3500/-
05496 23777 34806 51962 53552
56033 77479 81782 85576 99827
4th Prize Rs.200/-
0964 1121 1329 1967 2837
3281 3424 6697 6996 8944
5th Prize Rs.100/-
0223 0779 2104 2857 3589
3893 6291 6453 7567 7958
6th Prize Rs.50/-
0000 1614 3373 4451 6670 8340
0019 1623 3463 4571 6838 8367
0129 1919 3466 4582 7043 8455
0235 2066 3551 4855 7092 8744
0261 2132 3695 4916 7231 8831
0350 2149 3729 5433 7404 8849
0551 2242 3771 5435 7585 8939
0601 2668 3778 5469 7642 8977
0721 2714 4021 5553 7744 9071
0784 2834 4034 5665 7776 9161
0807 2898 4156 5764 7855 9169
1015 2981 4176 5842 7880 9170
1044 3017 4213 5909 7980 9368
1054 3082 4255 6202 8077 9657
1267 3099 4374 6284 8203 9817
1275 3155 4392 6476 8296
1465 3277 4394 6580 8303

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 286356
2nd Prize Rs.7000/- 55043
3rd Prize Rs.3500/-
02117 05268 28779 31246 34028
35550 53711 56013 72054 80810
4th Prize Rs.200/-
2313 3070 3076 3166 3320
4405 4905 9411 9813 9818
5th Prize Rs.100/-
1142 3204 3358 4061 4150
5094 5511 7173 9010 9267
6th Prize Rs.50/-
0154 1067 3159 5421 7199 9153
0160 1102 3435 5675 7213 9169
0306 1146 3532 5681 7280 9259
0391 1161 3534 5714 7382 9292
0583 1314 3678 5800 7685 9331
0586 1443 3761 5803 8027 9425
0618 1781 3775 5901 8029 9549
0704 1823 3943 6053 8117 9582
0760 2131 4035 6079 8185 9659
0772 2162 4450 6140 8296 9678
0789 2239 4549 6166 8302 9742
0815 2405 4646 6410 8362 9851
0835 2612 4849 6483 8433 9882
0880 2620 4983 6683 8463 9949
0994 2795 5025 6792 8539 9953
1025 2839 5226 6943 8669
1053 2942 5279 7030 9001

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 947131
2nd Prize Rs.7000/- 17518
3rd Prize Rs.3500/-
04295 05589 06687 19866 30794
33509 44018 49402 62358 98742
4th Prize Rs.200/-
0667 2107 2170 2529 3978
6162 6580 8481 8573 9080
5th Prize Rs.100/-
1061 1553 1838 3877 3927
4741 5163 5170 7654 8906
6th Prize Rs.50/-
0047 1388 3098 4778 6719 8465
0170 1442 3481 4821 6816 8513
0258 1497 3625 4888 6976 8586
0283 1582 3683 5067 7167 8594
0421 1624 3749 5090 7198 8868
0480 1819 3818 5132 7328 8914
0497 2066 3964 5564 7427 8915
0583 2123 4091 5597 7591 8917
0630 2191 4096 5702 7667 8954
0664 2355 4333 5895 7813 9343
0700 2356 4627 5909 8030 9643
0803 2394 4631 6189 8060 9690
0976 2403 4645 6218 8121 9785
1078 2493 4716 6392 8123 9864
1081 2531 4753 6431 8156 9957
1087 2636 4770 6509 8163
1203 2957 4774 6664 8368

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 431300
2nd Prize Rs.7000/- 66692
3rd Prize Rs.3500/-
04826 05916 18476 30727 50554
50973 68795 77042 89171 95296
4th Prize Rs.200/-
0312 2534 2789 2854 3089
5577 7461 8440 8730 9893
5th Prize Rs.100/-
0962 1716 1850 2650 3015
3629 5962 7606 9055 9922
6th Prize Rs.50/-
0165 1629 3375 4421 6541 8216
0193 1863 3432 4532 6688 8235
0291 1894 3556 4644 6813 8280
0345 1989 3626 4808 7003 8524
0458 2014 3702 5104 7044 8545
0560 2029 3755 5216 7173 8620
0772 2081 3835 5278 7217 8667
0812 2365 3894 5286 7253 8800
0902 2419 3954 5599 7256 9024
0951 2488 3982 5630 7274 9453
0958 2737 4016 5685 7352 9511
0997 2791 4131 5886 7522 9619
1003 2833 4154 6018 7879 9652
1102 2932 4224 6177 7925 9981
1189 2984 4275 6213 8025 9989
1558 3084 4297 6291 8053
1566 3210 4333 6366 8155

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 519617
2nd Prize Rs.7000/- 37786
3rd Prize Rs.3500/-
02243 36466 58410 72753 73887
74616 74828 76944 82905 90700
4th Prize Rs.200/-
0270 0650 1159 1354 3115
4635 4851 5426 6770 8537
5th Prize Rs.100/-
1501 3569 5300 5457 5746
6845 7874 8782 8827 9054
6th Prize Rs.50/-
0010 1075 3091 4502 7387 8925
0020 1324 3113 4590 7412 9045
0078 1598 3133 4750 7535 9069
0144 1651 3347 4980 7539 9089
0356 1829 3411 5019 7606 9203
0411 2006 3536 5151 7631 9252
0412 2055 3538 5170 7931 9325
0433 2247 3665 5203 7939 9345
0493 2337 3763 5640 8029 9347
0529 2408 3811 6009 8202 9432
0589 2525 3972 6189 8255 9581
0613 2663 4025 6284 8295 9592
0716 2711 4100 6389 8347 9594
0730 2724 4121 6504 8566 9804
0768 2852 4182 7117 8639 9992
0973 2858 4280 7221 8655
1027 3071 4286 7285 8833

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 786172
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
00499 04592 13576 34132 41745
60754 69811 70378 92620 97888
4th Prize Rs.200/-
0807 1647 2145 3706 4645
4812 5452 5807 8343 8868
5th Prize Rs.100/-
1736 2811 3144 3875 5639
6239 7546 8281 8482 9819
6th Prize Rs.50/-
0014 1259 3113 4905 7241 8407
0047 1261 3158 4985 7301 8652
0070 1283 3278 5259 7303 8730
0107 1609 3293 5312 7331 9003
0315 1716 3337 5335 7386 9131
0375 1781 3350 5382 7420 9342
0474 1833 3601 5435 7425 9455
0507 1963 3625 5471 7576 9477
0538 2056 3626 5488 7597 9493
0616 2146 3679 5635 7636 9521
0636 2148 3771 5696 7694 9659
0668 2260 4024 5833 7701 9843
0758 2323 4122 5920 7746 9848
0894 2341 4321 6476 7939 9981
0900 2594 4342 6681 7946 9987
1079 2821 4463 6816 7976
1199 3086 4655 7213 8201

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 649805
2nd Prize Rs.7000/- 45009
3rd Prize Rs.3500/-
00541 05588 17070 25161 44643
55232 66166 66242 68935 81798
4th Prize Rs.200/-
2585 3254 3480 3482 4924
6329 7948 8404 9245 9789
5th Prize Rs.100/-
1778 3210 3890 4830 5409
6897 6920 7196 8906 9371
6th Prize Rs.50/-
0066 1622 3049 5037 6256 8437
0199 1672 3091 5168 6360 8557
0527 1756 3188 5195 6413 8763
0567 1860 3252 5212 6641 8793
0598 1919 3308 5218 6818 8876
0699 1961 3514 5376 6842 8885
0716 1974 3638 5455 6933 9030
0837 2193 3740 5576 7400 9099
0869 2198 4006 5625 7503 9160
0900 2283 4141 5626 7534 9413
0931 2402 4167 5666 7690 9645
1106 2425 4348 5739 8040 9647
1272 2452 4582 5772 8112 9661
1346 2463 4691 5881 8120 9720
1425 2536 4762 5951 8229 9760
1556 2574 4791 6055 8310
1564 2786 4800 6177 8428

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 546526
2nd Prize Rs.7000/- 66484
3rd Prize Rs.3500/-
06026 18003 41854 49494 63512
66989 75900 84220 84512 89826
4th Prize Rs.200/-
0412 2057 4274 4668 4911
5112 6738 6997 7583 9555
5th Prize Rs.100/-
0512 0858 1850 2212 2262
4846 6110 6455 8765 8941
6th Prize Rs.50/-
0003 1599 3412 4858 6295 8339
0026 1682 3429 4927 6341 8447
0107 1947 3483 4952 6575 8515
0253 2114 3502 4998 6868 8752
0350 2142 3541 5057 6925 8903
0358 2241 3741 5106 7050 9147
0520 2435 3775 5258 7390 9429
0560 2709 3802 5432 7478 9458
0587 2804 4232 5534 7538 9573
0708 2846 4238 5580 7593 9654
0847 2954 4241 5635 7608 9683
0952 3053 4286 5777 7612 9696
1024 3254 4287 5839 7940 9770
1158 3267 4419 5866 8141 9776
1280 3309 4511 6010 8208 9937
1455 3371 4583 6101 8304
1494 3383 4637 6237 8305

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 263597
2nd Prize Rs.7000/- 42534
3rd Prize Rs.3500/-
02034 04249 11218 16543 29067
29726 32213 50005 69047 98066
4th Prize Rs.200/-
1827 2207 4319 5759 5851
5957 9404 9733 9845 9892
5th Prize Rs.100/-
0475 0906 1238 2007 2996
4299 4347 5882 6087 8684
6th Prize Rs.50/-
0316 1900 3549 4726 7099 8522
0552 2184 3557 4838 7121 8537
0603 2192 3783 4938 7129 9028
0617 2244 3853 4962 7506 9090
0708 2337 3888 5186 7583 9335
0861 2359 4088 5197 7767 9391
0898 2368 4146 5245 7782 9458
0907 2404 4190 5276 7803 9498
1028 2618 4222 5351 7966 9510
1176 2855 4242 5651 7996 9592
1243 2861 4253 5697 8032 9596
1334 2863 4273 5762 8079 9640
1364 3035 4306 5813 8108 9834
1583 3096 4346 5918 8148 9978
1615 3200 4372 5931 8178 9983
1853 3376 4602 6315 8197
1865 3417 4671 6948 8252

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 752839
2nd Prize Rs.7000/- 40533
3rd Prize Rs.3500/-
06773 13768 14325 25263 27673
34481 54549 58416 66967 95194
4th Prize Rs.200/-
2366 4800 4818 5447 5898
7654 7763 8034 8349 9339
5th Prize Rs.100/-
0308 1017 2025 2360 3493
5543 5980 8511 8930 9272
6th Prize Rs.50/-
0117 1582 3028 4507 6904 8443
0143 1592 3034 4803 6952 8462
0259 1674 3057 4845 7016 8469
0322 1727 3134 4865 7133 8547
0450 1750 3137 5056 7235 8692
0496 1827 3216 5077 7292 8766
0502 1845 3666 5130 7363 8778
0509 1937 3701 5250 7570 8786
0637 2235 3731 5302 7981 8794
0739 2528 3844 5722 7988 8939
1051 2586 3995 6018 8010 8944
1082 2600 4094 6029 8173 8989
1230 2604 4145 6179 8207 9384
1260 2654 4153 6661 8220 9758
1363 2745 4219 6688 8305 9868
1368 2764 4491 6802 8419
1411 2923 4499 6902 8440

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 514629
2nd Prize Rs.7000/- 14885
3rd Prize Rs.3500/-
25170 25873 36365 47203 58160
69538 71340 71932 82941 93418
4th Prize Rs.200/-
0155 0377 3921 4141 4164
5434 5954 7524 8648 8923
5th Prize Rs.100/-
2604 2985 3401 3730 5557
6300 8351 8536 8762 9619
6th Prize Rs.50/-
0046 1978 3639 4891 7102 8435
0232 2097 3695 5102 7177 8455
0239 2186 3973 5126 7234 8854
0399 2214 4195 5140 7268 8977
0412 2228 4284 5360 7279 8996
0625 2293 4305 5404 7333 9057
0659 2629 4310 5515 7423 9137
0676 2632 4370 5598 7436 9370
0766 2688 4452 5654 7555 9432
0778 2753 4500 5937 7671 9496
0821 2759 4587 6077 7778 9681
0893 2881 4591 6094 7944 9804
1014 3000 4776 6288 8007 9807
1200 3078 4779 6322 8082 9828
1205 3154 4825 6367 8099 9948
1480 3514 4848 6543 8169
1674 3519 4870 7072 8303

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 357432
2nd Prize Rs.7000/- 68832
3rd Prize Rs.3500/-
13966 24657 35304 35951 57948
68361 79497 81745 92285 92867
4th Prize Rs.200/-
0183 0593 0613 3775 4063
4144 4176 5933 8922 9349
5th Prize Rs.100/-
0664 1219 2333 3551 3925
4083 4621 7397 7428 8221
6th Prize Rs.50/-
0166 1479 3049 5048 7425 8630
0321 1574 3216 5276 7463 8638
0352 1577 3481 5321 7556 8824
0418 1592 3490 5420 7600 8968
0420 1864 3522 5928 7639 9250
0442 2036 3549 5945 7701 9271
0488 2049 3679 6153 7779 9308
0651 2100 3995 6160 7845 9317
0670 2184 4052 6305 7858 9447
0726 2300 4098 6307 7979 9471
0755 2414 4148 6591 8194 9608
0768 2415 4178 6685 8260 9657
0860 2550 4193 6737 8326 9740
1133 2560 4360 7003 8357 9809
1212 2641 4655 7016 8405 9840
1243 2896 4899 7365 8478
1306 3005 4929 7390 8508

9-9Pg3exHMNWJQE.qxd:9-9Pg3exHMNWJQE.qxd 01/01/01 8:46 AM Page 1



# బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు

## అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## 3న అంకురార్పణ

## 4న ధ్వజారోహణం

**పి.పద్మనాభమ్/తిరుమల**

శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలకు శేషాచలంలోని సప్తగిరులు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏడుకొండలపై ఆలయం పరిసరాలు, మాఢవీధులు రంగురంగుల రంగవల్లులు, అదనపు తాగునీటికొళాయిలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించే పనులు మొదలయ్యాయి. మాఢవీధులు పూర్తిగా గ్యాలరీలతో ఇనుపకంచెల బందీగా మారిపోయింది. ఈ ఏడాది దేవదేవునికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు తొమ్మిది రోజులపాటు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు మాత్రమే జరగనున్నాయి. బ్రహ్మోత్స వాల్లో తొమ్మిదిరోజులు పాటు ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రికి గరుడ వాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. కలియుగవైకుంఠవాసుని బ్రహ్మోత్స వాలకు అక్టోబర్ 3వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణం, 4న శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారమవుతాయి. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఇందుకోసం టిటిడి అధికారులు కూడా తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది బ్రహ్మోత్స వాలకు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, టిటిడి సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అందరూ కొత్తవారే. దేవుని తొమ్మిదిరోజుల ఉత్స వాలు, వాహనసేవలపై మరింత అవగాహన కలిగించుకుని విజయ వంతంగా నిర్వహించడంపై దృష్టి సారించాల్సి ఉంది. అక్టోబర్ 4న మొదలయ్యే శ్రీవారి బ్రహ్మో త్స వాలకు 1వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు, అష్టదళపాద పద్మారాధన సేవ రద్దుచేశారు.

**బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకే ప్రాధాన్యత:** నిత్య కల్యాణపచ్చతోరణంగా విరాజిల్లే తిరుమల కొండపై ప్రతిరోజూ ఉత్స వాలు, సేవలే. ఏడాది కోసారి తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్స వాలకు దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులు జరిగే తిరుమలేశుని బ్రహ్మోత్స వాలకు సప్తగిరులు సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్స వాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామి మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షిం చనున్నారు. 4వతేదీ రాత్రి తొలివాహనంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమ హావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 12వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్స వాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు సిఎం పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని 2004 నుంచి బ్రహ్మోత్స వాల ప్రారంభంరోజే సమర్పించడం జరుగుతుంది. అనంతరం రంగనాయకుల మండపంలో 2025కు సంబంధించిన నూతన సంవత్స ర క్యా లండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. బ్రహ్మోత్స వాల్లో ఆలయంలో రోజు జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్స వం, డోలోత్స వం, ఆర్జితబ్రహ్మో త్స వం, వసంతోత్స వం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. బ్రహ్మోత్స వాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే అనుమతించనున్నారు. మిగిలిన ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది.

8వతేదీ రాత్రి గరుడసేవకు అత్యంత విశిష్టత ఉంది. భగవంతుని వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుం డా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించారు.

బ్రహ్మోత్స వాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్స వాలను వైభవంగా జరిపించేలా టిటిడి అధికా రులు సమాయత్తమవుతున్నారు. అక్టోబర్‌లో దసరా సెలవులు కూడా కావడంతో పెద్దసం ఖ్యలో భక్తులు తిరుమలకు విచ్చేస్తారు.

### వాహనసేవల వివరాలు

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| అక్టోబర్ 4 శుక్రవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| అక్టోబర్ 5 శనివారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 6 ఆదివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 7 సోమవారం | కల్పవృక్షవాహనం సర్వభూ | పాలవాహనం |
| 8 మంగళవారం | మోహనీ అవతారం | గరుడ వాహనం |
| 9 బుధవారం | హనుమంతవాహనం ,స్వర్ణరథం | (సాయంత్రం)గజవాహనం |
| 10 గురువారం | సూర్యప్రభవాహనం చంద్రప్రభ | వాహనం |
| 11 శుక్రవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 12 శనివారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |



## తిరుమల సమాచారం




# 16నుండి పద్మావతిఅమ్మవారి పవిత్రోత్సవాలు

## రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆల యంలో ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడు రోజులు పవిత్రోత్స వాలు జరగనున్నాయి. ఈ ఉత్స వాలకు 10వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వ హించ నున్నారు. రేపు ఉదయం 7నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమం జనం చేపడ తారు. ఈ కారణంగా ఆలయంలో అమ్మవారికి జరిగే కల్యాణోత్స వం, ఊంజల్‌సేవలు రద్దు య్యాయి. పవిత్రోత్స వాలకు 15వతేదీ సాయంత్రం అంకురార్పణ జరగనుంది. 16వతేదీ పవిత్ర ప్రతిష్ట, 17న పవిత్ర సమర్పణ, 18న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు.



# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన కుటుంబంతో కలసి వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులు మం డపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# శేషాచలం అడవిలో బంగారుబల్లి

## చక్రతీర్థంలో ఆనవాళ్లు గుర్తించిన ప్రకృతిప్రేమికులు



**తిరుమల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వర స్వామి కొలువైన శేషాచలం అడవుల్లో బంగారుబల్లి కనిపించింది. తిరుమలకొండపై వెంకన్న ఆలయానికి ఆరుకిలోమీటర్లు దూరంలో ఉన్న శిలాతోరణం సమీపంలోని చక్రతీర్థంలో ఈ బంగారు బల్లి ఉన్నట్లు కనుగొన్నారు. ఈ బంగారుబల్లి ఉందని తిరుపతి ఎస్వీయూనివర్సిటీ జంతుశాస్త్రవిభాగం ఆచార్య డాక్టర్ ఎం.రాజశేఖర్ పరిశోధన చేశారు. ఈ బల్లిశాస్త్రీయ నామం కోలోడాక్టీ లోడ్స్ అరేస్‌గా పిలుస్తారు. ఈ బల్లి రాత్రివేళల్లో ఎక్కువగా సంచరిస్తుంటుంది. బంగారు వర్ణంలో ముదురు పసుపు,లేత పసుపురంగులో ఉన్నట్లు కనుగొన్నారు. 150 మిల్లీమీటర్లనుండి 180మిల్లీమీటర్లు వరకు పొడవు ఉంటుంది. సూర్యం ాశ్మిపడని, వేడి తగలని ప్రదేశంలో ఈ బంగారు బల్లులు జీవిస్తూ ఉంటాయన్నారు. చిన్నపాటి సందులుగా ఉండే రాతి గృహాలు వీటికి నివాసస్థలాలు. సాధారణంగా చీకటిపడిన తరువాత బయటకు వస్తుంటాయి.



# భక్తుల భద్రతపై నింతరం అధ్యయనం

## వైకుంఠం క్యూలైన్లు, సుపథం మార్గాలు తనిఖీలు

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలపై తొమ్మిదిరోజులు పాటు అక్టోబర్‌లో జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో భక్తుల భద్రతపై నిరంతరం పోలీసు అధికారులు అధ్యయనం చేస్తున్నారు. గత రెండురోజులుగా తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయ కుమార్, విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం అధి కారులతో కలసి ఆలయం ముందు భాగం, మాఢవీధులు, సుపథం ప్రవేశమార్గం, వైకుం ఠమ్ క్యూలైన్లు,గ్యాలరీల్లోకి భక్తులు చేరుకునే విధానంపై పరిశీలించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం లేకుండా భద్రతను ఏర్పా టుచేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్స వాల్లో అత్యంత ముఖ్యమైన అక్టోబర్ 4వతేదీ రాత్రి పెద్దశేషవాహనసేవ, అదేరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక, 8వతేదీ గరుడ వాహనసేవ, 12వతేదీ చక్రస్నానం ఏర్పాట్లపై చర్చించారు. తొమ్మిది రోజులు పోలీసు అధి కారులు, టిటిడి విజిలెన్స్ అధికారులు,సిబ్బంది పక్కాప్రణాళికతో భక్తులను గ్యాలరీల్లోకి అను మతించడం, తిరిగి వెలుపలకు వెళ్ళేలా నిష్క్రమణ మార్గాలను సాఫీగా చూడటం చేయాలని సూచించారు. లక్షల సంఖ్యలో విచ్చేసే భక్తులు ప్రశాంతంగా,ఇబ్బందులు లేకుండా వాహ నసేవలు వీక్షించేలా చూడాల న్నారు. ముఖ్యంగా గరుడసేవరోజు మరింత సమన్వయంగా పని చేయాలని సూచించారు.

# రెండురోజులు సెలవులొచ్చినా కనిపించని భక్తులు

## ఏడుగంటల్లోనే సర్వదర్శనం

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా రెండురోజులు సెలవులు, వారాంతం శని,ఆదివారాలు వచ్చినా తిరుమలలో భక్తుల రద్దీ కనిపించలేదు. ఆదివారం ఉదయానికి 17కం పార్టుమెంట్లలో భక్తులు వేచివుండి సర్వదర్శ నానికి ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రంభక్తులరద్దీ నామమాత్రంగానే ఉంది. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులు మహాలఘులో శ్రీవారిని దర్శించుకోగా శనివారం అర్ధరాత్రివరకు 83,960మంది భక్తులకు దర్శ నం కల్పించారు. 2.96కోట్లురూపాయలు హుండీ ఆదాయం లభించింది. తెలుగురాష్ట్రాల్లో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు, వినాయకచవితి పర్వదినం కావడంతో శనివారం పెద్దగా తిరుమలకు భక్తులు రాలేదని టిటిడి అంచనా.

# వరద సహాయక చర్యలపై జగన్ తప్పుడు ప్రచారం: మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,సెప్టెంబర్8,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత జగన్ వరద సహాయక చర్యలపై చేత గాని తనంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ హోంశాఖ,విపత్తుల నియంత్రణశాఖల మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. వరదముంపు బాధితులకు ఆహారం,మంచినీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. విజయవాడలో ఇంకా పలు ప్రాంతాల్లో వరద నీరు



ఉందన్నారు,ఉదయం అల్పాహారం,మంచినీరు, పాలపాకెట్లు సరఫరా చేస్తున్నామన్నారు. విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ నేతలపై తీవ్ర విమర్శలు చేసారు.ముంపు కాలనీల్లో తమ ప్రభుత్వం చేస్తున్న సాయంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విజయవాడ ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులతో మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు.ఆ వాహనాలు వందల ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఇప్పటి వరకు 27వేలకు పైగా ఇళ్ళల్లో బురదను అధికారులు తొలిగించారు. డ్రోన్లతో ఆహారం సరఫరాపాటు క్లోరినేషన్ చేపట్టామన్నారు.సీఎం చంద్రబాబు పండుగ కుడా జరుపుకోకుండా శ్రమిస్తున్నారు. కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్య వేక్షిస్తున్నారన్నారు. మంత్రి నిమ్మలరామా నాయుడు మూడు రోజుల పాటు బుడమేరు వద్దే కూర్చునున్నారు,నిద్రాహారాలు లేకుండా గండ్లను పూడ్చివేయించారు.వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రం పేటీఎం బ్యాచ్‌ను దింపు విషప్రచారం చేయిస్తున్నారు. జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోరా ప్యాకట్ కుడా ఇవ్వలేదన్నారు. బెంగుళూరులో కూర్చుని పులిహోర కబుర్లు వ ్రాత్రం చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి కొట్టు కొచ్చిన బోట్లపై అనుమానాలు ఉన్నాయి, సోషల్ మీడియాలో జరుగుతున్నట్లు మంద పాలకు డబ్బులువసూలు చేయొద్దన్నారు. ఇప్పటికైనా విపక్ష విషప్రచారం మానుకోవాలన్నారు.

# భారీగా వరద విరాళాలు అందిస్తున్న దాతలు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానదీ చరిత్రలో కనీవినీ ఎరుగని వరద కారణంగా నిరాశ్రయులైన వారికి ఆపన్న హస్తం అందించేందుకు దాతల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది.సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చినపిలుపు మేరకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. విరాళాలు అందచేస్తున్న దాతలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. విరాళాలందించినవారు వల్లూరుపల్లి లక్ష్మీ కిషోర్(వరుణ్ గ్రూప్ డైరెక్టర్),వల్లూరుపల్లి వరుణ్‌దేవి(ఎండీ) రూ.2 కోట్లుఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ శర్నాల గణేష్ రూ.1కోటి,డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్,సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ రూ.10 లక్షలు, ఎస్ఎన్ పూర్ణిమ -రూ.5లక్షలు(ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఇండియా, విజయవాడ ఛాప్టర్).బి.శాంతి వరలక్ష్మి రూ.లక్ష25 వేలు, టిడీపీ నేత గోనుగుండ్ల కోటేశ్వరరావు రూ.లక్ష 16 వేలు,సూరెడ్డి శ్రీధర్-1 లక్ష,పెమ్మనబోయిన సమాధానం రూ.50వేలు, అబాజ్ ఆలీ భాషా రూ.50వేలు, గోల్డెన్ ట్రీ ఎంటర్ ప్రైజెస్-రూ.10వేలు,ఏపీ సబ్‌రిజిస్ట్రార్స్ అసోసియేషన్-25లక్షలు,పొరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రూ.10 వేలు చెక్కులను ముఖ్యమంత్రికి అందచేశారు.

# వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారికి రెయిన్‌కోట్లు



రెయిన్‌కోట్లు అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో వరద సహాయక చర్యల్లో మంత్రి అచ్చెన్నాయుడు ముమ్మరంగా పాల్గొం టున్నారు. నగరంలోని ప్రతి శివారు ప్రాంతానికి ఆయన పర్యటిస్తు న్నారు.వారికి అవసరమైన ఆహారపదార్థాలను అందించడమే కాకుండా ప్రతి ఒక్క బాధితకుటుంబాన్ని ఆయన పరామ ర్శిస్తున్నారు. వరదబాదితులకు,. సహాయక చర్యల్లో పాల్గొంటున్నవారికి ఆయన రెయిన్‌కోట్లు అందజేస్తున్నారు.వారికి తాము అండగా ఉం టామని భరోసా ఇస్తున్నారు.సీఎం చంద్రబాబు నాయుడు తమందరిని బాదితుల సహాయక చర్యలకు పురమాచించినట్లు ఆయన వారికి వివరి స్తున్నారు.బుడమేరు గట్టులు గండిపడిన చోట వాటిని ప్రభుత్వం రికార్డు స్దాయిలో పూర్తి చేసిందన్నారు.ఇక ఈ ప్రాంతంలో కరకట్టను నిర్మిస్తామని తెలిపారు.కొన్ని చోట్ల ఆయన వీధి,వీధికి మోటారు సైకిల్‌పై తిరిగి బాధితులకు అందుతున్న సహాయక చర్యలను పర్యవేక్షిం చారు. చిట్టినగర్‌లో గత వారం రోజులుగా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు, సహాయక చర్యల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులకు, వివిధ సంస్థల వాలం టీర్లకు మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, 46వ డివిజన్ ప్రత్యేక అధికారి రాజబాబు 46వ డివిజన్లో రెయిన్ కోటులు , శానిటైజర్లు పంపినీ చేశారు. వర్షం వరద నీరు, మురుగు వంటి ప్రతికూల వాతావరణంలో సైతం వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న యువత వర్షంలో తడుస్తూ కూడా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి సేవలను అభినందించి వారికి రెయిన్ కోటులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. ప్రజల కోసం కష్టపడుతున్న యువతను మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీసులపై తిరగబడ్డ జనం

## వినాయక చవితిలో చెలరేగిన వివాదాలు

## రాగిగుంట, పెరిందేశం గ్రామాల మధ్యలో ఘర్షణలు: ఉద్రిక్తత

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబిపురం మండలం రాగిగుంట, పెరిందేశం దళిత వాడల మధ్య వినాయక చవితి సంబరాల్లో మొదలైన ఘర్ష ణలు చిలికి చిలికి గాలివానగా మారి ఉద్రిక్తలకు దారి తీసింది. శనివారంరాత్రి ఉట్టి కొట్టే సమ యంలో ప్రారంభమైన గొడవలు గ్రామం,దళిత వాడల మధ్య భగ్గుమన్నాయి.ఈ ఘర్షణల్లో మొత్తం 20 మంది ఆసుపత్రి పాలయ్యారు.ఈ ఘర్షణలో పిచ్చాటూరుఎస్ఐ వెంకటేష్ గాయ పడ్డారు.ఎస్‌పి రంగంలో దిగారు. అయినా పరిస్థితి కుదుట పడలేదు. గ్రామంలో పోలీసు పికెట్‌లు ఏర్పాటు చేసారు. ఇరు వర్గాల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసారు. గతంలో కూడా రాగిగుంట, పెరిందేశంల మధ్య ఘర్షణలు చోటు చేసుకొని శాంతి భద్రతల విఘాతంగా మారింది. కెవిబిపురం మండలంలో అసలేం జరిగిందనే అంశంపై చర్చ మొదలైంది. వినాయక చవితి సందర్భంగా శనివారం రాగి గుంట గ్రామంలో ఉట్టికొట్టే ఉత్స వం జరుగు తుంది.ఓ వర్గం చెబుతున్న కథనం మేరకు ఉటిన్ట ఉత్స వం సందర్భంగా ఆ దారిన వెళుతున్న పెరిందేశం గ్రామానికి చెందిన యువకుడు వెళుతుండగా ఆతనిపై రంగు పడినట్లు చెబుతు న్నారు. అప్పుడే ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అయితే సర్దుకున్నారు. దాంతో పెరిందేశానికి చెందిన యువకుడు వాడలో వెళ్ళి చెప్పటంతో ఓ 20మంది గుంపుగా వచ్చి రాగి గుంట గ్రామస్థులను చితక బాదారు.ఈ సంఘ టనల్లో ఇరువర్గాల నుంచి నలుగురు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు.ఆదివారం ఉదయం మళ్ళీ పెరిందేశానికి చెందిన వంద మంది రాగిగుంట గ్రామం మీదకు వచ్చి దాడులకు పాల్పడ్డారు. గ్రామంలోని దుకాణాలను ధ్వంసం చేసారు.ఇళ్ళపై దాడి చేయటం తో పాటు శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపో బస్సు మీద రాళ్ళు రువ్వటంతో తారాస్థాయికి చేరుకుంది. దాంతో రాగిగుంట గ్రామస్థులు ఆందోళనకు దిగారు. రాస్తారోకోకు పూనుకున్నారు. అయితే ఎన్నికల తరువాత మండలానికి ఎస్ఐ లేదు. ఉన్న ఒక్క ఎఎస్ఐ,ఒక కానిస్టేబుల్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.కానీ వందలాది మందిని కంట్రోల్ చేయలేక చేతులేత్తేసారు. దాంతో జనం పోలీసుల మీద తిరుగబడ్డారు.ఈ సమాచారం తెలుసుకున్న ఎఎస్‌పి రవిమనోహరాచారి, డివైయస్‌పి రవికుమార్, సిఐలు గోపి,ఈశ్వర్, మురళీ,భాస్కర్ నాయక్,ఎస్ఐలు వవెంకటేశ్ ధర్మారెడ్డి,రాజశేఖర్, సునీల్,మల్లి కార్జున్ రెడ్డి పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో గ్రామం లో పికెటింగ్ ఏర్పాటు చేసారు.

# 78వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

## ప్రారంభించిన కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్, రాంప్రసాద్‌రెడ్డి




క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కేంద్ర, రాష్ట్రమంత్రులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** దేశస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా రాజమహేంద్రవరంలో 78వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో పాలొ ంటున్న క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నారాయణపురంలోని సిటీ బ్యాడ్మింటన్ కోర్ట్ (ఆర్ఎంసీ ఇండోర్ షటిల్ కోర్టు)లో జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న 78వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ బ్యాట్మెంటన్ క్రీడాకారుల ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు గానూ ఐదు రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు రాజమహేంద్రవరం వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రోత్స హించేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆ దిశగా బ్యాట్మెంటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ క్రీడాకారులకు శిక్షణ కోసం టిడిపి హయాంలో స్థలాన్ని కూడా అందించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడలను ప్రోత్స హించేందుకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారని ఈక్రమంలో ఖేల్ ఇండియా పథకం ద్వారా రూ.900 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆ మేరకు ఆయా నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను క్రీడలపట్ల ఆశక్తిని పెంపొందించే దిశగా ప్రోత్స హిం చాలన్నారు.ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్నక్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు.

# సీమాంధ్ర మీదుగా తిరిగే హౌరా-పుట్టపర్తి మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ యశ్వంత్‌పూర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సీమాంధ్ర మీదుగా ప్రస్తుతం హౌరా-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-హౌరా మధ్య తిరుగుతున్న సూపర్ ఫాస్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను యశ్వంత్‌పూర్ (బెంగుళూరు) వరకు పొడిగించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. హౌరా నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 22831 సూపర్ ఫాస్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25 నుంచి ప్రతి బుధవారం హౌరా బలయ్దేరి ధర్మవరంకు గురువారం రాత్రి 8:40/45, సత్యసాయి ప్రశాంతి నిల యం (పుట్టపర్తి)కి, 9:30/32, హిందూపురం 9:58/10:00, యలహంక 11:08/10, యశ్వంత్‌పూర్‌కు అర్ధరాత్రి 12:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 సూపర్ ఫాస్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27 నుంచి ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5:00 గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి బయ ల్దేరి, యలహంక 5:15/20, హిందూపురం 6:18/20, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 7:53/55, ధర్మవరం 8:20/25 గంటలకు బయల్దేరి హౌరా వెళ్తుంది. హౌరా- ధర్మవరం- హౌరాల మధ్య మార్గంలో రైలు వేళల్లో ఎలాంటి ఆమర్పులు లేవని రైల్వే వర్గాలు వివరించాయి.

వార్త

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప జ్ఞానం అతని కోసం అన్వేషించదు.

-జేన్ పోర్టర్

# యుద్ధ విరమణకు మధ్యవర్తిత్వం..


రెండున్నరేళ్లుగాకొనసాగుతున్న ఉక్రెయన్‌పై రష్యా దండయాత్ర కొలిక్కి వచ్చే సూచనలు కని పిస్తున్నాయి. ప్రపంచదేశాలతోపాటు అటు రష్యా ఇటు ఉక్రెయిన్ రెండూ కూడా భారత్ జోక్యం చేసుకోవాలని శాంతిచర్చలకు తాము సిద్ధమేనని ప్రక టించిన నేపథ్యంలో ఈ వారంలో మోడీ నిర్వహించిన ఉక్రెయిన్‌పర్యటన, అంతకుముందు రష్యా పర్యటనలు ఇపుడు శాంతిచర్చలకు తొలిదశ సంప్రదింపులుగా నిలి చాయనే చెప్పాలి. భారత్ జోక్యంచేసుకుంటేనే మంచిదన్న భావన ఈరెండు దేశాలతోపాటు ప్రపంచదేశాల్లో కూడా వ్యక్తం అవుతోంది. అమెరికా సైతం భారత ప్రధాని మోడీ ఉక్రెయిన్, రష్యాల పర్యటనతోపాటు పోలెండ్ పర్యటనసపై సంతృప్తి వ్యక్తంచేయడంతోపాటు భారత్ మధ్యవర్తిగా రంగప్రవేశంచేయాలనే కోరుకుంటున్నది. రెండున్నరేళ్లుగా చిన్నదేశం స్మశానంలా మారిపోయింది. కుప్పలు కుప్పలుగా శిథిలాలు, వాటికిందమృతదేహాలు లెక్కకుమించి నిత్యం కనిపిస్తున్నాయి. వీటికితోడు పొరుగు నసే ఉన్న పోలండ్, బెలారస్, స్లోవేకియా, హంగరీ దేశా లకు వలసలు పోతున్నారు. యుద్ధనేరాల కింద ఒకపక్క అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వారంట్ జారీచేయడం వంటి అంశాలు ఇపుడు చర్చల్లోప్రధానంగా ప్రస్తావనకు రానున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అటు రష్యావైపు నుంచి కొంతభాగం ఆక్రమిస్తే ఇటు ఉక్రెయిన్‌సైతం అంతకు తక్కువేమీ కాదన్నట్లుగా రష్యాభూభాగంలోకి చొచ్చుకునిపోవడం వంటివి కొంత కలవరం కలిగించే అంశాలే. యుద్ధం కొనసాగుతుందని, తమ సైనిక చర్య ఆగదని చెపుతున్న పుతిన్ అటు చైనా, భారత్, జర్మనీ ఈ మూడుదేశాలకు మధ్యవర్తిత్వంచేస్తే సామర్థ్యంఉందని చెపు తూ శాంతి చర్చలకు సంకేతాలిచ్చారు. ఇపుడు వేదిక ఎక్కడ అనేది నిర్ధారణ కావాలి. అలాగే శాంతి చర్చల్లో ఇరువైపుల నుంచి వస్తున్న ప్రతిపాదనలు డిమాండ్లను ముందు అధ్యయనంచేయాల్సి న బాధ్యత భారత్‌దే. మొదటినుంచి తాము శాంతినెలకొనాలని వాదిస్తున్నామని చెపుతూ వచ్చిన భారత్ ఈ వారంలో హటాత్తుగా జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌ను రష్యాకు పంపించడం వెనుక శాంతి చర్చల మంత్రాం గమేనని చెప్పకతప్పదు. ఉక్రెయిన్‌లో పర్యటన తర్వాత వెంటనే రష్యా అధ్యక్షు డితో ఫోన్‌లో మాట్లాడిన భారత్ ఇప్పటికీ ఎప్పటికీ చర్చలు, సంప్రదింపుల ద్వారానే సమస్యకు పరిష్కారం అని చెపుతూ వచ్చింది. ప్రధాని మోడీ సైతం అదే ఉద్ఘాటించారు. అంతర్జాతీయ న్యాయసూత్రాలకు లోబడి శాంతిప్రతిపాదనలు తెస్తామని కూడా స్పష్టంచేసారు. ఇరుదేశాల అధినేతలతో సంప్రదింపులు జరిగిన తర్వాతనే శాంతిచర్చలకు శ్రీకారం జరుగు తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మన భద్రతా సలహా దారు అజిత్‌దోవల్ పర్యటన ఇపుడు అత్యంత ప్రాధా న్యతను సంతరించు కుంది. యుద్ధవిరమణకు దోవల్ తనతోపాటు ప్రధాని మోడీ శాంతి ప్రణాళికను తీసుకెళ్లారన్నది సమాచారం. చొరబాట్లు, మిలిటెన్సీలపై అపార అనుభవం ఉన్న జాతీయభద్రతా సలహాదారు అంతార్జ తీయ రక్షణరంగ వ్యవహారాల్లో మంచి పట్టున్న సమర్థు డైన ప్రముఖుడు. ఇరువైపులా వచ్చిన శాంతిప్రతిపాద నలను మళ్లీ భారత్‌కు తెచ్చి వాటిపై అధ్యయనం తర్వాతనే శిఖరాగ్ర సదస్సు జరుగుతుంది. అయితే శాంతిచర్చలకు సిద్ధమేనని చెపు తూనే రష్యా మెలిక పెడుతున్నది. తాము అంగీకరించిన పత్రాలకులోబడి మాత్రమే శాంతిచర్చలను కోరుతున్నా మని, ఉక్రెయిన్ డిమాండ్లను ఏకపక్షంగా అంగీకరించ లేమని తన మనసు లోమాట బయటపెట్టింది. ఇదిలా ఉంటే ప్రపంచంలో ఉక్రెయిన్, రష్యా యుద్ధాలను విరమింప చేసేందుకు కొన్నిదేశాలు ముందుకువచ్చినా రష్యాకు మాత్రం అయితే భారత్ లేదంటే చైనాలు ముందుకువస్తే పరిశీలన చేస్తా మన్న సంకేతాలు వది లింది. ఒపక్క యుద్ధం జరుగు తున్న తరుణంలో శాంతి ప్రస్తావనను చైనా మాత్రం ఇప్పటివరకూ తీసుకురాలేదు. యూరోప్ దేశాలపరంగా చూస్తే జర్మనీ ముందునుంచి కూడా సన్నద్ధంగానే ఉంది. అయితే నాటోనుంచి అందుతున్న సహకారాన్ని ముందు నిలిపివేయాలం టున్నరష్యా డిమాండ్‌పై అటు యూరోపియన్ ఇటు ఆసియా దేశాలు సమ్మతించడంలేదు. ఇప్పటికే చిన్నదేశంపై కొనసాగుతున్న దండయాత్ర ఇక శాంతి చర్చలతోనైనా ముగించాలని ప్రపంచశాంతికి సైతం ముప్పువాటిల్లచేసే ఈ ధోరణులు ఎంతమాత్రం తగదని ఐక్యరాజ్యసమితిలాంటి అంతర్జాతీయ వేదికలు తెగేసి చెప్పాయి. రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న యుద్ధ విధ్వంసకాండ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. శాంతిచర్చ లపై ఇప్పటివరకూ పెదవి విప్పని పుతిన్ హటాత్తుగా సంప్రదింపులు చర్చలకు మొగ్గుచూపారంటే కొనసాగు తున్న విధ్వంసంపై ప్రపంచదేశాలు కన్నెర్ర చేయడమే. ప్రపంచంలో ఒక్క భారత్ మాత్రమే అటు చైనా, ఇటు రష్యాలతో ద్వైపాక్షిక బంధం స్నేహబంధం సమన్వ యంతో కొనసాగిస్తూ వస్తోంది. దీనికితోడు బ్రిక్స్ దేశాల పరంగా అటుచైనా, ఇటు రష్యాకూడా భాగస్వామ్య దేశాలే. ఈ ఐదుదేశాల కూటమిలో జర్మనీ లేకపోయినా యూరోపియన్ దేశాల్లో అత్యంతప్రభావంఉన్న దేశం. యూరోపియన్ దేశాలనుంచి వస్తున్న ఆంక్షలు, మరోపక్క అమెరికా ఆంక్షలు, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలనుంచి కూడా ఎదురవుతున్న పరిమితులు, కట్టడి వంటి వాటితో రష్యా ఇపుడు కొంత మెత్తబడిందనే చెప్పాలి. సుదీర్ఘ దం డయాత్ర కొనసాగుతున్న తరుణంలో ఇప్పటికైనా రష్యా శాంతిచర్చలకు ముందుకురావడం వెనుక భారత్ కీలక కృషి ఒక్కటే ఉంది. అందువల్లనే ఇపుడు యుద్ధమో డుతున్న ప్రాంతంలో శాంతిప్రస్తావన కీలకంగా వినిపి స్తోంది. వేదికను ఖరారుచేసి ప్రాథమిక స్థాయి చర్చలను ముందుప్రారంభిస్తే సుదీర్ఘ యుద్ధంతో కకావికలమైన ఉక్రెయిన్, ఆందోళన పడుతున్న రష్యాపౌరులకు భారత్ ఊరటనిచ్చినట్లవుతుంది. ఆదిశగానే భారత్ ముందుకు అడుగులు వేయాలని ఆశిద్దాం.

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.




రామకృష్ణ పరమహంస

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### రాయల్టీ రాష్ట్రాల హక్కు

మైనింగ్, ఖనిజ కార్యకలాపాలపై రాయల్టీ విధించే హక్కు రాష్ట్రాలకున్నదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తీర్పుతో పదమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అతి పురాతనమైన కేసు పరిష్కృతం కావడం మరో రికార్డు. రాయల్టీ అనేది పన్నువంటిది కాదని, రాయల్టీని విధించే అధికారం రాష్ట్రా లకు ఉన్నదని ధర్మాసనం స్పష్టం చేయడం ఫెడరలిజాని కి బలంచేకూర్చే అంశం. ఖనిజాలను కలిగిఉన్న భూమిపై రాయల్టీని వసూలు చేసే రాష్ట్ర ప్రభుత్వ హక్కును ఈ తీర్పులోభాగంగా సుప్రీంకోర్టుసమర్థించింది. అక్కడి ప్రభు త్వాలు ఇప్పుడు తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వ హిస్తున్న మైనింగ్ కంపెనీలపై అదనపు సుంకాలు వసూ లు చేసేందుకు దీని ద్వారా అవకాశం ఏర్పడుతుంది.

- పి. నారాయణ, భూపాలపల్లి జిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

**పొగాకును** సమాజం నుంచి దూరం చేయగలిగితే 40 శాతం క్యాన్సర్ కేసులను నివారించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. కాబట్టి రైతులు పొగాకు సాగు మానుకొని, ఆహార ఉత్పత్తులవైపు దృష్టి మళ్లించాలి. పాలకులు కూడా పొగాకుని సమాజం నుంచి దూరం చేయడానికి కఠిన చర్య లు తీసుకోవాలి. పొగాకును నిషేధించే చర్యలు చేపట్టాలి. పొగాకు నిషేధ చట్టాలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

-బి. రాజేశ్వర్, శ్రీకాకుళంజిల్లా

### అవినీతిని అంతమొందించలేమా?

**రాష్ట్రంలో** అనేకసంఘటనల్లో అత్యున్నత అధికార స్థాయిలో ఉన్నవారు అవినీతి అభియోగాలపై సిబిఐకి చిక్కారు. వారికి దొరక్కుండా ఇంత కన్నా అవినీతిపరులు ఉన్నారు. దీనికి మూల కారణం విపరీతమైన వస్తువులు, ఆస్తి, హోదా. తోటి స్వార్థపరులతో పోలిక చేసుకోవడం, పరిపాలనలో అన్నిస్థాయిలలో పారదర్శకత లోపించడం, రుజువైన వాటికి శిక్ష పడిన, ధనం వెచ్చించి వాటి నుండి తప్పుకునే అతితెలివి. జీవితంలో మనంఏమి చేస్తే సమా జానికి కొంతైనా మేలుకలుగుతుందో అది కొరవడి దానికి భిన్నంగా ధనార్జనే ఆశయంగా ప్రతి పని విజ్ఞత కోల్పో యి వ్యవహారించడమే ఇందుకు కారణం. ప్రతి వ్యక్తి ఆత్మపరిశీలన చేసుకోవాలి. అవినీతిని అరికట్టాలి.

-జి. అశోక్, ఏలూరు

### పనులు వేగవంతం కావాలి!

**అమరావతి** రాజధాని రైలు మార్గానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, ఆపై సంబంధిత డిపిఆర్ సిద్ధంగా ఉందని రైల్వే అధికారులు ప్రకటించడం రాష్ట్ర రాజధాని నిర్మాణానికి మరో అడుగుపడినట్లే. అయితే పనులు వేగవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు రైల్వేశాఖతో పూర్తి సమన్వ యంతో పని చేయాలి. ఎక్కడా ఎటువంటి అవాంతరాలు రా కుండా అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి ప్రాజెక్టులు సాకారం అవుతాయి. ఇదే సందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజధానికి కొత్త రైలు మార్గంతో అన్ని వైపుల నుంచి ఇప్పటికే ఉన్న రైలు మార్గాలకు అనుసంధానం చేయాలి. ఈ దిశగా వెంటనే సమగ్ర సర్వే చేపట్టాలి.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జలచరాలకు ముప్పు

**సముద్రవ్యర్థాలు** మత్స్యరాశులకు ముప్పుగా పరిణమిస్తున్నా యి. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు తమ వెంట తీసుకెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వల లను సముద్రజలాల్లోనే పడేస్తున్నారు. నీటిపై తేలియాడే పాలి థిన్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు, వలలు ముక్కలు సముద్ర జీవు లకు శాపంగా మారుతున్నాయి. తెగిన వలలో చిక్కుకొని తా బేళ్లు, పీతలు, చేపలు వంటి జీవరాశులు మృత్యువాతపడుతు న్నాయి. సముద్ర వ్యర్థాల కారణంగా మత్స్య సంపద ఐదు శాతం మేర తగ్గే అవకాశం ఉంది. సముద్ర తీర ప్రాంతానికి కొట్టుకు వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలతో అపరిశుభ్రంగా కనిపిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాల్లో పడేయకుండా మత్స్యకా రులకు అవగాహన కల్పించాలి. పర్యాటకులు సముద్ర కాలుష్య నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### టీచర్లను ఆరోగ్య పథకంలో చేర్చాలి

ఎపి మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్లను ఎన్టీఆర్ ఉద్యోగి ఆరోగ్య పథకం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకంలో చేర్చా లి. హెల్త్‌కార్డులు అందించడం ద్వారా అవసరమైన వైద్యసేవ లు పొందేందుకు ప్రభుత్వం ఇచ్చిన 010 పద్దు ప్రక్రియను పూర్తి చేసి అమలు చేయాలి. ఎపిజిఎల్‌ఐ గ్రూపు ఇన్సూరెన్స్‌ ను ప్రభుత్వం వర్తింపచేసే చర్యలు పూర్తిచేయాలి. అన్ని వర్గాల వారికి వర్తించే అన్నిరకాల పథకాలను టీచర్లకు కూడా వర్తిం చేలా చర్యలు చేపట్టి అమలయ్యేలా చూడాలి.

-ఎన్. నరేష్, విజయవాడ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రభుత్వానికి పెన్షన్ భారమా! బాధ్యతా?

***భారతదేశంలో బిలినియర్ల సంఖ్య 2020లో 102నుండి తాజాగా విడుదల చేస్తున్న హురూన్ నివేదిక ప్రకారం 300 చేరింది. సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుంది. సంపద సృష్టించే వారు వృద్ధాప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేకపోతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయి. ఈ పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరికి వ్యతిరేకంగా వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కొరకు సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులతోపాటు అసంఘటిత రంగంలో ఉన్న శ్రామికులందరికీ కాంట్రిబ్యూషన్ లేని పెన్షన్ ఒక హక్కుగా అందించాలని దేశంలోని కోటాను కోట్ల ప్రజలు పోరాడుతున్నారు.***

జి. వెంకటేశ్వరరావు

డిఎస్ నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 1983లో సుప్రీంకోర్టు పెన్షన్ ఉద్యోగి ప్రాథ మిక హక్కు, జీతంలో ఒక భాగం అని తీర్పునిచ్చింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 51 పౌరులకు పెన్షన్ అం దించాలని సూచిస్తుంది. ఆగస్టు 24న కేంద్ర మంత్రివర్గం రెండు దశాబ్దాల జాతీయ పెన్షన్ పథకాన్ని సవరణ చేస్తూ యూనిఫైడ్ పెన్షన్ పథకాన్ని ఆమోదించింది. సుమారు 23 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల ను కూడా కలుపుకుంటే సుమారు 90 లక్షల మంది ఈ పథకం పరిధిలోకి వస్తారు. ఇప్పటివరకు ఎన్పిఎస్ కింద ఉన్న ఉద్యోగులకు కూడా యుపిఎస్‌లోకి మారే అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యుపిఎస్‌ను అమలు చేసేందుకు అనుమతినిచ్చింది. యుపిఎస్ కొరకు ఉద్యోగి తన మూలవేతనం, కరవు భత్యం మొత్తం నుండి 10 శాతం, ప్రభుత్వం 18.5 శాతం సొమ్మును పెన్షన్ ఫండ్‌కు జమ చేయాల్సి ఉంది. కనీసం 25 సంవత్సరాల సర్వీస్ కలిగిన ఉద్యోగి పదవీ విరమణ ముందు 12 నెలల సరాసరి వేతనంతో 50శాతాన్ని గ్యారెంటీ పెన్షన్‌గా ప్రక టించారు. 10సంవత్సరాల నుండి 25 సంవత్సరాలలోపు సర్వీసు వారికి దామాషా పద్ధతిలో పెన్షన్ గ్యారెంటీ చేయ బడింది. కనీసం 10 సంవత్సరాలు సర్వీస్ గలవారికి పది వేల రూపాయల కనీస పెన్షన్ నిర్ణయించారు. ఉద్యోగి పెన్షన్ లో 60 శాతం కుటుంబ పెన్షన్‌గా ఇవ్వనున్నారు. పెరుగు తున్న ధరలకు అనుగుణంగా సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులకు మాదిరిగానే కరవు భత్యం, అదే విధంగా రిటైర్ అయిన ఉద్యోగికి గ్రాట్యుటీతోపాటు మూలవేతనం కరవు భత్యంలో పదోవంతు మొత్తాన్ని పూర్తి చేసిన సర్వీసులో ప్రతి ఆరు నెలల కాలానికి చెల్లిస్తారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2025 నుండి అమలులోకి వస్తుంది. ప్రస్తుతం జాతీయ పెన్షన్ పథకం కింద పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కూడా యుపిఎస్ అమలవుతుంది. ఈ కాలానికి సంబంధించిన అరియర్స్‌ను ఈపిఎఫ్ వడ్డీ రేటుతో వడ్డీని కలిపి చెల్లించ డం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం పెన్షన్ ఫండ్‌కు అదనం గా 7050 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేయవలసి వస్తుంది. పాత పెన్షన్ స్కీంలో ఉద్యోగి ఎటువంటి వాటా చెల్లించకుండానే చివరి నెల మూలవేతనంలో 50 శాతం పెన్షన్‌గా చెల్లిస్తారు. గ్రాట్యుటీ, 40శాతం పెన్షన్‌ని ముందు గానే అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఉద్యోగి మరణం తర్వాత అర్హత గల కుటుంబ సభ్యులకు ఏడు సంవత్స రాలు లేదా 67 సంవత్సరాలు వచ్చేవరకు 50 శాతం ఫ్యామిలీ పెన్షన్ల తదనంతరం 30శాతం ఫ్యామిలీ పెన్షన్‌గా చెల్లిస్తారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరవు భత్యం, వేతన సవరణ, నిర్ణీత వయసు దాటిన తర్వాత అదనపు పెన్షన్, ఆరోగ్య బీమావంటి సదుపాయాలున్నాయి. కానీ 2003 ఎన్డీయే ప్రభుత్వకాలంలో పెన్షన్ ప్రభుత్వ ఖజానాకు భారంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు సం స్కరణల్లో భాగంగా ఎన్పిఎస్‌ను అమలు చేశారు. దీనిలో ఉద్యోగి మూలవేతనం కరవు భత్యముల మొత్తం నుండి



10శాతం, అంతే మొత్తం ప్రభుత్వం పెన్షన్ ఫండ్‌కు చెల్లించి దానిని మార్కెట్ ఆధారిత షేర్లలో పెట్టుబడిగా పెట్టడం జరుగుతుంది. అనంతరం ఉద్యోగి పదవీ విరమణ అనం తరం మార్కెట్లో వచ్చే లాభనష్టాలు ఆధారంగా పెన్షన్ చెల్లించడం జరుగుతుంది. ఈపోగు చేయబడిన పెన్షన్ నిధి నుండి 60శాతం సొమ్మును ఉద్యోగికి ఏక మొత్తంగా చెల్లిం చి మిగిలిన 40శాతంతో పెన్షన్ ప్రొవైడర్ నుంచి యాన్యు టీ ప్లాన్లు కొనుగోలు చేయవలసి ఉంది. దీనిలో కనీస పెన్షన్ కు గ్యారెంటీ లేదు. మార్కెట్ లాభనష్టాలకు లోబడి పెన్షన్ చెల్లిస్తారు. దీనిలో ఉద్యోగి పెన్షన్‌కు కనీస భద్రత హామీ లేకపోవడంతో ఉద్యోగులు చేసిన ఆందోళనతో 2019లో ప్రభుత్వ వాటాను 10శాతం నుండి 14శాతం పెంచడంతో పాటు కుటుంబ పెన్షన్‌కూడా ఆమోదించడం జరిగింది. ప్రపంచ బ్యాంకు షరతులకు అనుగుణంగా నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిన తర్వాత ప్రభుత్వరంగంలో రెగ్యులర్ ఉద్యోగాల కల్పన తగ్గిపోయి ఉద్యోగ నియామకా లలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాలు చోటు చేసుకున్నా యి. 30సంవత్సరాలు గడిచేటప్పటికీ ప్రభుత్వ ఉద్యోగుల్లో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులసంఖ్య 50శాతంచేరింది. వీరికి ఎటువంటి పెన్షన్ సదుపాయంలేదు. మొత్తం పని చేసే సమూహంలో అధికశాతం మంది అసంఘటిత రం గంలోనే ఉన్నారు. వారికి వృద్ధాప్యంలో ఎటువంటి జీవన భద్రత, పెన్షన్స్ సౌకర్యాలు 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పాలకులు కల్పించలేదు. 2018-19 గణాంకాల ప్రకారం దేశంలో సుమారు 60 సంవత్సరాలు పైబడిన వారు 13 కోట్ల మంది ఉన్నారు. వారికి కనీసం మూడువేల పెన్షన్ ఇవ్వడానికి అవసరమైన 39వేల కోట్ల నిధులను మొదటి ఒక శాతం మందిపై ఒక శాతం సంపద పన్ను ద్వారా సమకూర్చవచ్చు. కానీ దీనికి భిన్నంగా జీవి తమంతా ప్రభుత్వ పథకాలను, పరిపాలనను బాధ్యతగా నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చేపెన్షన్, తమ చెమట చుక్కలతో సంపదను సృష్టించే శ్రామికులకు, సామాన్య ప్రజలకు ఇచ్చే రాయితీల వలెనే దేశం దివాలా తీస్తుందని కార్పొరేట్ వాదనలను అమలు చేయబూనుకోవడం ప్రభుత్వ వర్గ దృక్పథాన్ని తెలియచేస్తుంది. నూతన ఆర్థిక సంస్కర ణల అమలులోభాగంగా ప్రజాసంక్షేమం చూడాల్సినబాధ్యత నుండి వైదొలిగి ప్రతి సేవను మార్కెట్‌శక్తులకు వదిలేయ డమే విధానంగా మారిపోయింది. కొనుగోలు చేయగలిగిన శక్తి ఉన్నవారు మాత్రమే సమాజంలో బతకాలి అనే పరిస్థి తిని సృష్టించారు. అందులో భాగంగానే విద్యావైద్యం, పెన్షన్లు శ్రమజీవుల శ్రమతో అభివృద్ధి చేసిన అనేక ప్రభుత్వరంగ సంస్థలను అన్నింటిని కార్పొరేట్ల పనులకు 30 శాతం 22 శాతానికి తగ్గించారు. కార్పొరేట్లకు లక్షల కోట్ల బకాయిలను అప్పనంగా రద్దు చేశారు. భారతదేశంలో బిలినియర్ల సంఖ్య 2020లో 102నుండి తాజాగా విడుదల చేస్తున్న హురూన్ నివేదిక ప్రకారం 300 చేరింది. సంపద కొద్ది మంది దగ్గర కేంద్రీకృతం అవుతుంది. సంపద సృష్టించే వారు వృద్ధా ప్యంలో కనీస పెన్షన్ కూడా నోచుకోలేకపోతున్నారు. ఇప్పు డు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణలో కూడా 99,77,165 మంది ఉద్యోగుల నుండి వసూలు చేసిన 10,53,850 కోట్ల రూపాయల పెన్షన్ నిధులను కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లనున్నాయి. ఈ పాలకుల కార్పొరేట్ అనుకూల వైఖరికి వ్యతిరేకంగా వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కొరకు సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులతోపాటు అసంఘటిత రంగంలో ఉన్న శ్రామికులందరికీ కాంట్రిబ్యూ షన్ లేని పెన్షన్ ఒక హక్కుగా అందించాలని దేశంలోని కోటాను కోట్ల ప్రజలు పోరాడుతున్నారు. •

# పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరవు


డి.జె.మోహన రావు

ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా అచ్యుతా పురం సెజ్లో ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలి విధుల్లో ఉన్న పధ్నాలుగు మంది చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు. ఇవి తక్షణ ప్రభావాలుమాత్రమే. భవిష్యత్తులో ఈ పరిశ్రమలో పనిచేస్తున్న ఇతర కార్మికుల మీద దీని ప్రభావాలు కనిపించొచ్చు. ప్రమాదాలు జరిగిన వారం పదిరోజులు ప్రజలలో మీడియాలో హంగామా ఉం టుంది. తరువాత షరామామూలే. అలాకాకుండా ప్రమాదాలు ఎదుర్కోడానికి పటిష్టమైన చర్యలు పరిశ్రమ యాజమాన్యం తీసుకోవాలి. సంబంధిత ప్రభుత్వ అధికారులు ఎప్పటిక ప్పుడు తనిఖీలు చేయాలి. మమ అన్న రీతిలో తనిఖీలు చేస్తే ఇటువంటి ప్రమాదాలే సంభవిస్తాయి. ఇదేమి దేశంలో మొదటి ప్రమాదంకాదు. ఇంతకుముందు ఎన్నో జరిగాయి. భోపాల్ గ్యాస్ ఉదంతం జరిగి చాలా రోజులైనా కూడా ఇప్పటికీ అప్పటి కార్మికుల మీద ఆ వాయు ప్రభావం చూపుతుంది. ఇక్కడ కేవలం ప్రభుత్వాలను తప్పు పట్టలేం. ఎందుకంటే ప్రభుత్వాలకు అనేక బాధ్యతలు ఉంటాయి. సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలదే తప్పు. ప్రమాదాల నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి. ప్రమాదాలు కార్మికుల ఆరోగ్యంపై ప్రభావం చూపిఉత్పత్తిలో తగ్గుదల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థలపై వినాశకరమైన ప్రభావాలను కలిగి స్తాయి. అధికశబ్దం, వైబ్రేషన్లు, రేడియేషన్లు, విద్యుత్ పరిక రాలు, బాయిలర్ల వద్ద ప్రమాదాలు జరగడానికి అవకాశా లెక్కువ. అధిక శబ్దం కార్మికుల వినికిడిని దెబ్బతీస్తుంది. పనిచేసేవారి కమ్యూనికేషన్‌కు ఆటంకం కలిగించడంతోపాటు హెచ్చరికలను వినడం కష్టతరం చేస్తాయి. చేసే పనిపై ఏకా గ్రతను భంగం కలిగిస్తాయి. కార్మికుల అలసటను పెంచుతా యి. ఒత్తిడి, చిరాకు, నిద్ర రుగ్మతలకు కారణమవుతాయి. పనితీరును తగ్గిస్తాయి. వైబ్రేటింగ్ ఉన్న ఉపరితలంపై పని చేసేటప్పుడు ఈకంపనాలు చేతుల ద్వారా శరీరంలోకి ప్రవే శిస్తుంది. దీర్ఘకాలం గురైతే చేతులకు సంబంధించిన వ్యాధు లు వస్తాయి. శక్తి ఉత్పత్తి, ఔషధాల తయారీ, పరిశోధన వంటి పరిశ్రమలలో అయోనైజింగ్ రేడియేషన్ శరీర కణం లోని డిఎన్ఎలో రసాయన మార్పులను ఉత్పత్తి చేయడం ద్వారా శారీరకణాలపై దాడిచేసి కేన్సర్ రావొచ్చు. అంతర్జా తీయ కార్మిక సంస్థ తాజా అంచనాల ప్రకారం వాతావరణ మార్పు ప్రపంచంలోని అన్నిప్రాంతాల్లోని కార్మికుల భద్రత, ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపింది. మొత్తం 340 కోట్ల ప్రపంచ శ్రామిక శక్తిలో 241కోట్ల కార్మి కులు అధిక వేడికి గురవుతున్నారు. 18,970 పని సంబం ధిత మరణాలకు, 20.9 లక్షల మంది ఆయుర్దాయం తగ్గ డానికి 2.62 కోట్ల దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిబారిన పడడానికి అధిక వేడి కారణం. 160 కోట్ల కార్మికులు అతి నీలలోహిత కిరణాల రేడియేషన్‌కు గురై చర్మ కేన్సర్‌తో యేటా 18,960 కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. వాయు కాలుష్యానికి గురవుతున్న కార్మికులలో యేటా 8.60లక్షల మంది చనిపోతున్నారు. పెస్టిసైడ్స్ పరిశ్రమ లలో పనిచేస్తున్న కార్మికులలో యేటా మూడు లక్షల కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి. మానసిక ఆరోగ్యం దెబ్బతిని నిరాశ ఆందోళన కారణంగా ప్రతి సంవత్సరం పన్నెండు వందల కోట్ల పనిదినాలు వృధా అవుతున్నాయని తెలిపింది. పరిశ్రమలలో కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉంటాయి. పనిచేసే వారి ఆరోగ్యానికి భద్రతకు, ప్రమాదాలు జరగకుండా నిర్దిష్ట నివారణ చర్యలు తీసుకొనే బాధ్యత వందశాతం యాజమా న్యాలదే. పరిశ్రమలు కేంద్ర, రాష్ట్ర చట్టాలకు ప్రమాణాలకు అనుగుణంగా కార్మికులను, ప్రజలను పర్యావరణాన్ని రక్షిం చడానికి అవసరమైన భద్రతాచర్యలు తీసుకోవాలి. రసాయన ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించడానికి యాజ మాన్యం తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్పాదకప్రక్రియ వ్యర్థా లను శుద్ధిచేసి హానిలేని కారకాలుగా మార్చడం, పారవేయ డం లాంటి సమర్థవంతమైన ఏర్పాట్లుచేయడం ప్రతీపరిశ్రమ విధి. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేటట్లు దుమ్ము, పొగ, బయటకు పోయేటట్లు, గాలిలో అనుకూలమైన తేమ ఉండేట ట్లు చూడాలి. ప్రమాదకరమైన పొగలు, వాయువులు లీకైతే ప్రమాదం జరగకుండా రక్షణవ్యవస్థఉండాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు పనిచేసేవారు సురక్షితంగా తప్పించుకునే మార్గాలను, మంటలను ఆర్పడానికి అవసరమైన పరికరాలు ఉండాలి. అధికఉష్ణోగ్రత తట్టుకునే వస్త్రాలను, కళ్లకు రక్షణ కలిగించేపరికరాలను కార్మికులకు అందించాలి. ప్రతీ పరిశ్రమ వైద్యున్ని నియమించుకోవాలి. కార్మికులకు తగు శిక్షణివ్వాలి. నైపుణ్యంలేని వారిని, పిల్లలను పనిలో పెట్టుకోకూడదు. •

# వరద ముంపులో చిక్కిన జనావాసాలు

సుంకవల్లి సత్తిరాజు

కేరళలోని వాయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విల యతాండవానికి సంబంధించిన దృశ్యాలు మన కళ్ల ముందు ఇంకా కదలాడుతూనే ఉన్నాయి. అక్కడ జరిగిన విధ్వంసానికి సంబంధించిన చేదు జ్ఞాపకాలు హృదయాన్ని కదిలిస్తూనే ఉన్నాయి. హృదయ విదారకమైన నాటి విల యానికి సంబంధించిన ఆర్ద్రత అలాగే ఉంది. ఈ లోగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంభవించిన వరద బీభ త్సం జనహృదయాలను కలచివేస్తున్నది. గత కొద్ది రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉభయ తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమైపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చోటు చేసు కున్న వరద పరిస్థితులు అత్యంత భయానకంగా ఉన్నాయి. ఆర్థికంగా చిన్నాభిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయేప్రభుత్వం గత రెండు నెలలుగా తీవ్రంగా కృషిచేస్తున్న సమయంలో ఇలాంటి ప్రకృతి విపత్తు సంభవించడం అత్యంత బాధాకరం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసు కోవాలో, సాధారణ పరిస్థితులను తీసుకురావడానికి అధికార యంత్రాంగాన్ని ఎలా పరుగులు పెట్టించాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియని విషయం కాదు. బుడమేరు కట్టలు తెంచుకుని ప్రవ హించడంతో విజయవాడ నగరం అల్లకల్లో లమైపోయింది. దాదాపు మూడు లక్షల మందికిపైగా ప్రజల వరద ముంపులో చిక్కుకుపోయారు. ఆహారం లేక, ఆశ్రయం లేక అలమటిస్తున్నవారు కొందరైతే కనీసం తాగునీరు కూడా లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వరద నీటిలో బిక్కు బిక్కుమని విలపిస్తున్నవారు కొందరు. కేంద్రం కూడా సకా లంలో స్పందించి, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పంపించింది. ఎవరు ఎంతగా ప్రయత్నించినా ఇంతటి ప్రకృతి బీభత్సం నుండి లక్షలాది మంది ప్రజలను కాపాడడం, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించడం ఒక్కరోజులో సాధ్యమయ్యే పనికాదు. ప్రభుత్వ, ప్రతిపక్షాల పరస్పర రాజకీయ విమర్శ లతో విపత్తుల వలన సంభవించిన నష్టాన్ని పూడ్చలేం. అపత్సమయంలో రాజకీయాలను పక్కన పెట్టి మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ప్రజలు పడుతున్న ఇబ్బందుల ను తొలగించడానికి ప్రయత్నించాలి. పలుప్రాంతాల ప్రజలు మానవత్వంతో స్పందించి, ఆహారాన్ని పంపించడం, సినిమా నటులు, ఇతర రంగాలకు చెందిన ప్రము ఖులు భారీగా విరాళాలను అందించడం, సామాన్య ప్రజలు కూడా తమకు తోచిన విధంగా వరద ముంపు బాధితులకు కష్టకా లంలో అండగా నిలవడం మానవత్వం ఇంకా మిగిలే ఉంద నడానికి సజీవ సాక్ష్యంగా పేర్కొనవచ్చు. చిన్న చినుకులకే చిగురుటాకుల్లా వణికిపోతున్న భారతీయ నగరాలను చూస్తు న్నాం. జనసాంద్రత పెరగడం, నగరీకరణతో కాంక్రీటు కట్టడా లు ఇబ్బడి ముబ్బడిగా నిర్మించడంవలన కొద్దిపాటి వర్షానికే హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబై, విశాఖపట్నం



వంటినగరాలు మునిగిపోతున్న సంఘటనలు మనం చూస్తు న్నాం. విజయవాడ నగరం అందుకు మినహాయింపేమీ కాదు. ఈ విషయంలో పరస్పర ఆరోపణలను కట్టిపెట్టి, నగరాల ముంపుకు గురికావడానికి గలకారణాలను విశ్లేషించిపకడ్బందీ చర్యలను చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణలో మాదిరిగా హైడ్రా వంటి యంత్రాంగాన్ని నెలకొల్పి అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలి. కబ్జాదారుల ఆగడాలను నిలువరించాలి. చెరువులను ఆక్రమించడం, చెరువుల వద్ద నిర్మాణాలను చేపట్టడం, ఇరుకైన రోడ్లమధ్య భారీ కట్టడాలను నిర్మించి నీటిప్రవాహాల సహజగతిని మార్చడంవలన నగరా లు, పల్లెలు అనే తేడాలేకుండా జనావాసాలు చిన్న వర్షానికే మునిగిపోతున్నాయి. ఇక భారీవర్షాలొస్తే ఆపదం ఎవరితరం కాదన్న విషయం గమనించాలి. ఆంధ్ర, తెలంగాణ ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్య తీవ్రతను గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితు లకు తావులేకుండా పటిష్ట మైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. భారీ వర్షాల వలన ఆంధ్రప్రదేశ్‌లో సుమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇంతకుముందు కురిసిన వర్షాల వలన వరిపొలాలన్నీ నీటమునిగిపోవడంతో రైతులు ఇప్పటికేతీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే రెండుసార్లు వరి నాట్లు వేసి నష్టపోయిన రైతాంగం మూడోసారి ప్రయత్నించి మళ్లీ భారీవర్షాలవలన పంటలన్నీ మునిగిపోయి దిక్కుతోచని స్థితిలోఉన్నారు. కొన్నిమెరక ప్రాంతాల్లో పైర్లుపైకి పచ్చగా ఏపుగా కనిపిస్తున్నా, రోజుల తరబడి వర్షాలు కురవడం, ఎండలు లేకపోవడంతో చీడపీడలు సోకి పంటలు దెబ్బతినే అవకాశం పుష్కలంగా ఉంది. ఈసంవత్సరం కురిసిన భారీ వర్షాల వలన తెలుగురాష్ట్రాల్లో ఆహారదిగుబడులు గణనీ యంగా తగ్గిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్రప్రభు త్వం స్పందించి తెలుగురాష్ట్రాల్లో సంభవించిన వరద బీభ త్సాన్ని జాతీయ విపత్తుగా పరిగణించి, ఆర్థికసహాయం అం దించాలి. గతతరాల దార్శనికతలను మూఢత్వంగా భావించి హేళనచేసి, ఆధుని కత్వంపేరుతో ప్రకృతిని పరిహసించిన ఫలితాన్ని నేడుమనం అనుభవిస్తున్నాం. ప్రకృతి సిద్ధమైన జీవనవిధానాన్ని విస్మరించి, కాంక్రీటు కట్టడాల మధ్య మన జీవితాలను మనమే సమాధి చేసు కుంటున్నాం. అడవులు విధ్వంసమైపోతున్నాయి. పంటపొలాలు వివిధరకాల నిర్మా ణాల కారణంగా, వ్యాపార కారణంగా తరిగిపోతున్నాయి. తాగునీటికి, సాగునీటికి ప్రాంతాల మధ్యవిభేదాలు తలెత్తుతు న్నాయి. చినుకుపడితే జనారణ్యాలన్నీ సంద్రంలామారిపోతు న్నాయి. ఇటీవల కురిసిన వర్షాలవలన జరిగిన నష్టంవరదల వలన ప్రజలు పడుతున్న అగచాట్లు కేవలం ప్రకృతిప్రకోపం వలన సంభవించినవిగా మాత్రమే చెప్పడం సత్యదూరం. మానవ వైఫల్యాలే ఈ ఉత్పాతాలకు కారణంగా భావించవ చ్చు. ఇప్పటికే ప్రకృతి విపత్తులకు గల కారణాలపై పలు కమిటీలు సిఫార్సులు చేసాయి. ఇది ఈనాటి సమస్యకాదు. ఎప్పటినుంచో ఇలాంటి సంఘటనల్లో పలువురు మృత్యు వాత పడుతున్న ఉదంతాలను మరువలేం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. పొంగిపొర్లు తున్న వాగులు ఊళ్లకుఊళ్లను కబళిస్తున్నాయి. అధిక వర్షా లకు పొంగిపొర్లుతున్న బుడమేరు వంటి వాగుల విషయం లో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవ త్సరం వీటిపై సమీక్షజరపాలి. నీటి ప్రవాహ ఉధృతి వలన జనావాసాలు ముంపునకు గురికాకుండా చూడాలి. •

## రోటరి క్లబ్ సేవలు ఎంతో అభినందనీయం - కలెక్టర్ జె వెంకట మురళి

బాపట్ల,సెప్టెంబర్08,(ప్రభాతవార్త):



రోటరి క్లబ్ సేవలు ఎంతో అభినందనీయమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.ఆదివారం వరద ముంపు బాధితులకు నిత్యవసర వస్తువులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆధ్వర్యంలో బాపట్ల రోటరి క్లబ్ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యం,కందిపప్పు, గోధుమ రవ్వ,నూనె,కారం,పసుపు, బంగాళ దుంప, ఉల్లిపాయలు, బిస్కెట్లు, వంటి 16రకాల నిత్యవసర వస్తువులను 1690 కుటుంబాలకు అందజేశామన్నారు.సుమారు 20లక్షల రూపాయలు విలువు గల నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్, రెపల్లె ఆర్డీవో హెలా షారోన్,రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం

బాపట్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



పట్టణంలో వివేకానంద కాలనీలో అడితి సెంటర్ వద్ద వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించటం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఆదివారం వివేకానంద కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆహ్లాదకర వాతావరణంలో పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజలంతా సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు ఉండాలని భగవంతున్ని కోరుకున్నానని తెలిపారు.కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బుర్లె రామ సుబ్బారావు,భక్తులు పాల్గొన్నారు.

## రోటరీ వైద్యశాలకు ఉచితంగా మందులు అందచేసిన ఎన్నారై టి దీపిక

చిలకలూరిపేట,సెప్టెంబర్8,(ప్రభాతవార్త):



చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో నరసరావుపేట రోడ్‌లోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న రోటరి వైద్యశాలకు ఆమెరికాకు చెందిన ఎన్నారై విద్యార్థిని తాడేపల్లి దీపిక తమ బంధువులైన దొప్పలపూడి వేణుకుమార్, లక్ష్మీల ద్వారా ఆదివారం మందులను ఆరోగ్యకేంద్ర వైద్యులు డాక్టర్ కందుల రంగారావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేమనరెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, డైరక్టర్లు దండా లక్ష్మీనారాయణ, టి వెంకటేశ్వరరావు, పోపూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## అభ్యుదయ ఉపాధ్యాయమండలి ఆధ్వర్యంలో సమాజసేవకులు చుక్కా విన్సెంట్‌పాల్‌కు సత్కారం

చిలకలూరిపేట, సెప్టెంబర్8, (ప్రభాతవార్త):



అభ్యుదయ ఉపాధ్యాయమండలి ఆధ్వర్యంలో పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఆదివారం ఉపాధ్యాయ మండలి 34వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సమాజసేవకుడు చుక్కా విన్సెంట్‌పాల్‌ను ఉపాధ్యాయ మండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్ధులకు ఉపకారవేతనాలు, జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయమండలి అధ్యక్షులు తంగెళ్ల సుధాకర హరిప్రసాద్, కార్యదర్శి కోటి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కె జాషువా, సభ్యులు ఎల్ ఆదినారాయణ రెడ్డి, బొప్పూడి వెంకటేశ్వర్లు, ఎ తిమ్మరుసు, ఎస్ భాస్కరరెడ్డి, సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి రూ1.20లక్షల చెక్కును అందించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట,సెప్టెంబర్8,(ప్రభాతవార్త):



రాష్ట్రంలోనే ప్రతి పేదవాడికి ఆరోగ్యభద్రతే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్కరూ ఆకలి అన్నమాట లేకుండా, ఆరోగ్యసమస్యలకు ఇబ్బంది పడకుండా జీవితం సాగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నాదెండ్ల మండలం తూబాడు గ్రామానికి చెందిన సయ్యద్ జిలాని ఆరునెలల కుమార్తెకు అత్యవసర చికిత్సకోసం ముఖ్యమంత్రి సహాయనిధినుంచి మంజూరైన రూ 1.20లక్షల చెక్కును ప్రత్తిపాటి ఆందచేశారు.

## ఛోరీ కేసును చేధించిన అర్బన్ పోలీసులు

- 24.320కిలోల వెండి వస్తువులు స్వాధీనం
- సుమారు విలువ రూ.21లక్షలు

పొన్నూరు, సెప్టెంబరు 8,(ప్రభాతవార్త):



ఈ నెల నాల్గవతేదీ అర్ధరాత్రి తోటమ్మతల్లి దేవాలయం ఎదురు జ్యూవెలరీ షాపులో జరిగిన ఛోరీ కేసును ఎట్టకేలకు అర్బన్ పోలీసులు చేధించారు. అందుకు సంబంధించిన వివరాలను తెనాలి డిఎస్పీ జనార్ధనరావు శనివారం విలేకర్లకు వివరించారు. పట్టణంలోని 27వ వార్డుకు చెందిన అబ్దుల్ సలీమ్ తోటమ్మతల్లి దేవాలయం ఎదురు జ్యూవెలరీ షాపు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 4వ తేదీన అర్ధరాత్రి షాపులో ఛోరీ జరిగింది. ఈ విషయాన్ని అక్కడ ఉన్నవారు ఎవరో ఐదవ తేదీ ఉదయం అబ్దుల్ సలీమ్‌కు తెలిపారు. దీంతో సలీమ్ షాపు వద్దకు వచ్చి చూడగా షట్టర్ తాళాలు పగులకొట్టి, షాపులో వెండి వస్తువులు సుమారు 24కిలోల, ఆటిలో కాళ్ళ పట్టీలు, గిన్నెలు, కుంకుమ భరిణెలు, గాజులు, పూజా వస్తువులు వీటి విలువ సుమారు రూ.21లక్షలు ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న అర్బన్ సిఐ రవి కిరణ్ సంఘటనా స్థలానికి వచ్చారు. వివరాలను సేకరించారు. సుమన్ కమతి, మిఠాలాల్ మాలి, ఉత్తమ్ సింగ్, విక్రందాస్ చరణ్ నలుగురు కలిసి కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్టం వెళ్ళి గాజువాకలోని హోటల్‌లో ఉన్నారు. అక్కడి నుండి విజయవాడకు ఈ నెల ఒకటో తేదీ తెల్లవారు జామున వచ్చారు. ఆర్టీసి బస్టాండ్ వద్ద లాడ్జిలో ఉన్నారు. మిఠాలాల్ మాలి బెంగుళూరులో వున్న అతనికి తెలిసిన పరస్ రామ్‌ను దొంగతనం చేసేందుకు కారున అద్దెకు తీసుకొని బెంగుళూరులోని ఆషు సింగ్, అజు అను అతన్ని కూడా కారులో ఎక్కించుకొని నాల్గవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పొన్నూరుకు వచ్చారు. ఛోరీ చేసే క్రమంలో ఏదైనా తేడా వచ్చి పారిపోవాల్సి ఉంటే ఎటు వెళ్ళినా సరే అందరం చిత్తూరు జిల్లాలోని బెంగుళూరు పోయే హైవేలోని చంద్రగిరి మండలం, గాదంకి టోల్ ప్లాజా దగ్గర కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. బాపట్ల రోడ్డులోని విజె గ్రాండ్ రెస్టారెంట్‌లో భోజనం చేశారు. పట్టణంలో ఛోరీ చేసేందుకు నాలుగైదు సార్లు కారును చక్కర్లు కొట్టించారు. 4వతేదీ అర్ధరాత్రి 1.30సమయంలో కారును తోటమ్మతల్లి గుడి వద్ద షాపు పక్కన పార్కు చేశారు. మిఠాలాల్ మాలి, పరశురామ్, ఆషుసింగ్ కారులో కూర్చుని వున్నారు. సుమన్ కమతి, ఉత్తమ్‌సింగ్, విక్రందాస్ చరణ్, అజు నలుగురు గడ్డ పలుగులు, స్క్రూడ్రైవర్‌తో షట్టర్ పగులకొట్టి ఛోరీ చేశారు. ఈ విషయాన్ని అక్కడ దూరంగా ఉన్నటువంటి స్థానికంగా వున్న కుర్రాళ్ళు పరిశీలించి పట్టుకొనేందుకు ప్రయత్నించగా దొంగిలించిన సొమ్ముతో పారిపోయారు. ఆ సమయంలో సుమన్ కమతి, ఉత్తమ్‌సింగ్, విక్రందాస్ చరణ్‌లు కారులో ఎక్కలేకపోయారు. చీకటిగా ఉన్న ప్రదేశానికి పారిపోయారు. వీరు ముగ్గురు ముందుగా అనుకున్న ప్రకారం చిత్తూరు టోల్ ప్లాజా వద్దకు వెళ్ళాల్సి ఉంది. దీంతో ఆరవ తేదీ ఉదయం11గంటల సమయంలో రైల్వే స్టేషన్‌కు వెళ్తూ స్టేషన్ రోడ్డులో మలుపు వద్ద టిఫిన్ చేసేందుకు అక్కడ నిలబడ్డారు. అదే సమయంలో అర్బన్ సిఐ రవి కిరణ్‌వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిని వెంటబెట్టుకుని గాదంకి టోల్ ప్లాజా వద్దకు వెళ్ళిరు. అక్కడ మిఠాలాల్ మాలి, పరస్‌రామ్‌ను, దొంగ సొమ్ము,కారుతో సహా అదుపులోకి ఐదుగురిని తీసుకున్నారు. ఆషుసింగ్, అజు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు చెప్పారు. ముద్దాయిల వద్ద నుంచి 24.320కిల్లో వెండి వస్తువులు, దీని విలువ సుమారు రూ.21 లక్షలు,టయోటా కారు,ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.కేసును చేధించిన డిఎస్పీ బి.జనార్ధనరావును, సిఐ కేశన రవికిరణ్‌ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు.

# అమరావతి



వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## విజయవంతంగా ఆర్మీ సైకిల్ యాత్ర

కారంపూడి, ప్రభాతవార్త:



టెరిటోరియల్ ఆర్మీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాశ్మీర్‌లోని సియాచిన్ నుంచి అండమాన్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు సుమారు 5,500 కిలోమీటర్ల సైకిల్‌యాత్ర ఆదివారం కారంపూడికి చేరుకుంది. సైకిల్‌యాత్రను తహశీల్దారు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. జైజవాన్ అంటూ నినాదాలు పలికారు. జడ్పీ హైస్కూల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సైనియకుల దేశభక్తి గురించి వివరించారు. భారతదేశం గొప్పతనం తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మొద్దీన్‌సా, భవిరిశెట్టి రామారావు, శెట్టి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగు-మురుగునీటి కాలువలు ఆధునీకరిస్తాం

- నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తాం
- రైతులు అధైర్యపడొద్దు
- కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని

చేబ్రోలు(పొన్నూరు), సెప్టెంబరు 8,(ప్రభాతవార్త):



ప్రస్తుతం ఉన్న సాగునీటి, మురుగునీటి కాలువలు వరదలు వచ్చినప్పుడు తట్టుకొనేందుకు సరిపోవని, త్వరలో వీటిని ఆధునీకరించేందుకు ప్రణాళికలను రూపొందించి అభివృద్ధి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని శేకూరు, వివిఎస్ పాలెం గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను ఆదివారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. పంట పొలాలకు ప్రధానమైన మురుగునీరు, పంటనీరు పారుదల కాలువలు మరమ్మత్తులకు నోచుకోలేదన్నారు. కాలువలన్నీ కుచించుకుపోవడంతో వరద బయటకు వెళ్ళేందుకు మార్గం లేక ఆగిపోయాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచిందన్నారు కాలువల ఆధునీకరణ, మరమ్మత్తులు చేయకపోవడమే నేటి దుస్థితికి కారణమైందన్నారు. అల్పపీడన ప్రభావం తగ్గినప్పటికీ పొలాల్లోనీరు బయకటు పోవకపోవడం చాలా బాధాకరమన్నారు. రైల్వే బ్రిడ్జి వద్ద వున్న కాలువలను పూడిక తీయించాలని, అదేవిధంగా కొమ్మూరు కెనాల్ కింద ఉన్న యుటి చానల్స్ రెండూ పెంచాలన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వారి ఏ విధంగా మేలు జరుగుతుందో ఆ విధంగా ఆలోచన చేస్తామన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జనసేన నియోజకవర్గ నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, మైలా వెంకటరామరాజు, అనంతలక్ష్మినారాయణ, తదితరులున్నారు.



## లంక గ్రామాలకు పొంచి ఉన్న వరద ముంపు

బాపట్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:

లంక గ్రామాలలో వరద ముంపు పొంచి ఉందని ప్రజలు,అదికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.ఆదివారం లంక గ్రామాలలో స్థానిక అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతం రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయిందన్నారు.కృష్ణా నదిలో వరద ప్రవాహం 5.5లక్షల క్యూసెకులకు చేరడంతో లంక ప్రాంతాలు అయిన వేమూరు,రేపల్లె ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉందని ప్రజలకు తెలియజేశారు.రెండో ప్రమాద హెచ్చరిక జారీతో 13గ్రామాలు నీట మునిగే అవకాశం ఉందని ప్రజలంతా పునరావస కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు.కృష్ణా నదిలో 8లక్షల క్యూసెక్‌లు దాటితే సుమారు 24గ్రామాలు వరద ముంపుకు గురైయేప్రమదం ఉందన్నారు.ఆ గ్రామాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని విస్తృత్తంగా స్థానిక అధికారులు ప్రజలకు తెలియజేశారు.గర్భిణీలు,వృద్ధులు,బాలింతలు,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు యుద్ధ ప్రాదిపదికన పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని ఆదేశాలు జారీ చేశారు.క్షేత్ర స్థాయి ఉద్యోగస్తులంతా ఆయా గ్రామాలలోనే ఉండి ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసి ఆస్తీ, ప్రాణ నష్టంలేకుండా చూడాలని సూచించారు.అధికారులు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వైద్య బృందాలు,వరద ముంపు గ్రామాలకు వెళ్ళి తక్షణమే ప్రజలకు వైద్య సహాయం అందజేయాలన్నారు.మరబోట్లను లంక ప్రాంతాలలో సిద్దంగా ఉంచాలని విద్యుత్ పున:రుద్ధరణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు,మండల స్థాయి అధికారులు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది

పెదకాకాని,సెప్టెంబర్8,(ప్రభాతవార్త):



గతప్రభుత్వం ఐదుసంవత్సరాల కాలంలో రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసిందని కేంద్ర సహయక శాఖ మంత్రి మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మండలపరిధిలోని వెంకట కృష్ణపురం, తంగళ్ళమూడి, అనమర్లపూడి గ్రామాలలో ఆల్పపీడనానికి గురైనీట మునిగిన పంట పొలాలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్,జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ పంటపొలాలకు ప్రధానమైన మురుగునీరు,పంటనీరు పారుకాలువలను మరమ్మతులు చేయకుండా వదిలేయడం వల్లనే రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ అల్పపీడన ప్రభావం తగ్గిపోయినా కొద్దిరోజులు గడుస్తున్నప్పటికి మునిగిపోయిన పంటపొలాలో నీరు తగ్గలేదని, పంటపొలాలు జలసముద్రంగా మారాయని,తాము వేసుకున్నపంట బ్రతుకుందోలేదో అనే ఆందోళనమాలో ఏర్పడిందని అవేదన వ్యక్తం చేశారు. ఈ పంట పొలాలలో ఎకు ౭వగా కౌలు రైతులు ఉన్నామని. ప్రభుత్వం మమ్మల్ని అదుకోవాలని కోరారు. ఇప్పుడు కాలువలు వెడల్పు చాలా తక్కువగా ఉందని, ప్రస్తుతం వచ్చిన వరదకు తగ్గట్టుగా కాలువలు వెడల్పు చేయాలని కోరారు.స్పందించిన మంత్రి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో మురుగునీరు బయటకు పారించుకోవాలని.కాలువల మరమ్మతులు చేయకుండా వదిలేయడ వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో గుంటూరుజిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,గుంటూరు పార్లమెంటరీ విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రా రామారావు టిడిపి మండల అధ్యక్షుడు వలివేటి మురళికృష్ణ, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామం నాయకులు అయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ తల్లకిందులుగా తపస్సుచేసినా అబద్దాన్ని నిజం చేయలేరు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,సెప్టెంబర్8,(ప్రభాతవార్త):



విజయవాడ వరదలకు కారణాలు, ముంపు బాదితులకు అందుతున్న సాయంపై వైకాపా అధ్యక్షుడు జగన్ తల్లకిందులుగా తపస్సు చేసినా అబద్దాన్ని నిజం చేయలేదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇవాళ ముఖ్యమంత్రితో సహ రాష్ట్రం మొత్తం తమ ఇంట్లోనే అపద వచ్చినట్లు ఆందోళనకు గురై విజయవాడ ప్రజలకు సహయ సహకారాలు అందిస్తుంటే జగన్ మాత్రం మానవత్వం మరిచి కుటిల రాజకీయాలు చేస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గపరిధిలోని వరద సహాయకచర్యలను ఆదివారం ప్రత్తిపాటి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద తగ్గటంతో సహయ చర్యలు మరింత ముమ్మరం చేశామని అన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబుతో కలసి 45వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ముంపు బాదితులతో నేరుగా మాట్లాడి అందుతున్న సాయం గురించి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ సున్నం పిచికారి చేపట్టినట్లు ఆయన వివరించారు. డివిజన్ పరిస్దితి గురించి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెనాయుడుకు అక్కడ అందుతున్న సహయ చర్యల గురించి ప్రత్తిపాటి వివరించారు. వరద మొత్తం పెరుగుతున్న నేపద్యంలో బాద్యులైన అధికారులు అ ప్రమత్తంగా ఉండాలని సమీక్షా సమావేశంలో వారికి వివరించారు. వరద ముంపులో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు సహయక చర్యలలో పాల్గొంటూ మేమున్నామనే భరోసా ప్రజలకు కల్పిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. వరద బాదితులందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పకుండా న్యాయం చేస్తారని స్పష్టం చేశారు.

## వరద సహాయక సర్వేలో విజ్ఞాన్స్ విద్యార్థులు

చేబ్రోలు(పొన్నూరు), సెప్టెంబరు 8,(ప్రభాతవార్త):

చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారాకి చెందిన సుమారు 300మందికిపైగా విద్యార్థులు విజయవాడ నగరంలో వరద సహాయక సర్వేలో పాల్గొన్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో వున్న ప్రజలకు ప్రభుత్వం అందించిన సహాయక కార్యక్రమాలు, వివిధ రకాల సేవా కార్యక్రమాల సరిగ్గా అందాయాలేదా? అనే అంశాలపై విద్యార్థులు సర్వే చేస్తున్నట్లు చెప్పారు. శానిటేషన్, ఆహారం అందుతుందా..? విద్యుత్ సరఫరా ఉందా..? తదితర విషయాలను ప్రభుత్వం అందించిన గూగుల్ లింక్‌లో తమ విద్యార్థులు అప్‌డేట్ చేస్తున్నట్లు చెప్పారు.

## సహాయ చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త



విజయవాడలోని వరద బాధిత ప్రాంతాల్లో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహాయక చర్యలు ఆరోరోజైన ఆదివారం కూడా కొనసాగాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మాచర్ల పట్టణ ఆర్యవైశ్య సంఘ నేతలు అందజేసిన నిత్యావసర సరుకులను వరద ప్రాంతాల్లోని ప్రజలకు అందజేశారు. రోడ్లపై వరదనీరు తగ్గిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. బుడమేరు గండి పూడ్చి వేశారని, వర వస్తుందని భయం, అపోహలకు గురి కావొద్దని సూచించారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, వరద నష్టం అంచనా వేసేందుకు ఇళ్ల వద్దకు వచ్చే అధికారులకు సహకరించాలని సూచించారు. నూటికి నూరు శాతం వదర బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా నిచ్చారు.

### సహాయక చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అక్కడ జరుగుతున్న సహాయ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించారు. అన్ని ప్రాంతాలలో సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులతోపాటు పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అందజేసే సరుకులను ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. ప్రజలను ఆదుకునే విషయంలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివరించారు. వరద తగ్గిన ప్రాంతాల్లో రహదారులపై ఉన్న మురుగును తొలగించే ప్రక్రియ, డ్రైనేజీలను శుభ్రపరిచే ప్రక్రియ వేగవంతంఆ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వివరించారు.

## వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో వరద ముంపుకు గురైన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులతో కలిసి వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా డివిజన్లకు సంబంధించి ఇప్పటికే నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సమీక్షించారు. నివాసితులకు అవసరమైన ఆహారం, మంచినీరు, వైద్యసేవలు అంశాలకు సంబంధించి ఏ విధంగా ముందుకు వెళ్ళాలో సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు. 45వ డివిజన్‌తో పాటు ముంపుకు గురైన ఇతర డివిజన్‌లలోని వారు ఎవరూ అధైర్యపడవద్దని, సిఎం చంద్రబాబు కుటుంబ పెద్దగా అందరిని ఆదుకుంటారన్నారు. యుద్ధ ప్రాతిపదికన విజయవాడలో జనజీవనం సాధారణ పరిస్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు ప్రభుత్వం చేపట్టిందని తెలియజేశారు. మొదటిగా బాధితులు ఎవరూ ఆకలితో ఉండేందుకు అవకాశం లేకుండా ప్రభుత్వంతో పాటు దాతలు, పార్టీ శ్రేణులతో బియ్యం, కందిపప్పు, వంటనూనె, కూరగాయలు వంటి వాటిని అందిస్తున్నామన్నారు. అదే విధంగా అత్యవసర మెడికల్ కిట్‌లను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## సాగర్ కాలువలో యువకుడు గల్లంతు

దుర్గి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :



అడిగొప్పల నాగార్జునసాగర్ కుడికాలువలో యువకుడు గల్లంతయ్యాడు. బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారిపాలెంకు చెందిన మిండా బాలు(20) తమ సమీప బంధువులతో కలసి అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దర్శనానికి వచ్చాడు. అమ్మవారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో ఆటోలో వెళ్తూ బాలు తండ్రి మిండా వెంకటేశ్వర్లు, కొనకాని శ్రీనివాసరావు, లోహిత్, బాలు అడిగొప్పల కుడికాలువలో స్నానం చేసేందుకు ఆటోలోని నుండి దిగారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలో నలుగురు కొట్టుకుపోతుండగా వినాయక నిమజ్జనం బంధుబస్తు కోసం సిబ్బందితో విధులు నిర్వహిస్తున్న దుర్గి ఎస్సై సుధీర్‌కుమార్ కాలువలో కొట్టుకుపోతున్న వారిని రక్షించే ప్రయత్నం చేశారు. సమీపంలో ఉన్న తాళ్ళతో వారిని కాపాడే ప్రయత్నం చేశారు. వారిలో వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, లోహిత్‌లను కాపాడగలిగారు. బాలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. ఎస్సై గజ ఈతగాళ్ళతో బాలుకోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఘనంగా గణనాథుని నవరాత్రి ఉత్సవాలు

**కారంపూడి, ప్రభాతవార్త:**



మండలంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కారంపూడిలోని ఆర్యవైశ్య సంఘం, కాపు సంఘం, టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితిని జరుపుకున్నారు. గ్రామాల్లో వాడవాడలా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పత్రితో స్వామిని అలంకరించి భజనలు చేశారు. బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్యా అంటూ పాటలు పాడారు. ఒప్పిచర్ల, నరమాలపాడు, చింతపల్లి, మిరియాల, పెద్దకొదమగుండ్ల, కాచవరం, ఇనుపరాజుపల్లె గ్రామాల్లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గణేష్‌ను వివిధ రూపాల్లో అలంకరణ చేశారు. ఆయా కమిటీల సభ్యులు మండపాల వద్ద భక్తులకు ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో పత్రి అమ్మకాలు జరిపారు. ప్రజలు భారీగా పత్రిని కొనుగోలు చేసి విఘ్నేశ్వరునికి పూజలు చేశారు.

## సీఎం సహాయనిధికి హైకోర్టు అడ్వకేట్ దంపతుల విరాళం

**కారంపూడి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:**



ఇటీవల కురిసిన వర్షాల ధాటికి నష్టపోయిన వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం సహాయనిధికి మాజీ పీపీ, హైకోర్టు అడ్వకేట్స్ దంపతులు సూదులగుంట శివరామకృష్ణ ప్రసాద్ - నాగేంద్రం దంపతులు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును స్వయంగా కలిసి హైకోర్టు న్యాయవాద దంపతులు తమ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో వరద బాధితుల సహాయార్థం అందించిన నగదు మరికొందరు న్యాయవాదుల్లో స్ఫూర్తిదాయకం అని ఆయన పేర్కొన్నట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ సందర్భంగా హైకోర్టులోని పలువురు న్యాయవాదులు వరద బాధితులకు సహాయం చేసినందుకుగాను న్యాయవాద దంపతులను అభినందించారు. సీఎంను కలిసిన వారిలో ఏపీ హైకోర్టు న్యాయవాదులు దొడ్డాల కోటేశ్వరరావు, మాగులూరి హరిబాబు, అడ్వకేట్స్, న్యాయవాదులు ఉన్నారు.

## గోడకూలి ఇరువురికి గాయాలు-రూ.లక్ష రూపాయలు ఆస్తినష్టం

**దుర్గి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**



గోడకూలి ఇరువురికి గాయాలైన సంఘటన ధర్మవరంలో చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం బోయపల్లి గ్రామానికి చెందిన 17మంది వ్యవసాయ కూలీలు కూలీ పనుల కోసం ధర్మవరానికి వచ్చి గ్రామానికి చెందిన కోకా శ్రీనివాసరావు రేకుల షెడ్‌లో ఉన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రేకులషెడ్ గోడ కూలింది. ఈ సంఘటనలో వినుకొండ మార్తమ్మ, కొమ్ము పవన్‌కళ్యాణ్‌కు గాయాలయ్యాయి. ఆ సమయంలో ముఠాలోని కూలీలు ఆరుబయట ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. 17మంది వంట సామాగ్రి, బట్టలు, మంచాలు మొత్తం గోడ శిధిలాల్లో పడిపోయి సుమారు లక్ష రూపాయల ఆస్తినష్టం జరిగింది. ఈ సంఘటన స్థలాన్ని పంచాయితీ కార్యదర్శి శివ ప్రసాద్ పరిశీలించి సంఘటనా విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళారు.

## ఇండియన్ ఆర్మీ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన గౌతమ్‌రెడ్డి

**మాచర్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:**



ఇండియన్ ఆర్మీ లడక్ నుంచి అండమాన్ నికోబార్ ఐస్లాండ్ వరకు నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ ఆదివారం మాచర్ల పట్టణానికి చేరుకుంది. పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో ఈ ర్యాలీపై సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి కారంపూడి మీదుగా వినుకొండ వెళ్లే ఈ సైకిల్‌ర్యాలీని టీడీపీ యువనేత, మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీను, పఠాన్ బాబుఖాన్, కూటమి నేతలు పాల్గొన్నారు.

## విజయవాడకు 150 మంది మెప్మా సిబ్బంది

**మాచర్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:**



వరద బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాచర్ల పట్టణం నుంచి మెప్మా సీఎం సుబ్బారావు ఆధ్వర్యాన 150 మంది మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు ఆదివారం విజయవాడకు వెళ్లారు. అక్కడ సహాయ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ బాధితులకు ధైర్యం చెప్పారు.

## నేడు మాచర్లలో మినీ జాబ్‌మేళా

**మాచర్ల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:**

పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యాన సోమవారం మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం తెలిపారు. రిలయన్స్, శ్రీ విజయ బయో ఫర్టిలైజర్స్, కృష్ణ ఫుడ్ ప్రొడక్ట్స్ కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొంటాయన్నారు. మరిన్ని వివరాలకు సెల్ ః 7842747682, 9492158153లను సంప్రదించాలన్నారు.

## వినాయక వెళ్లొస్తాం..

**రెంటచింతల, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**



గణనాథ నీకు మ్రొక్కుదున్ అంటూ భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. హిందువులకు వినాయక చవితి అనంతరం పండుగలు ఆరంభం కానున్న నేపథ్యంలో గ్రామాలు పాడిపశువులతో కలకలలాడుతూ పంటలతో తులతూగాలని స్వామిని కోరుకున్నారు. మండల వ్యాప్తంగా చిన్న చితక మండపాలను కలుపుకుంటే 72 దాకా ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. డీజే సౌండ్‌తో యువత స్టెప్పులు వేస్తే కేరింతలు కొడుతూ గులాంలు చల్లుకుంటూ బాణాసంచా మోతతో ఒకటే సందడి చేశారు. కంభంపాడు పెద కాలువకు కొంతమంది, సత్రశాలలోని కృష్ణానది వద్దకు చేరుకొని నిమజ్జన కార్యక్రమం ప్రారంభించారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు ఇక్కడ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ సీహెచ్ నాగార్జున వారి సిబ్బంది శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమయ్యారు.

## మాన్యువల్ స్కావెంజర్‌పై అభ్యంతరాలు తెలియజేయండి

**గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ వారి సూచనల మేర,గుంటూరు జిల్లాలో ఎక్కడైనా మాన్యువల్ స్కావెంజర్ మరియు ఇనా స్నిటరీ లెట్రీన్లు ఉన్నాయో లేదో అని నిర్ధారించుకొని తగు చర్యలు తీసుకొనుటకు జిల్లాలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు మరియు పంచాయతీ అధికారుల ద్వారా సంపూర్ణ సర్వేను ఆగస్టు 14నుంచి 25వరకు చేయించడం జరిగిందని గుంటూరు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమం సాధికార అధికారి మధుసూదనరావు తెలిపారు.ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈనెల 9నుంచి 15లోపు స్వయంగా కానీ అర్జీ రూపంలో కానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కానీ జిల్లా పరిషత్ కార్యాలయం వెనుక వైపున్న సంక్షేమ భవన్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం,సాధికార అధికారి కార్యాలయంలో కానీ కార్యాలయపు పనివేళలందు సంప్రదించగలరని మధుసూదన్‌రావు వెల్లడించారు.

## పల్నాడు డిసిసి అధ్యక్షునిగా అలెగ్జాండర్

**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



పల్నాడు జిల్లా డిసిసి అధ్యక్షునిగా జి.అలెగ్జాండర్ సుధాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల నియామకపత్రాలను ఆయనకు అందజేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తనకు మూడవ పర్యాయం డిసిసి అధ్యక్షునిగా అవకాశం కల్పించడం పట్ల ఆయన పార్టీ నాయకులు వై.ఎస్.షర్మిల, రాహుల్‌గాంధీ, మల్లికార్జున కార్గే, జేడి శీలం, కె.వి.పి.రామచంద్రరావు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి నాయకులు, కార్యకర్తలు తనకు ఇదే విధమైన సహకారాన్ని అందించాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ కోరారు.

## కోర్టు భవనాలలో ఎం.వి.రెడ్డి హాస్పటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



పట్టణంలోని కోర్టు భవనాలలో ఎం.వి.రెడ్డి కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. వివరాలను హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ సృజన తెలియజేశారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎన్.సత్యశ్రీ క్యాంప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కోర్టు సిబ్బందితో పాటు వివిధ స్థాయిలలో విధులు నిర్వహించే వారికి న్యాయమూర్తులు, న్యాయవాదులు, గుమస్తాలకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. వారికి పలు సూచనలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ సృజన తెలియజేశారు.

## విజయవంతమైన మెగా నేత్ర వైద్య శిబిరం

**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల నుండి వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. పెద్ద సంఖ్యలో వైద్య పరీక్షలకు రోగులు హాజరయ్యారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, వైస్ ఛైర్మన్ షేక్.మీరావలి, టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్, శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగినట్లు తెలియజేశారు. డాక్టర్ కోడెల రాజకీయాలు, కులాలకు అతీతంగా నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో ప్రతి కుటుంబంలో తాను ఒకరిగా ముందుండేవారని తెలిపారు. కోటప్పకొండ, స్వర్గపురి వంటి వాటితో పాటు స్టేడియం, షాదీఖానా, టౌన్‌హాల్, అవయవదానం, రోడ్ల విస్తరణ, మంచినీటి సదుపాయం వంటి వాటిలో గిన్నీస్ రికార్డు సాధించిన ఘనత ఆయనిది అన్నారు. ఆయన ఆశయసాధనే తమకు లక్ష్యమని డాక్టర్ కోడెల శివరామ్ తెలియజేశారు.

## కల్వారి టెంపుల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**పెదకాకాని,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



గతవారం రోజులుగా అల్పపీడన ప్రబావంతో విజయవాడలో ప్రజల తీవ్రంగా ఇబ్బంది పడుతున్న దృష్ట్యా వారికి 15రోజులు సరిపడా నిత్యవసర సరుకులు గతవారం రోజుల నుండి అందించడం జరుగుతుందని కల్వర్ టెంపుల్ నిర్వాహకులు బ్రదర్॥ డాక్టర్. సతీష్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని నంబూరు కల్వరిటెంపుల్ నుండి ఆదివారం వెయ్యి మందికి నిత్యవసర సరుకుల కిట్లను పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బ్రదర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ గతం కరోనా సమయంలో, అదేవిధంగా కర్నూలు వరద వచ్చినప్పుడు ఈవిధంగానే బాధితులకు సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విల్సన్,అనిల్,కల్వరిటెంపుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలిఫ్ పండ్‌కురూ.10లక్షలు విరాళం

### - సిబార్ దంత వైద్యకళశాల డీన్ కృష్ణప్రసాద్

**పెదకాకాని,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



గతవారంరోజులుగా అల్పపీడన ప్రభావంతో ఇబ్బంది పడుతున్న వరద బాధితులకు రూ.ఒక లక్షరూపాయలు విలువ చేయు వాటర్‌బాటిల్స్, బిస్కెట్,కిరాణా వస్తువులు, సహాయం అందజేసినట్లు తక్కెలపాడు సిబార్ దంత వైద్యకళాశాల డీన్ లింగంనేని కృష్ణ ప్రసాద్ తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.10లక్షలు చెక్కను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందజేశారు.అదేవిధంగా హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ వారికి రూ.50 వేలు విరాళం అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబార్ దంతవైద్యకళాశాల ప్రిన్సిపాల్.డా॥బి.వి.రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే అభివృద్ధి సాధ్యం

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**




సంపూర్ణ అక్షరాస్యత ద్వారానే అభివృద్ధి సాధ్యమని,సంపూర్ణ అక్షరాస్యతను సాధించుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేయాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా,శాఖా గ్రంధాలయంలో నిర్వహించిన అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నా మోహనరావు మాట్లాడుతూ అక్షరాస్యత సాధనలో ముందున్న అనేక దేశాలు అభివృద్ధి చెందాయని తెలిపారు.మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలైనా ఇంకా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేకపోవడం వలనే అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రంధాలయ నిర్వాహకులరాలు పి.సుభాషిణి,విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్,జి.రామస్వామి,డి.దాసు,బాలస్వామి,అంకమ్మ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా హయంలో డ్రైన్ల వ్యవస్థను సర్వనాశనం చేశారు

### - వాగును పరిశీలించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



వైకాపా ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో డ్రైన్ల వ్యవస్థను సర్వనాశనం చేశారని,ఆ దుష్ప్రరిణామాలే ఇప్పుడు రాష్ట్రం ఎదుర్కొనవలసి వస్తుందని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. ఆక్రమణలు, అవినీతికి తోడు జవాబుదారితనానికి సమాధి కట్టడంతోనే ఎక్కడికక్కడ గండ్లతో రైతులకు కడగండ్లు వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు తగ్గిన తరువాత వాగులు, డ్రైన్ల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేశాకే వారు చేసిన నష్టం ఎంతో చెప్పడానికి సాధ్యం అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ఆదివారం మండలంలోని దండమూడి వంతెన వద్ద కోతకు గురైన ఓగేరు వాగును పరిశీలించారు. భారీ వర్షాలు కారణంగా వచ్చిన వరద ఉదృతికి తమ పొలాలు కూడా కోతకు గురయ్యాయని ప్రత్తిపాటి వద్ద ఆప్రాంత రైతులు వాపోయారు. వైసిపి పాలనలో ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున ఓగేరు వాగును ఆక్రమించి పొలాలు సాగు చేసుకున్నారని, ఆక్రమణల కారణంగా వాగు కుంచించుకుపోయిందని తెలిపారు. వాగులోపల పూడిక తొలగించి ప్రవాహానికి అడ్డులేకుండా కంప చెట్లు తొలగించి రెండువైపులా కరకట్టలు పటిష్టంగా ఏర్పాటు చేయిస్తానని ప్రత్తిపాటి తెలిపారు. విజయవాడను ముంచడానికి బుడమేరు ప్రధాన కారణమైతే చిలకలూరిపేటలో ఓగేరు వాగుకింద ఉన్న రైతుల భూములు వైసిపి నాయకులు ఆక్రమణల వల్ల కోతకు గురయ్యాయని అన్నారు. వరద సహాయచర్యలకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేని పరిస్థితులలో కేంద్రం పెద్ద మనస్సుతో సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం నిధులు కేటాయిస్తే తప్ప ఈ సంక్షోభంనుంచి బైటపడలేమని అన్నారు. ఓగేరు వాగు, కుప్పగంజి వాగుల ఆధునీకరణ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి మెరుగుపరుస్తానని ప్రత్తిపాటి వివరించారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గడ్డంపాల్ విజయకుమార్

**చిలకలూరిపేట,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



పిసిసి ప్రధాన కార్యదర్శిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు, సామాజిక కార్యకర్త గడ్డంపాల్ విజయ్‌కుమార్‌ను నియమిస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేసినట్లు విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్ర నాయకులు సోనియాగాంధి, రాహుల్‌గాంధి, ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు

**బాపట్ల, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ జర్నలిస్ట్‌ల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మిడియా సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు 5అడుగుల మట్టి వినాయకుడిని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.జర్నలిస్ట్‌లంతా ఐక్యంగా ద్వితియ సంవత్సరం ఈ పండుగను జరుపుకుంటున్నామని అన్నారు.కార్యక్రమంలో బంద్రెడ్డి గోపి,బండి శ్రీనివాసరావు,వేజండ్ల శ్రీనివాసరావు,విన్నకోట శ్రీనివాసరావు,బత్తుల యజ్ఞ సురేష్,జోగి సువర్ణ రాజు,రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గణపతి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సాయిబాబు

**యడ్లపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



: మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలో గణపతి నవరాత్రులలో భాగంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద మండల టీడీపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, దీనికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపి అధ్యక్షుడు ఇ అంజనేయులు, డి సూర్యనారాయణ, జి శ్రీనివాసరావు, మాజీ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూజలు అందుకుంటున్న గణనాధులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త**



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గణపతి నవరాత్రులను ఘనంగా శనివారం ప్రారంభించారు. రోజువారీ పూజలను గణనాధులు అందుకుంటున్నారు. భక్తులు తమకు తోచిన విధంగా వివిధ రకాల ప్రసాదములను సమర్పించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాటర్ ప్రూఫ్ మ ండపాలను ఏర్పాటుచేసి వాటిల్లో వివిధ రకాల రంగులతో మరియు విద్యుత్ దీపాలతో అకర్షణీయంగా వాటినితీర్చిదిద్దారు. ఉదయం సాయంత్రం భక్తులువిచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ప్రతి గ్రామంలోను భారీగా చలువ పందిర్లు వేసి గణనాధులకు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శాంత్రి భద్రతలకు విఘాతం కలుగ కుండా ముందస్తుగా పోలీసులు ప్రతి విగ్రహం వద్ద సీసీ కెమారాల ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు కమిటీ వారిని సమన్వయంతో కెమేరాలును ఏర్పాటుచేస్తున్నామని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్సై వి భాలకృష్ణ తెలిపారు.

## శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపిన మర్రి

**యడ్లపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామానికి చెందిన బశల శ్రీనివాసరావు అదివారం మృతి చెందటం జరిగింది. విషయం తెల్సుకున్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చెంఘీస్కాన్‌పేట గ్రామానికి చేరుకొని శ్రీనివాసరావు పార్ధీవ దేహానికి నివాళులు అర్పించారు. అయన మృతికి సంబంధించి కుటుంబ సభ్యులను అడిగి తెల్సుకున్నారు. కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. అయనతోపాటు చాట్రాజు పల్లి శ్రీనివాసరావు, బశల శివరామకృష్ణ, కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, తిరువాయిపాటి శ్రీను, అదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిదేవుడితో పాటు వ్యక్తిత్వ వికాస గురువుకూడా వినాయకుడే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



సర్వ విఘ్నాధిపతి అయిన వినాయకుడు ఆదిదేవుడితో పాటు యువతరానికి మంచి వ్యక్తిత్వ వికాస గురువుకూడా అని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆయన ఆహార్యం నుంచి మహిమల వరకు ఒక్కొక్క అంశం ఒక్కొక్క ప్రత్యేకతను సంతరించుకున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులపట్ల గౌరవ మర్యాదలు ఎలా ఉండాలో చెప్పడం కాదు, శరీరబలం కన్నా బుద్ధిబలం గొప్పదని చాటిని అద్భుత మూర్తి విఘ్నేశ్వరుడని అన్నారు. నాదెండ్ల మండల కేంద్రంలో నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. వేదపండితులు ప్రత్తిపాటికి వేదాశ్వీరచనాలు, తీర్ధప్రసాదాలు అందచేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు ప్రసాద వితరణను ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వినాయకుడి దర్శనం ఆనందదాయకం, ఆయనలోని ప్రతి పార్శం ఒక వ్యక్తిత్వ వికాస పుస్తకం అని అన్నారు. మంచి సంతానంగా, మంచి విద్యార్ధిగా, మంచి నాయకుడిగా మంచి మనిషిగా ఉన్నతంగా ఎదగాలని ప్రతి ఒక్కరూ అవన్నీ తప్పకుండా తెలుసుకోవాలని ప్రత్తిపాటి వివరించారు.

## రూ30 లక్షలు వెచ్చించి 101 విఘ్నేశ్వరుని విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీచేసిన టిడిపి నాయకుడు సింగ్ అజిత్‌కుమార్

**చిలకలూరిపేట,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



వినాయకచవితి సందర్భంగా పట్టణంలో, గ్రామాలలో ప్రజలు చవితి మండపాలలో ప్రతిష్టించే విఘ్నేశ్వరుడి విగ్రహాలను టిడిపి నాయకుడు సింగ్ అజిత్‌కుమార్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో వినాయకచవితి సందర్బంగా లక్షలు విలువచేసే 101 విఘ్నేశ్వరుడి విగ్రహాలను ఉచితంగా పంపిణీచేశారు. ఒక్కొక్క విగ్రహం రూ 30వేలు వంతున మొత్తం 101 విగ్రహాలు రూ 30 లక్షలతో ప్రజలకు పండుగ సందర్భంగా అందచేసినట్లు వివరించారు. హిందు సాంప్రదాయాలలో ముఖ్యమైన పండుగ, తెలుగువారికి ఆనందకరమైన పండుగ, యువకులకు, పిల్లలకు ఆహ్లాదకరమైన పండుగ వినాయకచవితి అని అజిత్‌కుమార్ తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా తాము తలపెట్టిన పనులు విఘ్నాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగాలని ఆ విఘ్నేశ్వరుడిని భక్తితో వేడుకునే పండుగ వినాయకచవితి. దీనిని దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం కూడా విఘ్నేశ్వరుడి విగ్రహాలు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా వివిధ ఆకృతులలో ఉన్న విగ్రహాలను కొనుగోలు చేసి పట్టణ, గ్రామాల ప్రజలకు, కమిటిలకు ఉచితంగా అందచేశామని అజిత్‌కుమార్ తెలిపారు. వేలాది రూపాయిలు పెట్టి ప్రజలు ఈ విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారని వారిపై భారం పడకుండా తన వంతుగా గ్రామాల ప్రజలకు, పట్టణంలోని వారికి విఘ్నేశ్వరుని విగ్రహాలను తాను కొనుగోలు చేసి ఉచితంగా అందచేశామని అజిత్‌కుమార్ వివరించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ప్రత్తిపాటితో పాటు నరసరావుపేట శాసనసభ్యుడు చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యుక్తి సొసైటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**కొల్లూరు,సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని తిప్పలకట్ట గ్రామంలో వరద బాధితులకు ఒంగోలుకు చెందిన యుక్తి సొసైటీ వారు 20కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పలకట్ట గ్రామ మాజీ సర్పంచ్ పల్లికొండ యాకోబు, యుక్తిస్ సొసైటీ సె క్రటరీ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి యుక్తి సొసైటీ ద్వారా హెచ్ఐవితో జీవిస్తున్న చిన్న పిల్లలకు ప్రతినెలా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని, అలాగే ప్రకృతి ఇబ్బందులు వచ్చినప్పుడు కూడా సొసైటీ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలియజేశారు. 15వేలు విలువ చేసిన 20కుటుంబాలకు 20కిట్లను పంపిణీ చేశారు. ఉల్లిపాయలు, కందిపప్పు, గోధుమ పండి, ఆయిల్ ప్యాకెట్, గోధుమ రవ్వ, బొంబాయి రవ్వ, చింతపండు, పంచదార ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పలకట్ట 20కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెనాలిలో ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ

**తెనాలి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త) :**



వరద ముంపు కారణంగా తీవ్రంగా నష్టపోయిన గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఇటీవల ప్రకటించిన ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈనెల 9న నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ నాయకులు మీడియాకు తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోటకూర వెంకట రమణరావు మాట్లాడుతూ వరద కారణంగా తీవ్రంగా నష్టపోయిన గ్రామ పంచాయితీలకు ఉప ముఖ్యమంత్రి ప్రకటించిన ఆర్థిక సహాయం పంపిణీలో భాగంగా జిల్లాలోని ఆరు మండలాల పరిధిలో 25గ్రామ పంచాయితీలకు లక్ష ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర పార్టీ నాయకులు బండారు రవికాంత్ మాట్లాడుతూ రూ.4కోట్లు 400పంచాయితీలకు పంపిణీ చేపట్టనున్న క్రమంలో తెనాలి, బాపట్ల, రేపల్లె, కొల్లూరు, తదితర ఆరు మండలాల్లో 25 గ్రామ పంచాయితీల ప్రతినిధులు పాల్గొని ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందుకోనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ప్రజాప్రతినిదులు, అధికారులు హాజరవుతారని, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, కౌన్సిలర్లు జైపాల్, దాసరి వసంతరావు, ఎంపిటిసిలు అమ్మిశెట్టి హరికృష్ణ, పసుపులేటి వెంకట నరసమ్మ, తిన్నలూరి విజయలక్ష్మీ, పార్టీ నాయకులు జాకీర్ హుస్సేన్, వల్లెం మురళి, శిల్పాల శ్రీను, నన్నపనేని రాంబాబు, బెల్లపు యశ్వంత్, జిడుగు తులసి, కొల్లిపర సత్యనారాయణ, రజనీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



నరసరావుపేట నియోజకవర్గంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను, బ్రిడ్జిలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పరిశీలించారు. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రొంపిచర్ల మండలంలోని విప్పర్లపల్లి, మునమాక గ్రామాల మధ్య ప్రవహిస్తున్న ఓగేరు వాగు గురించి అడిగి తెలుసుకున్నారు. తెగిపోయిన బ్రిడ్జిని, భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డును ఈ సందర్భంగా పరిశీలించారు. అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. భారీ వర్షాలకు తాత్కాలిక రోడ్డు కోతకు గురి కావడంతో ప్రయాణికులు, గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. వేగంగా బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి అంచనాలు తయారు చేసి పనులు చేపట్టాలన్నారు. గత ఐదేళ్లలో ఓగేరు వాగుకు సంబంధించి ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ప్రస్తుత పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు పులుకూరి జగ్గయ్య, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**తెనాలి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త) :**



తెనాలి నియోజకవర్గ పరిధిలో గణపతి నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నేపధ్యంలో ఆయా ఉత్సవ కమిటీలు వరుసుగా ఐదు రోజులు, మూడు రోజులు ఉత్సవాలు నిర్వహించి గణపతి నిమజ్జన కార్యక్రమానికి తగు ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో విగ్రహాలను సంగంజాగర్లమూడి వద్ద కొమ్మమూరి కాలువలో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో పోలీసుశాఖ పరంగా విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతంలో శాఖాపరంగా తీసుకునే చర్యలను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. రూరల్ సిఐ బి.శ్రీనివాసరావు నిమజ్జనం చేసే ప్రదేశంలో తీసుకుంటున్న జాగ్రత్తలను వివరించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఆయా ఉత్సవ కమిటీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే సూచనలు చేయడం జరిగిందని, ఊరేగింపుగా వచ్చే విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో ఎటువంటి తోపులాటలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - మెడకల్ క్యాంప్‌లో ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



వ్యాధుల పట్ల వరద ప్రాంతాల్లోని నివాసితులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు. గత ఐదు రోజుల నుండి వరద నీటిలో ఉండిపోయిన ప్రజలకు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను ఆయన పరిశీలించి అక్కడి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జ్వరం, జలుబు, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు వంటి సాధారణ వ్యాధులతో ఉండేవారితో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అన్ని రకాల మందులు అత్యవసర సమయాలలో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు ఆయన సూచించారు. అదే విధంగా ప్రతి ఇంటికి మెడికల్ కిట్‌ను అందిస్తున్నామని, శానిటేషన్ పనులు మరింత వేగంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## జగన్ రాష్ట్రానికి పట్టిన పెద్ద విపత్తు-ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన పెను విపత్తు మాజీ సీఎం జగన్‌రెడ్డి అని, బుడమేరు వాగు విధ్వంసం వైకాపా హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఆదుకోవాల్సింది పోయి జగన్ నీచరాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. అబద్దాల పునాదులపై పుట్టిన వైకాపాను అవే అబద్దాలతో కాపాడుకోవాలని జగన్ ఆరాటపడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు వరదనష్టం నుంచి ప్రజలను ఎలా కాపాడుకోవాలని అనునిత్యం ఆలోచిస్తుంటే జగన్ ఎలా నాశనం చేయాలని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. కోర్టు కేసులు కారణంగా విదేశాలకు వెళ్ళే వీలులేక విజయవాడకు వచ్చి ప్రభుత్వంపై బురద రాజకీయాలు చేయడం సిగ్గు చేటన్నారు. జగన్ ఐదేళ్ళ దోపిడి పాలన వల్లే బుడమేరువాగుకు గండ్లు పడి విజయవాడకు ఈ దుస్థితి వచ్చిందని నిప్పులు చెరిగారు. ఇసుక కోసం వాగులు, వంకలు, నదులను వైకాపా నాయకులు విచ్చలవిడిగా దోపిడి చేయడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి సాయం చేయకుండా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేయడం జగన్ రాక్షసత్వానికి నిదర్శమని దుయ్యబట్టారు.

## ప్రజలకు ఫిల్టర్ చేసిన సురక్షితమైన త్రాగునీటిని అందించాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



చారిత్రాత్మక అమరావతిలో శాశ్వతంగా డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చేసి ప్రజలకు ఫిల్టర్ చేసిన సురక్షితమైన త్రాగునీటిని అందించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రవిబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం అమరావతి శాఖ మహాసభ కామ్రేడ్ తల్లం బ్రహ్మయ్య స్మారక భవన్‌లో యేసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీ అమరావతిలో ప్రజా సమస్యల మీద ఏ సమస్యల మీద పని చేసింది, వాటి యొక్క ఫలితాలు ఏమిటి, ప్రస్తుత ప్రజలు ఏ సమస్యలతో బాధపడుతున్నారు, ఆ సమస్యల మీద ఏ విధంగా పని చేయాలని చర్చించడం జరిగింది. ప్రపంచ పర్యాటకులు తరచుగా వచ్చేటువంటి ప్రపంచ ప్రఖ్యాత చారిత్రాత్మక అమరావతిలో సరైన డ్రైనేజీ సౌకర్యాలు లేక ప్రజలు మురుగు సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ సౌకర్యాన్ని చూస్తే ఊరి పేరు గొప్ప డ్రైనేజీ సౌకర్యం దిబ్బ అన్నట్టుగా ఉందన్నారు. గ్రామంలో తరచుగా విదేశీ పర్యాటకుల సందర్శనలు జరుగుతాయి కాబట్టి శాశ్వతంగా డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయటానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో శృంగారపాటి రాజకుమార్, ఎం.సుబ్రహ్మణ్యం, సి.హెచ్.మురహరి, ఎస్.కె.రఫీ, తుడుం కృష్ణ, ఎస్.డి. మోహిద్దీన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు నిత్యావసర సరుకుల తరలింపు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఆదివారం సత్తెనపల్లి పట్టణం నుండి విజయవాడ వరద బాధితులకు రొట్టెలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు, వాటర్ బాటిల్స్‌ను ఆదివారం వాహనం ద్వారా తరలించారు. అమ్మ చేయూత ఛారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎన్‌జిఒ సెంటర్ నుండి వాహనాన్ని మాజీ జెడ్పీటీసీ మర్రి వెంకట రామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. దాతల సహాయంతో విజయవాడకు అవసరమైన ఆహారాన్ని పంపిస్తున్నట్లు సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గార్లపాటి ప్రభాకర్, ఎంపిటిసి కళ్ళం వీరభాస్కరరెడ్డి, టి.వెంకట్రావు, ఆశీర్వాదం, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ 24 నందు స్మార్ట్ ఐసియు ప్రారంభం

**వినుకొండ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**



పట్టణంలోని నిమ్స్ 24 మల్టీస్పెషాలిటి ఆసుపత్రి నందు స్మార్ట్ ఐసియు ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం,డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి స్వాగతం పలికిన టిడిపి నాయకులు

**వినుకొండ,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



టెరిటోరియల్ ఆర్మి 75 ఏళ్ళ పూర్తి చేసుకున్న నేపధ్యంలో చేపట్టిన దేశవ్యాప్త సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సూచనల మేరకు తెదేపా నాయకులు పలు విద్యాసంస్థల డైరెక్టర్లు వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, మాజీ ఆర్మి, తెదేపా నాయకులు వెంకట్రావు, శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది, గీతాంజలి డైరెక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలో సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే జీ.వీ పాల్గొంటారని ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గణేష్ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**



మండలంలోని కోటప్పనగర్, గాంధీనగర్ గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు దంపతులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. గణేష్ మండపాల వద్ద స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

## నొప్పుల నివారణలో "ఫిజియోథెరపీ" కీలకపాత్ర

### - ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మల్లెల దిలీప్‌కుమార్

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :**



వైద్యరంగంలో చికిత్స అనంతరం రోగుల పూర్తి స్వస్థతలో ఫిజియోథెరపీ కి ప్రత్యేకస్థానం ఉందని ఈ విద్య అభ్యసించే విద్యార్థులు ప్రత్యేక శిక్షణ ద్వారా నైపుణ్యతలు సంపాదించుకోవాలని ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మల్లెల దిలీప్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టిసీ కాలనీలోని హారిక కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ లో "ప్రపంచ ఫిజియోథెరఫీ డే" ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కేక్‌ను కత్తిరించిన అనంతరం కళాశాల చైర్‌పర్సన్ మహీనా షేక్,ప్రిన్సిపాల్‌సుభాని షేక్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు పొందిన అనంతరం ఫిజియోథెరఫీ విద్యకు మంచి ఆదరణ విద్యార్థులకు అంకితభావం ఆసక్తి ద్వారా ఫిజియోథెరఫీ లో వస్తున్న కొత్త విషయాలను నేర్చుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ విద్యార్థులు వెన్నునొపి ్ప,మోకాళ్ళు,కండరాల నొప్పుల పై మాట్లాడారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.హరికృష్ణ,ఫిజియోథెరపీ అధ్యాపకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్,డాక్టర్ ఇమ్రాన్‌ఖాన్,డాక్టర్ దయాకర్,డాక్టర్ ఏడుకొండలు,డాక్టర్ మొయిజుద్దీన్,డాక్టర్ శిరీష,డాక్టర్ మృదుల,డాక్టర్ సైదాబీ,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఐఎంఏ గుంటూరు

### - 40వాటర్ ప్రెషర్ పంపులు అందించిన వైద్యులు


**గుంటూరు విద్య,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**




విజయవాడ వరద ప్రభావిత బాధితులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ అండగా నిలిచింది.మొన్నటికి మొన్న ముఖ్యమంత్రి సహాయ నిధికి దాదాపు రూ.13లక్షలు అందించారు.తాజాగా ఇళ్ళలో పేరుకుపోయిన బురద తొలగించేందుకు అవసరమైన 40వాటర్ ప్రెషర్ మెషీన్లను అగ్నిమాపక శాఖకు అందించి మేము సైతం అంటూ గుంటూరు వైద్యులు అండగా నిలిచారు.స్థానిక గుంటూరు మెడికల్ హాల్ నుంచి మెషిన్లను లారీల్లో విజయవాడ లోని అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయానికి తరలించారు.అక్కడ అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్‌కు స్వయంగా ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ సెక్రటరీ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి అందజేశారు.విలేఖరుల సమావేశంలో ఐఎంఏ ఏపి అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ విజయవాడకు ఊహించనంత వరద వచ్చిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ఇటీవల రాష్ట్రశాఖ నుంచి రూ.25లక్షల సాయం అందించామని,ప్రస్తుతం బాధితుల గృహాల్లో పేరుకుపోయిన బురద తొలగించేందుకు వాటర్ ప్రెషర్ మిషన్లను అందిస్తున్నామన్నారు.ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ సెక్రటరీ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అడిగిన వెంటనే తమవంతు సాయం అందించేందుకు వైద్యులు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటారన్నారు.చిన్న చిన్న సందుల్లో ఉన్న ఇళ్ళవద్దకు అగ్ని మాపక వాహనాలు వెళ్ళలేక పోతున్నాయన్నారు.దీంతో బురద తొలగింపు ఆలస్యం అవుతుందని మావంతుగా 40మెషిన్లు పలు హాస్పటల్స్ నుంచి సేకరించి విజయవాడ పంపిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కె.కృష్ణారెడ్డి,ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష,ఉపాధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాస్,డాక్టర్ వెలగా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాడవాడలా గణేష్ ఉత్సవాలు

**పొన్నూరు, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



మండల, పట్టణ పరిధిలో వినాయచవితి వేడుకలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. వివిధ కూడళ్ళల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామంలో జరిగిన వేడుకల్లో గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. గ్రామ సర్పంచి చుండూరు వీరయ్య భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చుండూరు పిచ్చయ్య, చుండూరు సాయిబాబు, చుండూరు రామకోటయ్య, ఏపూరి వీరబాబు, తరుణ్, సుధీర్, సుబ్రహ్మణ్యం, సురేష్, గోపికృష్ణ తదితరులున్నారు.

## వరద బాధితుల సేవలో సంగం డెయిరీ

**పొన్నూరు, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన అకాల, భారీ వర్షాలకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో సంగం డెయిరీ సేవలను అందించి ఉదారతను చాటుకుంది. డెయిరీ ఆధ్వర్యంలో బాధితులకు పాలు, మజ్జిగ, ఇతర పదార్థాలను పంపిణీ చేసింది. వరదల వల్ల పశువుల మేతకు బాగా ఇబ్బంది ఏర్పడినట్లు గుర్తించిన సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు రూ.13,35,450/-విలువ కలిగిన పశుదాణాను ఓలేరు బిఎంసి పరిధిలో భట్టిప్రోలు మండలంలో 11గ్రామాలలో 436మంది పాడి రైతులకు, రేపల్లె మండలంలో రెండు గ్రామాలలో 150మంది పాడి రైతులకు, కొల్లూరు మండలంలోని నాలుగు గ్రామాలలో 213మంది పాడి రైతులకు, చల్లపల్లి మండలంలో ఆముదార్లంక గ్రామంలో 39మంది పాడి రైతులకు, జంపని బిఎంసి పరిధిలో కొల్లూరు మండలంలోని 10గ్రామాలలో 371మంది పాడి రైతులకు, కొల్లిర మండలంలో పాత బొమ్మువారిపాఎలం గ్రామంలో 29మంది రైతులకు, ఉంగుటూరు బిఎంసి పరిధిలో తుళ్ళూరు మండలంలోని హరిశ్చంద్రాపురం గ్రామంలో 42మంది పాడి రైతులకు, అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, చావపాడు గ్రామాలలో 225మంది పాడి రైతులకు మొత్తం 58టన్నుల పశుదాణాను ఈ నెల 9,10తేదీలలో సంబంధిత పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఉచితంగా పశుదాణా పంపిణీ చేసేందుకు నిర్ణయించినట్లు సంగం డెయిరీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో సంగం సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు.

## వేలంలో లడ్డూ దక్కించుకున్న బొలిశెట్టి

### - ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్

**పొన్నూరు, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వినాయక చవితి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. రెండవ రోజు అయిన ఆదివారం నాడు స్వామివారికి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. తొలుత స్వామివారికి సమర్పించిన లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో పొన్నూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొలిశెట్టి రోశయ్య రూ.38వేలకు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ లడ్డును బొలిశెట్టికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాసరావు, పోకూరి అరవింద్, బూర్లె వెంకటేశ్వరరావు, కోట హేమసుందరగుప్తా, వక్కలగడ్డ మోహనరావు, కలపాటి కాంతారావు, గుర్రం రమేష్, కొమ్మూరి శ్రీనివాసరావు,సాధు పూర్ణకుమార్, గార్లపాటి మురళీ, ఆలపాటి నాగరాజు, కోట సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజారావు ఆశయాలు కొనసాగిద్దాం

### - ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రామారావు

**పొన్నూరు, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



కళా తపస్వి డాక్టర్ గరికపాటి రాజారావు ఆశయాలను కొనసాగిద్దామని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం రాజారావు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ సామాజిక అవసరాల నుండి కళ ఉద్భవిస్తుందని, ఆ అవసరాలు తీర్చలేని కళ మృతప్రాయమని, సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు కీ.శే.హిరేన్ ముఖర్జీ కళలపై చేసిన ఉపన్యాసం డాక్టర్ గరిపాటిని రాజారావును వెంటాడిందన్నారు. రాజారావు వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూనే కళల ద్వారా ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. తొలుత రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జంపని గోవిందరాజు, దేవరకొండ శ్రీనివాస్, గుంపుల చిట్టిబాబు, మురళీ, రాజబాబు, రాజేంద్ర, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధ జలాన్ని అందించండి- కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని మంచినీటి నిర్వహణ సిబ్బందికి మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. నిడుబ్రోలు వందెకరాల చెరువును, వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి సిబ్బంది పలు సూచనలు చేశారు. నీటిని శుద్ధి చేసి సరఫరా చేసే సిబ్బంది జాగ్రత్తలు పాటించాలన్నారు. పట్టణ ప్రజలు కూడా నీటిని కాచి చల్లార్చి తాగినట్లయితే అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. తొలుత డీవిసి కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. తుంగభద్ర డ్రెయిన్ నుంచి వస్తున్న నీటిని ఎప్పటికప్పుడు ఆయిల్ ఇంజన్ల ద్వారా బయటకు పంపుతున్నారు. తుంగభద్ర డ్రెయిన్ నుంచి వరద డీవిసి కాలనీలోకి వచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో కమిషనర్ డీవిసి కాలనీలో పర్యటించి పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. మురుగు ఉన్న దగ్గర బ్లీచింగ్, సున్నం పిచికారి చేయాలన్నారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను ఉపయోగించాలన్నారు. కమిషనర్ వెంట ఎఈ రాజేష్, సిబ్బంది తదితరులున్నారు.

## ప్రతి బాధితుడికి అండగా ఉంటాం: పెమ్మసాని సతీమణి డాక్టర్ శ్రీ రత్న

**కొల్లిపర, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



ఇటీవల కురిసిన భారీ అకాల వర్షాలకు నష్టపోయిన ప్రతి బాధితుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు పెమ్మసాని ఫౌండేషన్ సేవలను కూడా అందిస్తామని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మెసాని సతీమణి డాక్టర్ శ్రీరత్న భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని అన్నవరపు లంక, కొత్తూరు లంక, బొమ్మువానిపాలెం, మునగపల్లి లంక తదితర గ్రామాల్లో ఆదివారం ఆమె పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరద రావడంతో పెద్ద ఎత్తున రైతులు పొలాలను నష్టపోవడంతో ఇండ్లలోకి కూడా నీరు వచ్చి అనేక సామాన్లు కూడా కోల్పోయినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సన్నివేశాలను విన్న తాను మనసు కలత చెంది బాధితులకు బాసటగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే పంట నష్టం అంచనాలను తయారు చేయమని చెప్పిందన్నారు. వరద బాధితులను ఆదుకొనేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్పందించిన ప్రతి సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిద్ధార్థ, ఎండిఓ విజయలక్ష్మి, నాయకులు భీమవరపు చినకోటిరెడ్డి, వంగా సాంబిరెడ్డి, సర్పంచి కొల్లి రజనీ, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, ఆలపాటి వెంకటేశ్వరరావు, తాతా ఆంజనేయులు, తోడేటి రవి, పందిపాటి నల్లయ్య, కౌసల్య, శివన్నారాయణ తదితరులున్నారు.

## కాలువలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**బొల్లాపల్లి,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**

మండలంలోని సంగంబ్రిడ్జి తండా వద్ద సాగర్ కుడికాలువలో శుక్రవారం రాత్రి గల్లంతైన రామావత్ రవినాయక్ అనే యువకుడి మృతదేహం ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం సిద్ధన్నపాలెం వద్ద కాలువ లాకుల వద్ద లభ్యమైంది. వినుకొండ నుంచి స్వగ్రామానికి బైక్‌పై వస్తున్న రవినాయక్‌ను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కాలువలోకి తోసినట్లు కుటుంబసభ్యలు బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు.

## ఐకానిక్ టీచర్ అవార్డుకు నోముల కోటేశ్వరరావు ఎన్నిక

**పెదకూరపాడు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

ఉత్తమ విద్యా బోధనతో అత్యుత్తమ భావితరాన్ని రూపు దిద్దే ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఇచ్చే ఇండియన్ ఐకానిక్ టీచర్ అవార్డుకు పెదకూరపాడు విజయ విద్యా విహార్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నోముల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.

## ప్రజల సమస్యలు వింటున్న కమీషనర్ ధ్యానచంద్ర

### - 361 మెషిన్లతో ఏడువేలకు పైగా పారిశుద్ధ కార్మికులతో పారిశుద్ధ్య నిర్వహణ : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 8,ప్రభాతవార్త**



పారిశుద్ధ్య నిర్వహణలో సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో,రాష్ట్ర పురపాలక సంస్థల సహకారంతో విజయవాడ నగరపాలక సంస్థ అహర్నిశలు పనిచేస్తోందని,7వేలకు పైగా పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటోందని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఆయన వరద ప్రభావిత ప్రాంతమైన అజిత్‌సింగ్‌నగర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించగా ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికావద్దని కార్పొరేషన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో ఉన్న 64 డివిజన్‌లలోని 32 డివిజన్లలో వరద ప్రభావిత ప్రాంతాలున్నాయని, 149 వరద ప్రభావిత సచివాలయాల్లో ఇప్పటి వరకు 135 సచివాలయాలలో పారిశుద్ధ్య నిర్వహణ శరవేగంగా జరుగుతోందని,మిగిలి ఉన్న 14 సచివాలయాల్లో వరద నీరు ఇంకా తగ్గు ముఖం చూపకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ ఏయలేకపోతున్నారని,అయినప్పటికీ డ్రోన్ల సహాయంతో హైపోక్లోరైడ్,ఎంఎల్ ఆయల్స్ స్ప్రే చేసి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూసుకుంటున్నారన్నారు. 135 సచివాలయల్లోని 31 సచివాలయాల పరిధిలో 100 శాతం పారిశుద్ధ్య నిర్వహణ జరిగిందని, అందుకవరసమైన 361 మెషిన్లతో పారిశుద్ధ్య నిర్వహణ చేస్తూ నిత్యం 110 ఫైర్ పంపుల సహకారంతో వరద ప్రభావితమైన ప్రాంతాల ప్రజల ఇల్లు,షాపులను శుభ్రపరుస్తున్నారని, ఇప్పటి వరకు దాదాపు 12,500 ఇళ్ళును శుభ్రపర్చారని, నీళ్ళు నిండిపోయి ఉన్న ప్రదేశాల్లో పై డిపార్ట్‌మెంట్ వారి 12,ఇంజనీరింగ్ పబ్లిక్ హెల్త్ వారి 166 పంపుసెట్ల ద్వారా వరద నీటిని బయటకు తీస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న 458 కిలోమీటర్ల రోడ్లలో 292 కిలోమీటర్ల రోడ్ల పారిశుద్ధ్య నిర్వహణ జరిగిందని, దాదాపు 1500 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు తొలగించారని, ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు 56 మెట్రిక్ టన్నుల బ్లీచింగ్ ఫౌడర్‌లను వరద ప్రభావిత ప్రాంతాల్లో నిత్యం వేస్తూ పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా పకడ్బందీగా జరగుతుందన్నారు. 534 కి.మీల డ్రైన్‌లలో 277 కిలోమీటర్ల డ్రైన్ల పూడికలు తీసివేశారని నిత్యం ఫాగింగ్ చేస్తూ ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేస్తూ దోమల ఉత్పత్తికి కారణం కాకుండా ఎక్కడికక్కడ దోమలు నియంత్రించే దిశగా కార్పొరేషన్ నిత్యం శ్రమిస్తుందన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు ఆధునాతన టెక్నాలజీ ఉపయోగించి డ్రోన్ల సహాయంతో హైపోక్లోరైడ్‌ను స్ప్రే చేస్తూ ప్రజలు మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా లాంటి విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు విజయవాడతో పాటు ఇతర నగరపాలక సంస్థల నుండి వచ్చిన 7వేలకు పైగా పారిశుద్ధ్య కార్మికుల సహకారంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటోందన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలైన 32 డివిజన్లకు 32 మంది మున్సిపల్ కమీషనర్లతో ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ,ప్రజల సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజల సమస్యలను తీర్చే దిశగా నగరపాలక సంస్థ పనిచేస్తుందన్నారు.

## నేడు జి కొండూరులో పారిశుధ్య పనులకు డిసిఎం పవన్ చెక్కుల పంపిణీ

**ఎ కొండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్‌జిల్లా మైలవరం నియోజయవర్గంలోని జి.కొండూరు మండలంలో ఈ నెల 9న సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వరద ప్రభావిత గ్రామ పంచాయతీలకు పారిశుధ్య పనులకోసం ఎపి స్టేట్ డిప్యూటీ సిఎం జనసేన అధ్యక్షుడు పవర్‌స్టార్, కొణిదెల పవన్‌కళ్యాణ్ మంజూరు చేసిన స్వంత నిధులు రూ.1లక్ష చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తిరువూరు నియోజకవర్గ జెఎస్‌పి సమన్వయకర్త ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మనుబోలు శ్రీనివాసరావు ఆదివారం మీడియా తెలిపారు. తిరువూరు నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు నాలుగు మండలాల అధ్యక్షులు మండల కార్యవర్గ సభ్యులు టౌన్ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు వీర మహిళలు పాల్గొనాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు ఆత్మీయ ఆహ్వానం పలికినట్లు మనుబోలు శ్రీనివాసరావు తెలిపారు.

## బాబా అతావుల్లా షరీఫ్ దర్బార్ నుండి వరద బాధితులకు ఆహారం పంపిణీ

**ఎ కొండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**



ప్రజలు (తుఫాన్ వరద బాధితులు) విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడం మానవ నైజమని అదే భగవంతుడిని సంతోషపరిచే చర్య అని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్ పీఠాధిపతి అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా బాబా హజరత్ ముహ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా ఆధ్యాత్మిక వారసుడు, పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా అన్నారు. అతావుల్లా దర్బార్ విజయవాడ వరద బాధితులకు టాటా ఏస్‌ల్లో ఆహారం పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి తుఫాన్‌లు, భూకంపాల లాంటి విపత్కర పరిస్థితుల నుండి భగవంతుడు కాపాడాలని ఖాజా మొహియుద్దీన్ విజయనగరం హజరత్ ఖాదర్‌వలీ బాబా దర్గా ముతవల్లి పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీల్ బాబు ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, దైవజ్ఞ ఎండి జాఫర్ షరీఫ్ బొగ్దాది, తాజ్ ఖాదర్ బాబు, బషీర్ ఫైరోజ్, సత్యంరెడ్డి యాసీన్, షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

## స్కోడా నుండి సరికొత్త స్లావియా మోంటే కార్లో

**విజయవాడ, సెప్టెంబర్ 8, ప్రభాత'వార్త' :**

భారతదేశంలో తమ సరికొత్త స్లావియా మోంటే కార్లో ను ఆవిష్కరించినట్లు స్కోడా ఆటో ఇండియా డైరెక్టర్ పీట్రజన్బా ప్రకటించారు. స్పోర్ట్స్ థీమ్‌ను మరింత ముందుకు తీసుకెళ్ళి కంపెనీ కుషాక్ మరియు స్లావియా లైనప్‌లో సరికొత్త స్పోర్టైన్ శ్రేణిని పరిచయం చేసిందన్నారు. ఈ కార్లకోసం పాత్ బ్రేకింగ్ ఆఫర్‌లు అందిస్తున్నామన్నారు. స్కోడా కుటుంబాన్ని గణనీయంగా పెంచడం కోసం సిద్ధమన్నారు.

## వరదబాధితులకు కోకాకోలా సహాయం

**విజయవాడ, సెప్టెంబర్ 8, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల్లో సంభవించిన వినాశకరమైన వరదల్లో ఇబ్బందులు పడుతున్న బాధితులకు సహాయం అందిస్తున్నట్లు కోకాకోలా బేవరేజెస (హెచ్‌సిసిబి) ప్రతినిథులు ప్రకటించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి తాగునీటినందించడానికి తాము పనిచేశామన్నారు. వెయ్యి మిల్లీలీటర్ల వాటర్‌బాటిల్స్ 60వేలు ఏపి డిజాస్టర్ రెస్పాన్స్, అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్లకు అందించామన్నారు.

## ఓజోన్‌కు అనుకూలంగా ఢిల్లీ హైకోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ, సెప్టెంబర్ 8, ప్రభాత'వార్త' :**

ప్రముఖ ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ ఫిట్టింగ్‌లు, సెక్యూరిటీ సొల్యూషన్స్ సంస్థ ఓజోన్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుకూలంగా ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. తమ ట్రేడ్‌మార్క్ డిజైన్, కాపీరైట్ ఉల్లంఘనలను కోర్టుకు నివేదించగా కంపెనీ అనుమతి లేకుంఆ ట్రేడ్‌మార్క్ ఓజోన్, సంబంధిత మెటీరియల్స్‌ను ఉపయోగించరాదని కోర్టు స్పష్టం చేసింది. మరో కేసులో హార్డ్‌వేర్ ఉత్పత్తులకోసం ట్రేడ్‌మార్క్ ప్లస్ ఓజోన్ వినియోగించడాన్ని నిషేదిస్తూ హైదరాబాద్‌లోని ఒక సంస్థపై ఢిల్లీ హైకోర్టు శాశ్వత నిషేధాన్ని విధించిందన్నారు.

## టికేర్‌తో కస్టమర్లకు పలు రకాల మద్దతు

**గుంటూరు, సెప్టెంబర్ 8, ప్రభాత'వార్త' :**

తమ కస్టమర్లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి టికేర్ టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) పరిచయం చేస్తున్నట్లు సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. టికేర్ ఒకే బ్రాండ్ కింద విలువ ఆధారిత ప్రతిపాదనతో అనేక రకాల మద్దతులను అనుసంధానిస్తుందన్నారు. కస్టమర్ సెంట్రిక్ విధానంతో నడిచే టికేర్, కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక సంబంధాలను పెంచడానికి కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుందన్నారు. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్ సేల్స్, పున: కొనుగోళ్ల వరకు ప్రతి దానిని కవర్ చేస్తూ టికేర్ ఆఫర్లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుందన్నారు.

## 08 నల్లచెరువు గణేష్ యూత్ ఆధ్వర్యంలో

**గుంటూరుకల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**



స్థానిక నల్లచెరువు 0/8లో పాఠశాల విద్యార్థులు,గణేష్ యూత్ గా ఏర్పడి 5వ వినాయక చవిత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో గావించారు.కార్యక్రమంలో గడ్డం కిరణ్,సిహెచ్ రేవంత్, వేల్పూరి వినయ్, జి.పూర్ణ, షేక్ సమీర్, తిరుమలేష్, కె.శంకర్, ఎం.దేవేంద్ర, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోరైటప్ : బుడమేర వంతెన వరదను పరిశీలిస్తున్న కలెక్టర్,ఎస్పీ

### - పునరావాస కేంద్రాలను పరిశీలించిన జిల్లాకలెక్టర్

**పెనమలూరు సెప్టెంబరు8 ప్రభాతవార్త :**



పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలోని ఉప్పులూరు,మంతెన పునరావాస కేంద్రాలను ఆదివారం జిల్లాకలెక్టరు డీకే బాలాజీ,జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు పరిశీలించారు. ఉప్పులూరు గోడౌన్లలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అందుతున్న సదుపాయాలపై బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీతో కలసి స్వయంగా భోజనాన్ని వడ్డిస్తూ వారితో మమేకమయ్యారు.వైద్యశిబిరంలో అవసరమయిన వారికి అందిస్తున్న వైద్యసేవలపై వైద్యసిబ్బందిని మందులు స్టాకు ఉన్నాయా అని ఆరా తీసారు.మంతెనలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.తెన్నేరులోని గ్రామప్రజలు ఎవరూకూడా బుడమేరు వంతెనవైపు రాకపోకలు సాగించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాలని సంబంధిత అధికారులను సూచించారు.మణికంఠకు జరిగిన ఘోరఘటన మరెవరికి జరుగకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉందని అధికారయంత్రాంగాన్ని హెచ్చరించారు.రహదారికి అడ్డంగా ముళ్ళకంచెలు,ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో రాకపోకలను నిషేధించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో రెవిన్యూఅధికారులు,వైద్యసిబ్బంది,ఎమ్మార్వో,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేత జగన్‌ను కలిసిన చిట్టిబాబు

### - వైసీపీ రాష్ట్రకార్యదర్శిగా అన్నేచిట్టిబాబు

**పెనమలూరు సెప్టెంబరు8 ప్రభాతవార్త :**



కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం కానూరు గ్రామానికి చెందిన అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి(చిట్టిబాబు) వైసీపీ రాష్ట్రకార్యదర్శిగా నియమితులయ్యారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆయనకు నియామక ఉత్తర్వులు అందించినట్లు పార్టీకేంద్ర కార్యాలయం ప్రకటించింది.పార్టీపట్ల అంకిత భావం, కేడర్‌ను ముందుకు నడిపించడంలో ఆయనకున్న చిత్తశుద్ధిని బట్టి నియామకం పట్ల ఆదివారం కార్యకర్తలు,శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు.

## వరద నష్టాన్ని జాతీయవిపత్తుగా ప్రకటించాలి

**పెనమలూరు/కంకిపాడు సెప్టెంబరు8 ప్రభాతవార్త :**



తుఫానువల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని జాతీయవిపత్తుగా ప్రకటించాలని మాలమహానాడు రాష్ట్రఉపాధ్యక్షుడు గోగులమూడిరాజు డిమాండ్ చేసారు. ఆదివారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌కు 5వేల కోట్లు నిథులు కేటాయించాలని, తెలంగాణాను కూడా ఆదుకోవాలని వరదలలో మృతిచెందిన కుటుంబానికి 25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,గాయపడిన వారికి 2లక్షల50వేలు చొప్పున అందించి నిరాశ్రయులకు అండగా నిలవాలని కోరారు.

## నిమజ్జనం సాయంత్రం 6గంటల లోపు ముగించాలి

**ఎ కొండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

వినాయక చవితి ఊరేగింపు కార్యక్రమాల్లో భాగంగా వినాయక విగ్రహం ఊరేగింపు ఉదయం నుండి సాయంత్రం 6 గంటల లోపు నిమజ్జన కార్యక్రమం ముగింపు నిర్వహించాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు సర్కిల్ పరిధిలోని ఎ కొండూరు ఎస్సై చల్లా కృష్ణ విగ్రహ కమిటీ నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. చీకట్లో నిమజ్జనం చేసేటపుడు చెరువులు వాగులు నీటితో నిండుగా ఉన్నాయని ఇటువంటి సమయంలో నిమజ్జనంలో ప్రమాదాలు సంభవించి నీళ్ళల్లో గల్లంతయ్యే అవకాశాలున్నాయని, విగ్రహాన్ని నిమజ్జనం చేసేప సమయంలో వంతెనలపై కల్వర్టులపై తూములపై నుండి నిమజ్జనంపై జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఆంక్షలు విధించడం జరిగిందని ప్రజలు తమ వినతిని స్వీకరించాలని ఎస్సై చల్లా కృష్ణ కోరారు.

## రేపూడి వాగులపై వరద ఉధృతి వాగులను దాటవద్దు..

### - ఎస్సై చల్లా కృష్ణ వినతి

**ఎ కొండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**



ఎ కొండూరు మండలం కొత్త రేపూడి వద్ద ఉన్న రెండు వాగులు భారీ వర్షాలకు వరద ఉధృతి పెరిగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని ఎస్సై చల్లా రామకృష్ణ తెలిపారు. ఈ రహదారికి వెళ్లే ప్రజలు వాహన చోదకులు రైతులు వరద ఉధృతి తగ్గే వరకు ఈ వాగులపై వెళ్లకుండా వేరే మార్గంలో వెళ్లాలని ఎస్సై చల్లా కృష్ణా ప్రజలు రైతులను రైతు కూలీలను వాహన చోదకులను కోరారు.

## వరద బాధితుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### - రైతాంగ సమస్యలను గాలికొదిలేసిన గత ప్రభుత్వం
### - కాలువలు లేక పొలాల్లోనే నిలిచిన వరద నీరు
### - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

**పొన్నూరు, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



అల్ప పీడన ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు న్యాయం జరిగేవిధంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పొన్నూరు మండల పరిధిలోని జూపూడి, మన్నవ, దొప్పలపూడి గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను ఆయన సందర్శించారు. గత వైకాపా ఐదేళ్ళ పాలనలో సాగునీటి కాలువలను సక్రమంగా నిర్వహించకపోవడం వల్లే నేడు ఇలాంటి దుస్థితి ఏర్పడిందన్నారు. పంట పొలాలకు ప్రధానమైనటువంటి మురుగునీరు, పంటనీరుపారు కాలువలకు మరమ్మత్తులు చేయకుండా వదిలేయడం వల్లే పంట పొలాలన్నీ నీట మునిగాయన్నారు. అల్పపీడన ప్రభావం తగ్గిపోయి రోజులు గడుస్తున్న ప్పటికీ మునిగిపోయిన పంట పొలాల్లో నీటి ప్రవాహం నేటికీ తగ్గలేదన్నారు. పంట పొలాలన్ని జల సంద్రంగా మారాయన్నారు. రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, సొపాటి వెంకట్రావు, మండవ గౌతమ్, కంచర్ల రత్నమోహన్, కల్లూరి కోటేశ్వరరావు, వేజండ్ల సామ్రాజ్యం, బండ్లమూడి చింపిరయ్య, సజ్జా బ్రహ్మయ్య తదితరులున్నారు.

చేబ్రోలు మండలంలో.... ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మండల పరిధిలోని గొడవర్రు, శలపాడు గ్రామాల్లో పర్యటించి పంట నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాలే రైతులకు ఇబ్బంది కరంగా మారాయన్నారు. పంటపొలాలను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంట పొలాలను పరిశీలించేందుకు వెళ్ళిన నరేంద్రకుమార్ మధ్యలో వాగులో వెళ్ళాల్సి రావడంతో ట్రాక్టర్‌పై ఎక్కి పంట పొలాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ శ్రీనివాసశర్మ, చేబ్రోలు మండలా ధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి అనంతలక్ష్మీ నారాయణ, రైతులు, కార్యకర్తలు, ప్రజలున్నారు.

## వరద బాధితులకు దుస్తులు పంపిణీ చేసిన ఎంపీ ఎమ్మెల్యే

**పెదకాకాని,సెప్టెంబర్8,ప్రభాతవార్త:**

ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఏపీర్కిర్ వరదబాధితులకు సహాయ సహకారాలు అందిచడానికి ముందుకు వచ్చినందుకు అభినందనీయమని కేంద్ర సహాయక మంత్రి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పెదకాకాని సుందరయ్యకాలనీలో ఇండస్ టవర్స్ లిమొటెడ్ ఏపీ సర్కిల్ సీఈవో దిలిప్‌కుమార్ సహయ సహకారాలతో కేంద్రసహయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ జనసేన సమన్వయకర్త మార్కండేయబాబుల చేతుల మీదగా చీరలు, దుప్పట్లు పంపిణీచేశారు.



అల్పపీడన ప్రభావంతో అకాలవర్షాలకు ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం సహయ,సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, వీఆర్వోలు,మండల టిడిపి అధ్యక్షులు మురళీకృష్ణ,టిడిపి,జనసేన పార్టీల నాయకులు,సిపిఎం నాయకులు నన్నశివాజీ, ఇండస్ టవర్స్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మూడువేల మట్టి వినాయక ప్రతిమల కిట్ల ఉచిత పంపిణీ

**మంగళగిరి,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**




వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక మట్టి ప్రతిమ,వ్రతకల్ప పుస్తకం,సంచితో కూడిన 3వేల కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.శనివారం ఉదయం మిద్దె సెంటర్‌లో ఏర్పాటుచేసిన వినాయక మట్టి ప్రతిమల కిట్ల పంపిణీని టౌన్ ఎస్సై పి.మహేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు,రోటరీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ కో చైర్మన్ అనిల్ చక్రవర్తి ఇసునూరు,వివిధ పదవులు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ శ్రేణులు అందె మురళీమోహన్,వడ్లమూడి శ్రీనివాసరావు,కాపరౌతు సుందరయ్య,కౌతారపు వేణుగోపాల్, ప్రెగధ రాజశేఖర్,అందె రేవంత్ కుమార్,కందుకూరి రాజకుమార్, తుల్లిమిల్లి రామకృష్ణ,పారేపల్లి నిరంజన్ గుప్తా,కెవిఎస్ ప్రకాశరావు,రావెల శ్రీనివాసరావు,దోగిపర్తి శ్రీనివాసరావు,జొన్నాదుల భిక్షారావు తదితరులు పాల్గొన్నారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న టౌన్ ఎస్సై పి.మహేష్‌కుమార్ మాట్లాడుతూ అందరూ పండుగను ఎంత ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటారో అదేరీతిలో పర్యావరణాన్ని కాపాడుకుంటూ పండుగను జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో మంగళగిరి రోటరీ క్లబ్ ఉచితంగా వినాయక మట్టి ప్రతిమలను పంపిణీచేస్తున్నారని అభినందించారు.అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ రకరకాలైన రసాయనాలు,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి పదార్థాలతో చేసిన ప్రతిమలకు పూజార్హత ఉండదని పెద్దలు చెబుతుంటారని చెరువుల్లో తటాకాల్లో లభించే మట్టిని సేకరించి వాటితో తయారు చేసినటువంటి గణపతి ప్రతిమలకు పూజచేసే అర్హత ఉంటుందన్నారు.ఆయా విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి పర్యావరణ పరిరక్షణలో అందర్ని భాగస్వాములను చేయాలనే ఉద్దేశ్యంతో రోటరీ ఆధ్వర్యంలో 3వేల ఏకో ఫ్రెండ్లీ గణేష్ ప్రతిమలను పంపిణీ చేస్తున్నామన్నారు.

## బాధిత రైతాంగాన్ని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా కదలాలి

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త**

ఏకధారగా కురిసిన వానలు,మహోగ్రరూపం దాల్చి ఊళ్ళపై పడిన వాగులూ,వంకలూ ఉభయతెలగు రాష్ట్రాల్లోని సాగుదారుల ఆశల పంటలను సర్వనాశనం చేశాయని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ప్రభుత్వాధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం 5.67లక్షల ఎకరాల్లో చేలు చెరువులయ్యాయని సర్కారీ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలను పక్కాగా నమోదు చేస్తే తప్ప రైతాంగాన్ని కన్నీట ముంచిన విపత్తు తీవ్రత ఎంతటిదో పూర్తిగా వెలుగులోనికి రాదని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఆపత్కాలంలో రాష్ట్రప్రభుత్వాలకు తోడుగా ఉంటూ కేంద్రం ఇతోధికంగా ఆర్థికసాయం చేస్తేనే నీటి పొలాలను చూస్తూ గుండెలవిసేలా రోదిస్తున్న రైతుకుటుంబాలు కోలుకోగలవని పంటల భీమా అమలు లోపాలను సరిచేసి సాగుదారులకు ప్రభుత్వాలు వెన్నంటి నిలవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## పాఠశాలల్లోని కోడిగుడ్లు ఉడికించి సిద్దంగా ఉంచాలి

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :**

రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడేపల్లి,మంగళగిరి,దుగ్గిరాల,తుళ్ళూరు మండలాల మరియు గుంటూరు అర్బన్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే పాఠశాలకు వెళ్ళి వారి పాఠశాల్లో ఉన్న అన్ని గ్రుడ్లను కుక్‌తో ఉడికించి సిద్దంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ తెలిపారు.వరద బాధితులకు అత్యవసరంగా పంపిణీ చేయటానికి వెంటనే స్పందించాల్సిందిగా ఆయా మండలాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెల్లడించారు.

## సినీ సాహితీ రంగాల్లో భానుమతి జ్ఞాపకాలు చిరస్మరణీయం

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :**



చలనచిత్ర రంగంలో,సాహిత్యంలో తనదైన ముద్రవేసిన భానుమతీ రామకృష్ణ బహుముఖ ప్రజ్ఞాశాలి అని విలక్షణ వ్యక్తిత్వం ఆమె సొంతమని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో ప్రముఖ నటి.రచయిత్రి భానుమతి శతజయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ భానుమతి పథం మహోజ్వలమని,ఆమె ధైర్యసాహసాలు మహిళలందరికీ ఆదర్శమని తెలుగుసినీ,సాహితీరంగాల్లో భానుమతి చిరస్మరణీయమన్నారు.మేధావులఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ భానుమతి నటించిన సినిమాలు ఎప్పటికీ తెలుగువారికి గుర్తుండిపోతయన్నారు.గాయని,టీచర్ అనురాధ మాట్లాడుతూ కళారంగానికి ఆమె సేవలకు గాను 1966లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ,2001లో పద్మభూషణ్ అవార్డులు అందుకున్నారన్నారు.కార్యక్రమంలో భానుమతి నటించిన సినిమా పాటలను గాయనీ గాయకులు రమణ,రాజ్యలక్ష్మీ,అరుణ, రాజశేఖర్,మొగిలి,మల్లేశ్వరరావు లు ఆలాపించారు.

## విద్యా పారితోషిక ప్రధానోత్సవం

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :**



స్థానిక బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో 2024-25 సంవత్సరానికి గాను విద్యా పారితోషిక ప్రధానోత్సవం జరిగింది.కార్యక్రమానికి సమితి అధ్యక్షులు ఆర్.లక్ష్మీపతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానం పొందిన తర్వాత సమితి వారికి సహాయ సహకారలు అందిజేసిన ఇంకా ఎక్కువ మంది విద్యార్థులకు పారితోషకము అందజేయవచ్చన్నారు.సుమారు రూ.18లక్షలను 250మంది విద్యార్థిని,విద్యార్థులకు ఇంటర్,డిగ్రీ,సిఏ,పిజి,ఇంజనీరింగ్,మెడిసిన్ చదువుకొంటున్న విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి తుళ్ళూరు ప్రకాష్ పర్యవేక్షించారు.సమితి సభ్యులు జి.సంజీవరావు,విన్ద్ కిరణ్,ఎం.వెంకటకృష్ణ,మంగాదేవి,కోశాధికారి,కె.బాలకృష్ణ,సహాయ కార్యదర్శి,పి.శ్రీనాథ్,ఎం.కోదండ రామారావు,పి.మురళీ.కె.సీతారమేష్,ఎన్.పాండురంగారావు,ఆదిరాజు,శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## జిఎంసీ సిటీ ప్లానర్‌గా డి.రాంబాబు

**గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :**

గుంటూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ గా బదిలిపై వచ్చిన డి.రాంబాబు ఆదివారం నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడుని సంపత్‌నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.మేయర్ ఆయన్ను అభినందించి,గుంటూరు నగరాభివృద్ధికి రోడ్ల విస్తరణకు మరియు నగర సుందరీకరణకు కృషిచేయాలన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు

### - శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :**



ఆధునిక ప్రపంచంలో సమాజగతిని మార్చగల ఏకైక శక్తి ఉపాధ్యాయులదేనని అంకితభావంతో విద్యార్థులకు చదువుతోపాటు జీవిత గమనాన్ని నేర్పాలని శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరంచుకొని స్థానిక గోరంట్ల నెక్ట్స్ జెన్ ఇంటర్నేషనల్ పాఠశాల్లో "పాన్ ఇండియా ఐకానిక్ టీచర్స్ అవార్డ్సు 2024"వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఒక పెన్,పుస్తకం,ఒక ఉపాధ్యాయుడు ప్రపంచాన్ని మార్చగలిగే సత్తా ఉందన్న కలలను నిజం చేయాలని టీచర్లకు ఉద్భోదించారు.ఫెడరేషన్ వ్యవస్థాపకులు రామనాధం అనిల్‌కుమార్ మాట్లాడుతూ గత 8సంవత్సరాల క్రితం స్థాపించిన ఫెడరేషన్‌ద్వారా కరోనా సమయంలో వందలాది మంది ప్రవైటు ఉపాధ్యాయ,అధ్యాపకులకు దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందించి వారిలో ధైర్యాన్ని నింపామన్నారు.ప్రతి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల్లో అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను,అధ్యాపకులను గుర్తించి రాష్ట్రస్థాయి అవార్డులను ప్రధానం చేస్తున్నట్లు వివరించారు.కార్యక్రమంలో డాక్టర్ కన్నా మాస్టారు,ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు,ఇండో అమెరికన్ డాక్టర్ చాగంటి సుబ్బారావు,పాటిబండ్ల విష్ణువర్ధన్,ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

9-9Pg5.qxd:9-9Pg5.qxd 01/01/01 7:53 AM Page 1



# కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత పోరు



## సీఎం కుర్చీకోసం రేసులోకి పలువురు

**బెంగళూరు, సెప్టెంబరు 8:** స్థలం కేటాయింపు కేసులో గవర్నర్ అనుమతిని సవాల్‌చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. కాగా ఇదే అదునుగా భావించి కొందరు కాంగ్రెస్ నేతలు సీఎం కుర్జీపై ఆశపడుతున్నారు. సిద్దరామయ్య తర్వాత సీఎం అయ్యే సీనియారిటీ అవకాశంఎ వరికి ఎక్కువగా ఉందనే విషయంలో ఇద్దరు సీనియర్ మంత్రులు ఎంబి పాటిల్, శివానంద్‌పాటిల్‌మధ్య మాటల యుద్ధం జరిగినట్లుగా సమాచారం. ఇటీవలే మీడియాతో మాట్లాడుతూ ఎంబిపాటిల్ ముఖ్యమంత్రి కావడంలో సీనియారిటీ ప్రధానం కాదు. పార్టీలో నాకంటే సీనియర్లు ఉన్నారు. అయినా ఇపుడు ముఖ్యమంత్రిని మార్చే ప్రశ్నేలేదు. సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారు. ఇపుడు ఆవిషయాల గురించి మాట్లాడటం అప్రస్తుతం. తనకు సీఎం కావాలనే కోరికలేదని శివానంద్‌పాటిల్ గతంలో అన్నారు. సీఎం అభ్యర్థిగా ఎంబి పాటిల్ ఉంటే మద్దతు ఇస్తారా అని మీడియా శివానంద్‌ను ప్రశ్నించడంతో పార్టీలో ఆయనకంటే సీనియర్లు చాలామంది ఉన్నారని, ఎంబి మరికొంతకాలం వేచి ఉండాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే పరిపాలనా సంస్కరణల కమిషన్ ఛైర్‌ఫర్సన్ ఆరవిదేశ్‌పాండే సీఎం కావాలనే తన కోరికను ఇటీవలే ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ ఎవరు సీఎం అవుతారో ఎమ్మెల్యేలు, హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలను బిజెపి ఎత్తిచూపుతోంది. సీఎం స్థానం దక్కించుకోవడానికి కాంగ్రెస్‌లో అంతర్గతపోరు మొదలైందని, రాబోయే రోజుల్లో అది మరింత ముదురుతుందని వెల్లడించింది. కానీ పైకి మాత్రం సిద్ధరామయ్య వెంటే తాము ఉన్నామంటూ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బిజెపి ఎంపి జగదీశ్‌శెట్టర్‌మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ కూడా సీఎం పదవికోసం అంతర్గత ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మైసూరు నగరాభివృద్ధి సంస్థ ముడా స్థలాలపంపిణీలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణకు హాజరుకావాలంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ తాఖీదులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వ తమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను ముడా స్వాధీనం చేసుకుని మరొకచోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూములకంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందనేది విమర్శలు. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఒక ఆర్టీఐ కార్యకర్త జూన్ 26న గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్‌కు ఫిర్యాదుచేసారు. ఆ తర్వాత ఆరాష్ట్ర సీఎంస్ ఈఫిర్యాదుకు వివరణ ఇస్తూ గవర్నర్‌కు నివేదికిచ్చారు. వాటి ఆధారంగా ఆయన సీఎంకు తాఖీదులు ఇచ్చారు. వీటిని సవాల్ చేస్తూ సిద్దరామ్య హైకోర్టును ఆశ్రయించారు.

# బ్రిక్స్ సదస్సు కోసం రష్యాకు అజిత్ దోవల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే ప్రయత్నాల్లో భారత్ ఓ అడుగు ముందుకువేసింది. ఇందులోభాగంగానే మనర జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యాకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ పర్యటనలో ఆయన బ్రిక్స్ జాతీయభద్రతా దారుల సదస్సులో పాల్గొంటారు. అదే సమయంలో రష్యా చైనా కీలక అధికారులతో ఆయన భేటీ అవుతారు. గతనెల రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోప్రధానిమోడీ టెలిఫోన్ సంభాషణ సమయంలో దోవల్ పర్యటన అంశం ప్రస్తావనకు వచ్చింది. బ్రిక్స్ ఎన్ఎస్ఎల సదస్సు సమయంలో ఉక్రెయిన్ శాంతికోసం ఆలోచనలను ఆయన పంచుకుంటారని వెల్లడించినట్లు సమాచారం. ఈ ఏడాది ఆగస్టులో మోడీ ఉక్రెయిన్‌ను సందర్శించారు. ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చల్లో మాట్లాడుతూ చర్చలు, దౌత్యమే యుద్ధానికి పరిష్కార మార్గాలని సూచించారు. తన వ్యక్తిగత హోదాలో ఒక మిత్రుడిలా ఉక్రెయిన్ శాంతికోసం రష్యాతో మధ్యవర్తిత్వం చేస్తానని ఆఫర్ ఇచ్చారు. ఈ యుద్ధంలో భారత్ ఎంతమాత్రం తటస్థంగా లేదని, కేవలం శాంతిపక్షమే వహిస్తుందని అన్నారు. మరోవైపు ఈ యుద్ధం లోచైనా భారత్ బ్రెజిల్ మాత్రమే శాంతిచర్చలకు సాయం చేయగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించిన మాట ఈ సందర్భంగా గమనార్హం. తాజాగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ శాంతిలో చైనా భారత్ కీలకపాత్ర పోషించగలవని అన్నారు.

# టిఎంసిలో అవినీతి, అస్మదీయులకు అడ్డూ అదుపూ లేదు

## ఎంపి పదవికి రాజీనామా చేసిన జవహర్ సిర్కార్



**కోల్‌కత్తా, సెప్టెంబరు 8:** కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో రెసిడెంట్ డాక్టర్‌పై హత్యాచారం ఘటనతో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న తృణ మూల్‌కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపి జవహర్ సిర్కార్ పదవికి రాజీనామా చేసారు. ఈ సందర్భంగా రాసి న లేఖలో అధినేత్రి మమతా బెనర్జీ తీరును తీవ్రంగా విమర్శించారు. ఆర్జీకర్ ఘటనకు నిరసనగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మమతాకు రాసిన లేఖలో పార్టీలో అస్మదీయులు, అవినీతిపరులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అవినీతిపై ప్రభుత్వానికి ఆందోళన లేకపోవడం ఒక వర్గం నాయకులు మిగిలినవారిని అణగదొక్కడం వంటి చర్యలతో నాకున్న భ్రమలు తొలగిపోయాయి. అవినీతి అధికారులు అందలం ఎక్కడం వంటి విషయాలను నేను ఎంతమాత్రం అంగీకరించలేనని అన్నారు. నేను పార్టీలో ఉన్న ఇన్నేళ్లలో ఈ స్థాయి లో ఆందోళన, ప్రభుత్వ విశ్వాసరాహిత్యాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఆర్జీకర్ ఆసుపత్రిలోని భయకంర ఘటన తర్వాత ఓపిగ్గా నెలరోజులపాటు ఎదురు చూసానని, మీరు పాతశైలిలో నేరుగా రంగంలోకి దిగి జూనియర్ డాక్టర్ల సమస్యపై స్పందిస్తారని ఆశించానన్నారు. కానీ అది జరగలేదు. ప్రభుత్వం ఇపుడు చాలా ఆలశ్యంగా అరకొర చర్యలు తీసుకుంది. పార్లమెంట్‌లో బెంగాల్ సమస్యలు ప్రస్తావించేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇక ఎంపికగా కొనసాగలేనని అవినీతి, మతతత్వం, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్లో నియంతృత్వంపై పోరాడటంలో ఏమాత్రం రాజీలేదని అన్నారు. ఆర్జీకర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ అవినీతి విషయంలో ప్రభుత్వంపై విపరీతమైన విమర్శలు వచ్చాయని, ఇప్పటికే ఆతడిని ఈడీ, సిబిఐ విచారిస్తున్నాయని, ఆతడి ఆస్తులపై దాడులునిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఆతడికి సుప్రీంకోర్టులోకూడా ఊరట లభించలేదని, రెసిడెంట్ డాక్టర్ హత్యా చారం ఘటన జరిగినప్రదేశంలో మరమ్మతులకు ఆదేశాలు జారీచేసింది కూడా ఆతడేనని తేలింది. ఆతడికి మరో కళాశాలలో పోస్టింగ్ ఇవ్వడంతో మమత సర్కారుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

# ఓ ఆర్మీ జనరల్ చేసిన 'టీ' తప్పునకు దేశమంతా మూల్యం

## పాక్ విదేశాంగ మంత్రి ఇసాక్ దార్ వెల్లడి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 8:** అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ల రాజ్యం ఏర్పడగానే అక్కడికి వెళ్లి టీ తాగిన పాక్ ఆర్మీకి చెందిన ఓ జనరల్ చేసిన తప్పునకు ఇప్పుడు దేశం మొత్తం మూల్యం చెల్లింస్తోందట. ఈ విషయాన్ని పాకిస్థాన్ విదేశాంగమంత్రి ఇసాక్ దార్ శనివారం లండన్ హైకమిషన్ కార్యాలయంలో వెల్లడించారు. అమెరికా మద్దతుతో ఉన్న ఘని ప్రభుత్వాన్ని కూల్చేందుకు తాలిబన్లకు మద్దతుగా కొందరు మిలిటెంట్లను విడుదల చేశారన్నారు. వారే ఇప్పుడు బలోచిస్థాన్‌లో ఉగ్రవాదానికి మాస్టర్ మైండ్లుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఆ కప్పు టీకి దేశం మొత్తం మూల్యం చెల్లిస్తోంది' అని డాన్ పత్రిక రాసిన వ్యాసాన్ని ఉటంకించారు. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో పాక్‌లోని వివిధ ప్రావిన్స్‌ల్లో మొత్తం 14 మంది సైనికులు సహా 50 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో దార్ ఈ వ్యాఖ్యలు చేశారు. హమీద్ కాబూల్ పర్యటనకు నాటి ప్రధాని అనుమతి ఇచ్చారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ 'ఇమ్రాన్ ఖాన్ అనుమతి లేకుండా ఆయన అక్కడకు వెళ్లారని నమ్మడం చాలా కష్టం. ప్రధాని అనుమతి లేకుండా ఇలాంటివి జరగవు. సెక్యూరిటీ విభాగాలతో కలిసి మే ఈ అంశంపై పనిచేయాలి' అని పేర్కొన్నారు.

2021లో పాక్ ఐఎస్ఐ చీఫ్ ఫయాజ్ హమీద్ కాబూల్ సందర్శించారు. ఆ సందర్భంగా తాలిబన్ల ఆతిథ్యం స్వీకరిస్తూ ఓ టీ కప్పుతో దిగిన ఫొటో సంచలనంగా మారింది. తాజాగా అతడిని విమర్శిస్తూ దార్ వ్యాఖ్యలు చేశారు. ఓ కేసులో ఇటీవలే పాక్ సైన్యం ఫయాజ్ హమీద్‌ను అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయనపై కోర్టు మార్షల్ జరుగుతోంది. బలోచిస్థాన్ వేర్పాటు వాదం పాకిస్థాన్‌లో తారస్థాయికి చేరింది. గత మూడేళ్లలో తెహ్రీక్ ఈ తాలిబన్, బలోచ్ మిలిటెంట్ సంస్థలు తీవ్రస్థాయిలో దాడులు నిర్వహిస్తున్నాయి. వీటి దెబ్బకు దాదాపు 60 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన చైనా-పాక్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్టు భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడింది.



# దళపతి విజయ్‌పార్టీకి ఇసి గుర్తింపు

**చెన్నై, సెప్టెంబరు 8:** ప్రముఖ తమిళ చలనచిత్ర కథానాయకుడు దళపతి విజయ్ స్థాపించిన పార్టీ తమిళగ వెంట్రి కళగంకు ఎన్నికల కమిషన్‌నుంచి అధికారిక గుర్తింపు లభించింది. పోల్ ప్యానెల్‌కు చేసిన అభ్యర్థనకు ఏడునెలల తర్వాత ఆమోదం లభించింది. గతనెల చెన్నై శివారు పనైయూర్‌లోని ఆపార్టీప్రధాన కార్యాలయంలో విజయ్ జెండాను ఆవిష్కరించారు. జెండాలో పైన, కిందభాగంలో ఎరుపు, మధ్యలో పసుపురంగులున్నాయి. మధ్యలో ఎరుపు రంగు వృత్తాకారం లోపల శిరీష పుష్పం, చుట్టూ 28 నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో ఐదు నీలం, మిగిలినవి పచ్చరంగులో ఉన్నాయి. శిరీష పుష్పానికి రెండువైపులా ఘీంకరించే ఏనుగు రూపాలున్నాయి. విజయ్ మాట్లాడుతూ ఇప్పటివకూ మనకోసం మనం శ్రమించాం. ఇకపై తమిళనాడు, తమిళుల ఉన్నతికోసం సమిష్టిగా కృషిచేద్దాంఅని అన్నారు. 2026లో జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని విజయ్ వెల్లడించారు.


# భారత్ అమెరికా సంబంధాల బలోపేతానికి కృషిచేస్తా

## డల్లాస్‌లో రాహుల్‌కు సాదర స్వాగతం



**న్యూయార్క్, సెప్టెంబరు 8:** భారత్‌అమెరికా సంబంధాలు మరింత బలపడేందుకు కృషిచేస్తానని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికా పర్యటన ఆదివారంఉంచి ప్రారంబించారు. తన సామాజిక వెబ్‌సైట్ ఎక్స్‌లో స్పందిస్తూ ప్రవాస భారతీయులు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులనుంచి డల్లాస్‌లో లభించిన ఆత్మీయ స్వాగతానికి సంతోషిస్తున్నాను. అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఎంతో ఆతృతగా ఉన్నానని ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈపర్యటనలో కృషిచేస్తానని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన అమెరికా పర్యటన చేయడం ఇదే తొలిసారి. సెప్టెంబరు 8న డల్లాస్‌లోను, 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసిలోను ఈ పర్యటన ఉంది. ఈ సారి పర్యటనలో విద్యావేత్తలు, జర్నలిస్టులు, థింక్‌ట్యాంక్ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు వ్యాపారవేత్తలతో భేటీ కానున్నారు. ఇక యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఆయన విద్యార్థులు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది. ఈ పర్యటనపై గతంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నేత శ్యామ్‌పిట్రోడా మాట్లాడుతూ రాహుల్ పర్యటన అధికారికంగా కాదని, వ్యక్తిగత హోదాలో చేపట్టిందన్నారు.ఆయన క్యాపిటల్ హిల్స్‌లో పలువురు వ్యక్తులను కలుసుకునే అవకాశం ఉందన్నారు. రాహుల్ ప్రతిపక్ష నేతగా ఎన్నికైన నాటినుంచి ఆయన్ను ఆహ్వానిస్తూ పలు దేశాల దౌత్యవేత్తలు ప్రవాస భారతీయుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తా యని పెట్రోడా అన్నారు. తాజా పర్యటనలో రాహుల్‌గాంధీ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే విలేకరుల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

# భారత్‌లో బయటపడిన మంకీపాక్స్ తొలికేసు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ప్రాణాంతక మంకీ పాక్స్ వ్యాప్తి పలుదేశాలను కలవరపెడుతున్నవేళ భారత్‌లోనూ ఈకేసు నమోదయింది. వ్యాధి తీవ్ర అధికంగా ఉన్న దేశంనుంచి వచ్చిన ఓ యువకుడిలో ఎంపాక్స్ లక్షణాలు గుర్తించినట్లుకేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. వెంటనే ఆతడిని ఐసొలేషన్‌లో ఉంచామని ప్రస్తుతం ఆతడి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపింది. రోగినుంచి నమూనా సేకరించి ఎంపాక్స్ నిర్ధారణకోసం పంపించామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అదేసమయంలో వ్యాధి సంక్రమణ మూలాలను గుర్తించేందుకు కాంటాక్ట్‌ట్రేసింగ్ కొనసాగు తున్నదని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇటువంటికేసులు వెలుగు చూసిన సందర్భంలో వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు తెలిపింది. మరో ప్రాణాంతక కెంపాక్స్ వ్యాప్తి ఆఫ్రికాదేశాల్లో ఆందోళన కరరీతిలో ఉన్నట్లు నివేదికలు చెపుతున్నాయి. ఇప్పటికే 18 వేల అనుమానిత కేసులు 926 మరణాలు సంభవించాయి. కొత్తరకం కేసులు ఇప్పటివరకూ 258 నమోద య్యాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించింది. ఆఫ్రికాలోని బురుండి, రువాండా, కెన్యా, ఉగాండాతోపాటు స్వీడన్ థాయిలాండ్ దేశాల్లోను ఈకేసులు వెలుగు చూసాయి. భారత్‌లోనూ ఈ ఏడాది మార్చి తర్వాత ఈకేసులు నమోదు కాలేదు.

# భారత్‌లో చేరేందుకు ముందడుగేయాలి

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ వాసులకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు



**శ్రీనగర్, సెప్టెంబరు 8:** జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన బిజెపి ప్రచారంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె) విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పిఒకె వాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారికి విదేశీయుల్లా కాకుండా సొంతమనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. 'జమ్మూకాశ్మీర్‌లో బిజెపికి మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు. భారత్‌కు వెళ్తామని పిఒకెలోని ప్రజలు చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పిఒకెను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదే శీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి' అని రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్- నేషనల్ కాన్ఫ రెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. బిజెపి ఉన్నంత జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూ కాశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# హుడా కుటుంబాన్ని ఎప్పటికీ ప్రజలు క్షమించరు

## హర్యానా ప్రచారంలో బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ధ్వజం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బిజెపి నాయకుడు, మాజీ ఎంపి బ్రిజ్‌భూషణ్ హరియాణా మాజీ సీఎంపై విమర్శలతో ద్వజమెత్తారు. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా, ఆయన కుటుంబసభ్యులను పాండవులతో పోల్చారు. మహాభారత సమయంలో ద్రౌపదిని పెట్టిన జూదమాడి పాండవులు ఓడిపోయారు. దానివల్ల ఆమె పరాభవం పొందింది. అందుకు పాండవులను దేశం ఇప్పటికీ క్షమించలేదు. అలాగే మన అక్కచెల్లెళ్ల ఆడపడుచుల పరువుకు భంగం కలిగించిన హుడా కుటుంబాన్ని కూడా ప్రజలు క్షమించరు. ఈ విషయంలో వారిని ఎప్పుడూ దోషులుగానే చూస్తారని అన్నారు. రెజ్లర్లు వినేశ్‌ఫొగట్, భజరంగ్ పూనియా కాంగ్రెస్‌లో చేరిన విష యంపై ఆయన మాట్లాడుతూ రెజ్లర్లు తనపై చేసిన ఆరోపణలు, నిరసనలు అన్నీ కాంగ్రెస్ కుట్రలో భాగమేనని ఇపుడు రుజువవుతోందని అన్నారు. ఈ విషయంలో భూపీందర్‌సింగ్ కూడా కీలకపాత్ర పోషించారని విమర్శించారు. బ్రిజ్ భూషణ్‌పై రెజ్లర్లు ఆరోపణ చేయడం ఫలితంగా ఆయనపై కేసులు నమోదుకావడం, కోర్టులో కూడా బ్రిజ్ భూషణ్‌కు చుక్కెదురు కావడం వంటివి జరిగాయి. ఇదిలా ఉంటే ఆదివారంనుంచి కాంగ్రెస్ తరపున వినేశ్ ఎన్నికల్లో ప్రచారం ప్రారంభించారు. జులానా స్థానం నుంచి ఆమె పోటీలో ఉన్నారు. తాను రెజ్లింగ్‌లో ఏది గెలిచినా అది ప్రజల వల్లనేనని అలాగే ఎన్నికల్లోనూ విజయం సాధిస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మమ్మల్ని అక్కడ కూర్చునేలా బిజెపిచేసింది. నా ప్రతి అడుగులో నా సొంతప్రజలే నాతో ఉన్నారని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నానని, ఇకపై నేను చేసే ప్రతియుద్ధంలో విజయం సాధిస్తానని వినేశ్ వెల్లడించింది.

# నేను అధికారంలోకి వస్తే..వారంతా జైలుకే

## అమెరికా మాజీ ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఎన్నికల సమయంలో అవినీతికి పాల్పడే వారిని ఉద్దేశిస్తూ ఈ పోస్టు చేశారు. తాను అధికార పీఠమెక్కాక అవినీతిపరులందరిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వారికి కఠిన శిక్ష అమలు చేస్తుందని పేర్కొన్నారు. 'దయచేసి జాగ్రత్త వహించండి. అధ్యక్ష ఎన్నికల్లో నేను గెలిస్తే.. చట్ట వ్యతిరేక కార్యకాలాపాలు, ఓటింగ్‌లో అనైతిక చర్యలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు. న్యాయవాదులు, రాజకీయ నా యకులు, దాతలు, అక్రమ ఓటర్లు, అధికారులు అందరికీ అదే వర్తిస్తుంది. పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుంది. ఓటింగ్‌లో అవినీతికి పాల్పడినట్లు తేలితే.. మునుపెన్నడూ చూడని విధంగా చర్యలు ఉంటాయి. దీర్ఘకాల జైలు శిక్షలు ఉంటాయి. తద్వారా న్యాయ దుర్వినియోగం మళ్లీ జరగదు' అని ట్రంప్ హెచ్చరించారు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమిని చవి చూశారు. నాడు ఎన్నికల వేళ అవినీతి జరిగిందంటూ ఆయన ఆరోపించారు. కానీ, దాన్ని రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లేకపోవడంతో అవి ఆరోపణలుగా మిగిలిపోయాయి. దీంతో ఓటింగ్ వేళ మరో సారి అవినీతి జరగకుండా ఉండాలనే ఆయన ఈ పోస్టు పెట్టినట్లు తెలుస్తోంది. అవినీతి జరిగితే అధికారం చేపట్టగానే వారిపై చర్యలు తీసుకుంటానని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. కాగా త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకోగా ఉపా ధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసు కెళుతున్నారు. మరోవైపు ట్రంప్ అధికారం చేజిక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అధ్యక్ష అభ్యర్థులుగా ఖరారైన వీరిద్దరూ తొలి డిబేట్‌లో పాల్గొననున్నారు. ఈ డిబేట్‌పై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



# రైలు కప్లింగ్ బ్రేక్‌తో రెండుగా విడిపోయిన మగధ్ ఎక్స్‌ప్రెస్

**పాట్నా, సెప్టెంబరు 8:** రైలు బోగీల మధ్య ఉంటే కప్లింగ్ బ్రేక్ అయ్యింది. దీంతో ఆ రైలు రెండుగా విడిపోయింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు భయాందోళన చెందారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. న్యూఢిల్లీ నుంచి ఇస్లాంపూర్‌కు వెళుతున్న మగద్ ఎక్స్‌ప్రెస్ కప్లింగ్ తెగిపోయింది. దీంతో ట్వినిగంజ్, రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ల మధ్య ఆ రైలు రెండుగా విడిపోయింది. ఆదివారం ఉదయం 11.08 గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. 'రైలు ట్వినిగంజ్ స్టేషన్ దాటినప్పుడు ఈ సంఘటన జరిగింది. రైలు ఇంజన్ నుంచి 13, 14వ కంపార్ట్‌మెంట్లు అయిన ఎస్-7, ఎస్-6 కోచ్‌ల మధ్య కప్లింగ్ బ్రేక్ అయింది. ఆ రైలు రెండుగా విడిపోయింది' అని ఈస్ట్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఓ) సరస్వతి చంద్ర వెల్లడించారు. కాగా, రెస్క్యూ టీమ్, సాంకేతిక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. సమస్యను సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. రైలు కప్లింగ్ బ్రేక్‌పై దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఈ సంఘటన వల్ల డౌన్‌లైన్‌లో రైళ్ల రాకకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు వివరించారు.

# హసీనాను రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం

## బంగ్లాదేశ్ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం



**ఢాకా, సెప్టెంబరు 8:** బంగ్లాదేశ్‌లో ఇటీవల రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనల్లో పెద్ద ఎత్తున హింస చెలరేగిన విషయం తెలిసిందే. వందలమంది మృతిచెందారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని షేక్ హసీనా తదితరులపై హత్యకేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. సామూహిక హత్యల ఆరోపణలపై విచారించేందుకుగాను ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ కొత్త చీఫ్‌ప్రాసిక్యూటర్ ఎండి తాజుల్ ఇస్లాం తెలిపారు. సామూహిక హత్యలు ఇతర నేరాలకు సంబంధించి షేక్ హసీనా సహా పరారీలో ఉన్న నిందితులం దరిపైనా అరెస్టు వారంట్లు జారీచేసేందుకు ఐసిటికి దరఖాస్తుచేస్తామని ఢాకాలో తాజుల్ ఇస్లాం తెలిపారు. నిందితుల అప్పగింత ఒప్పందం కింద హసీనాను భారత్‌నుంచి బంగ్లాదేశ్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకువ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆధారాలు సేకరించాల్సి ఉందని ఇది సవాలుతో కూడుకున్న పని అని చెప్పారు. తాత్కాలిక ప్రభుత్వ ఆరోగ్యసలహాదారు నూర్జహాన్ బేగం తెలిపిన వివరాలప్రకారం హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో వెయ్యిమందికి పైగా మరణించారని అన్నారు. జులై 15 నుంచి ఆగస్టు ఐదువరకూ జరిగిన మారణ హోమం ఇతరనేరాల ఆరోపణలపై హసీనా మరో తొమ్మిది మందిపైఐసిటి గతనెలలో దర్యాప్తు ప్రారంభించింది. ఐసిటిని పునర్ వ్యవస్థీకరిస్తున్నారు.

# ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్, కార్యదర్శిగా సానా సతీష్‌బాబు

## వరద బాధితులకు రూ.కోటి విరాళం ప్రకటించిన ఎసిఎ

## మంగళగిరితో పాటు మరి కొన్ని జిల్లాల్లో జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం కృషి



కేశినేని శివనాథ్(చిన్ని), సానా సతీష్‌బాబు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కేశినేని శివనాథ్(చిన్ని),ఉపాధ్యక్షునిగా పి.వెం కట రమణ ప్రశాంత్,కార్యదర్శిగా సానా సతీష్‌బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలోని ఒక హోటల్‌లో నిర్వహించిన ఎన్నికలలో ఒక్కో పదవికి ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్‌ను దాఖలు చేయడంతో వారందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ వెల్లడించారు.విజయవాడలోని ఓ హోటల్‌లోజరిగిన ఈ ఎన్నికలలో జాయింట్ సెక్రటరీగా పి.విష్ణుకుమార్ రాజు,కోశాధికారిగా దండమూరి శ్రీనివాస్,కౌన్సిలర్‌గా డి.గౌరీవిష్ణు తేజ్‌లు ఎన్నికయ్యారు. ప్రత్యేక సాధారణ సమావేశంలో ఎన్నికల అధికారి వీరందరూ ఎన్నికైనట్లు ప్రకటించారు.

**వరద భాధితుల సహాయార్థం కోటి విరాళం:** వరద భాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి ఏసీఏ తొలి నిర్ణయంగా రూ.కోటి విరాళాన్ని ఏసిఏ తరపున అధ్యక్షులు కేశినేని శివనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో క్రికెట్ క్రీడకు వసతులు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు విశాఖపట్నం ఒక్కటే అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికగా ఉందని, భవిష్యత్తులో మంగళగిరితో పాటు మరిన్ని జిల్లాల్లోనూ జాతీయ మ్యాచ్‌లను నిర్వహించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# కాణిపాకంలో వైభవంగా ధ్వజారోహణం

## శాస్త్రసోక్తంగా అంకురార్పణ



ధ్వజరోహణం సందర్భంగా బంగారు ధ్వజస్థంభంపై మూషిక పటాన్ని ఎగురవేస్తున్న అర్చకులు.

**కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ధ్వజారోహణం కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయంలో ఈనెల 7 నుండి 27 వరకు 21 రోజులుపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. ఈమేరకు ఉదయం స్వాతినక్షత్రం, తులాలగ్నం నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటల మధ్య ధ్వజా రోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాదిదేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణం చేయడం ఆనవాయితీ. ఉత్సవాలకు బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ బంగారు ధ్వజస్థంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. అనంతరం బంగారు ధ్వజస్థంభానికి పాలు, పెరుగు వంటి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి మరోమారు ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ మాజీ ఛైర్మన్‌లు మణి నాయుడు, మోహన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, స్థానిక సర పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.

**ఆలయంలో శాస్త్రసోక్తంగా అంకురార్పణ :** బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమేరకు ఆర్చకులు గ్రామ సమీపంలో పుట్ట మన్ను సేకరించి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో అంకురార్పణ గావించారు.



కాణిపాకం దేవస్థానంకు ఐఎస్‌ఓ గుర్తింపు పత్రాలను అందజేస్తున్న సంస్థ ఎండీ శివయ్య

# కాణిపాకం దేవస్థానంకు ఐఎస్‌ఓ గుర్తింపు పత్రాలు

**కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో పరిపాలనా పరంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలకు భారతీయ ప్రమాణాల సంస్థ(ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) గుర్తింపు పత్రాలను ఆలయ అధికారులకు శనివారం అందజేసింది. రాష్ట్రంలోని ఆలయాలు, సంస్కృతీ, సంప్రదాయాలు గురించి ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి ఆలయాలకు ఐఎస్‌ఓ గుర్తింపు పత్రాలను అందిస్తోంది. ఈమేరకు కాణిపాకం దేవస్థానంలో అమలువుతున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఐఎస్‌ఓ ప్రతినిధులు ఈ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈమేరకు ఆలయంలో ఆహార భద్రతా నాణ్యతా ప్రమాణాలు, ఆలయ విభాగం, పరిపాలనా విభాగంలో అమలు చేయుచున్న ప్రణాళికా చర్యలను పరిశీలించి 9001:2015 (గుడ్ అడ్మినిస్ట్రేషన్ సర్టిఫికేట్)ను ఐఎస్‌ఓ ఎండీ శివయ్య అందజేశారు. ఈసర్టిఫికేట్‌ను ఆయన స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబులతోపాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో రోగుల అటెండర్లకు 'శివయ్య ప్రసాదం'

## శ్రీకారం చుట్టిన రిషితారెడ్డి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రిలో రోగుల తరుపున హాజరయ్యే అటెండర్లకు ఆదివారం బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి నిత్యాన్నదాన పథకాన్ని పునఃప్రారంభించారు. చేస్తున్నారు. అయితే ఇన్‌పేషెం ట్లకు సంబంధించిన అటెండర్లకు మధ్యాహ్నం వేళల్లో భోజన వసతి కల్పించాలని ఎన్నికల సమయంలో ప్రచారం సందర్భంగా రోగుల అటెండర్లకు భోజన వసతి కల్పించాలని కోరారు. రోగుల అటెండర్లకు భోజన వసతి కల్పించాలని ప్రతి రోజూ శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సామాజిక సేవ



ఆసుపత్రిలో నిత్యాన్న ప్రసాదంను ప్రారంభిస్తున్న రిషితా రెడ్డి

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటం 'బొజ్జల' కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అనే పేరు నియోజకవర్గంలో ఉంది.ఈ నేపథ్యంలో గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆసుపత్రిలోని రోగుల అటెండర్లకు దేవస్థానం నిత్యాన్న ప్రసాదం నుంచి ఉచితంగా భోజనాలు అందించే వారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయిన తరువాత ఈ పథకాన్ని రద్దు చేసారు.శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు ఆవుట్ పేషెంట్లు కనీసం 700 నుంచి వెయ్యి మంది ఉన్నారు.ఇక ఇన్‌పేషెంట్లు సంబంధించి ప్రభుత్వం తరఫున కాంట్రాక్టర్లు భోజనం సరఫరా కింద ప్రతినిత్యం 200 మందికి 'శివయ్య ప్రసాదం'వితరణ చేయటానికి నిర్ణయించారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ అధికారులు ఎన్నికల కోడ్ మిషగా ఆపేసారన్నారు. అయితే వినాయక చవితి సందర్భంగా ఈ మంచి పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ సి.జయగోపాల్, ఎస్. ముబీన్‌తాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మిఅమ్మాళ్, హెడ్ నర్సు లక్ష్మీదేవి,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ పాల్గొన్నారు.

# లక్ష్యాలపై దృష్టి పెట్టండి: మంత్రి పార్థసారథి



**విజయవాడ సెప్టెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన వందరోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థశారధి ఆదేశించారు. గృహ నిర్మాణం పనుల పురోగతిపై ఆదివారం మంత్రి కొలుసు పార్థశారథి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రగతిపై సమీక్షించారు. వందరోజుల ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలు,వాటి సాధనలో పురోగతిని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వివరించారు. అదేవిధంగా మొత్తం మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలను ఏపీ ఎస్ హెచ్ సి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు వివరించగా కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వివరాలను గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దదివాన్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు ఇళ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని వచ్చే మార్చి నాటికి నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20,48,270 ఇళ్లు మంజూరు కాగా వీటిలో 6,82,056 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన 13,66,214 ఇళ్లలో 5,71,153 ఇళ్లు ప్రారంభించని దశలో ఉన్నాయన్నారు. ఈ నిర్మానాలకు త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులకు క్షేత్రస్థాయిలో సందర్శించి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చేయాలన్నారు. లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయడంలో చేయిపట్టి నడిపించాలన్నారు. అదేవిధంగా కాలనీల్లో మౌలిక వసతులు కల్పనపై కూడా దృష్టిసారించి మంజూరు చేసిన పనులు పూర్తికి ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికి వాటి ప్రభావం లేని పనుల పూర్తికి కృషిచేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో భాగస్వామ్యం అవుతున్న గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందిని మంత్రి పార్థసారథి ప్రశంసించారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా నాణ్యమైన సేవలు

## రాష్ట్రంలో 1400 నూతన బస్సులు ప్రారంభం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ఆదివారం నూతన బస్సులు ప్రారంభం సందర్భంగా మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకురాష్ట్రంలో 1400 బస్సులను నూతనంగా కొనుగోలు చేసి సర్వీసులను ప్రారంభించుకోవడం జరుగుతుందని రాష్ట్ర క్రీడలు రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఆవరణలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణలతో కలిసి నూతన సర్వీసుల బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడం జరుగు తుందన్నారు. ప్రయాణికులు ఒక కన్ను అయితే కార్మికులు మరొక కన్ను అని, కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆర్టీసీ స్థలాలపై ఉన్న శ్రద్ధ ఆర్టీసీ కార్మికులపై చూపించలేదన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసికి పూర్వ వైభవాన్ని తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1400 బస్సులుకు గానూ 600 బస్సులను నూతనంగా ప్రారంభించుకుంటున్నామని, మరో మూడు మాసాల్లో మిగిలిన బస్సు సర్వీసులను ప్రారంభించుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలను అందించే దిశగా ఎలక్ట్రికల్ బస్సు సర్వీసులను ప్రారంభించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా రోడ్డు రవాణా ( ఆర్టీసీ ) అధికారులు రాజమహేంద్రవరం కె.షర్మిల అశోక్, కాకినాడ కె.శ్రీనివాసరావు, ఏలూరు ఎన్‌విఆర్ వరప్రసాద్, రాజమండ్రి డిపో మేనేజర్ ఎస్కే షబ్నం, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడిన ప్రభుత్వం

## మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎంపి పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రహదారిపై ఉన్న రద్దీని తగ్గించే విధంగా జాతీయ రహదారిపై ఉన్న మోరంపూడి ఫ్లైఓవర్‌పై ట్రాఫిక్‌ను అనుమతిస్తూ నేడు ప్రారంభించుకుంటున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి మోరంపూడి వద్ద జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి గట్కారి, స్థానిక ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు కృషి వల్ల నేడు ఫ్లైఓవర్‌పై సాధారణ ట్రాఫిక్‌ను ప్రారంభించుకుంటున్నామన్నారు. ఎక్కడైతే నిత్య రద్దీ వల్ల ప్రజల ప్రాణాలకు విఘాతం ఏర్పడుతుంతో ఆయా ప్రదేశాల్లో ఫ్లైఓవర్ నిర్మించుకోవడం రద్దీని నివారించి వారి ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ గతంలో రాజమండ్రి ఎంపిగా మురళీ మోహన్ ఉన్న సమయంలో వేమగిరి నుంచి దివాన్ చెరువు వరకు ఐదు ఫ్లైఓవర్లు మంజూరు అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టులు నిర్మాణ ప్రక్రియ లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా రహదారులు, బ్రిడ్జిలు వంటి మౌలిక సదు పాయాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. రాజమండ్రి పార్లమెంటు సభ్యులు వాటిని నిర్మించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నార న్నారు. రాజమండ్రి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి నితన్ గడ్కారీ, స్థానిక ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా సారె అందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



పట్టణంలోని నవసంధి వినాయకులకు సారె అందించటానికి వెళుతున్న ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పండగలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనమని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా దేవస్థానం సారె అందించే కార్యక్రమాల్ని అధికారులు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు శాససభ్యుడు ముఖ్య అతిధిగా విచ్చేసారు.వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయకులకు 'సారె అందించే' కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా నవసంధి వినాయకులకు సంప్రదాయబద్ధంగా సారె అందించే కార్యక్ర మాలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయంలోని అలంకార మండపం వద్ద ఆలయ ఇఓ ఎన్‌వి యస్‌ఎన్ మూర్తి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పర్యవేక్షణలో వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్‌లు వెంటరాగా సారె ప్రారంభించారు.

# దసరా క్యూలైన్ల పనులకు శ్రీకారం: నేడు వినాయకచవితి ఉత్సవాలకు పూర్ణాహుతి





నటరాజస్వామివారి ఆలయం వద్ద శ్రీగణపతి హోమం నిర్వహిస్తున్న పండితులు, పులిహోర ప్యాకెట్ల తయారీని పరిశీలిస్తున్న ఇఒ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చే అశేష భక్తజనం ఆలయానికి రావడం కోసం ఏర్పాటు చేసే క్యూలైన్ల పనులను ఆదివారం ప్రారంభించారు. ఈఓ కెఎస్ రామారావు టెంకాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా కెనాల్ రోడ్డులోని విఘ్నేశ్వరుని ఆలయంలో శ్రీ స్వామివారికి పూజలు నిర్వహించారు. అలాగే ఘాట్‌రోడ్డు వద్ద ఓంకారం వద్ద టెంకాయలు కొట్టి దుర్గమ్మకు పూజలు చేసిన అనంతరం క్యూలైన్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైదిక కమిటీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**లోకక్షేమం కోసం సూర్యోపాసన:** సకల లోక సంక్షేమం కోసం దుర్గమ్మ ఆలయంలో సూర్యోపాసన సేవను అర్చకులు నిర్వహించారు.

**నేడు వినాయక చవితి ఉత్సవాలకు పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో శనివారం నుండి నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలను ఆదివారం అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ వేడుకలను దుర్గమ్మ ఆలయం ఉపాలయం శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఆలయంలోని శ్రీ వినాయక స్వామివార్లకు, పాత రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి వార్ల వద్ద మృత్తికా మూర్తులను ఏర్పాట్లు చేసి అక్కడ ఉత్సవాలు నిర్వహించారు. త్రయాహ్నిక దీక్షాపూర్వకంగా పూజాదికాలు జరిపారు.

**వరదబాధితులకు పంచే పులిహోర ప్యాంకింగ్ పరిశీలన:** వరదబాధిత ప్రాంతాల్లో దుర్గమ్మ ఆలయం తరపున వితరణ చేసే పులిహోర ప్యాకెట్ల తయారీని ఇఓ కెఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# మరో రెండు రోజులపాటు గుంతకల్లు-రాయచూర్ పాసింజర్ రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా ప్రతిరోజు గుంతకల్లు-రాయచూర్-గుంతకల్లు మధ్య తిరిగే డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నిర్వహణ పరమైన కారణాల వలన ఇప్పటికే రద్దు చేసిన రైల్వే శాఖ తాజాగా ఈ రైలు సర్వీసులను మరో రెండు రోజులపాటు రద్దు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 డెమో ప్రత్యేక పాజింజర్ రైలు ఈ నెల 9, 10 తేదీల్లో రద్దు చేశారు. అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07800 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు రద్దు చేశారు.

# అప్రమత్తం కావాలి

>> ఇప్పటికే 21 టీఎంసీలకు చేరిన క్రమంలో ఇరిగేషన్,రెవెన్యూ,పోలీసు, వ్యవసాయ. పంచాయతీరాజ్, వైద్య,ఆరోగ్య,విద్యుత్తు శాఖలు రెడ్ అలెర్ట్‌గా ఉండాలన్నారు.భారీ వర్షాలు ఉన్న క్రమంలో ఉప్పాడ ప్రాంతంలోని ప్రజలకు అవసరమయిన సహాయక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఏలేరు రిజర్వాయర్‌కి ఇన్‌ఫ్లో ఉదయం 4వేలు క్యూసెక్కులు ఉంటే,సాయంత్రానికి 8వేలు కూసెక్కులు ఉందన్నారు.రాత్రికి 10వేల క్యూసెక్కులకు చేరుతుందని అంచనా వేసామని డిప్యూటీ సీఎం పవన్‌కు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో జగనన్న కాలనీ, సూరంపేట కాలనీ, కోలంక,మాదాపురం, నవఖండ్రావాడ ప్రాంతాలపై వరద ముంపు ప్రభావం ఉంటుందని యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరిస్థితిని సమీక్షించేందుకు అక్కడి పరిస్థితులు తెలుసుకునేందుకు నేడు కాకినాడ వస్తామని డి.సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

# ఏడుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

>> ఇలా ఉన్నాయి.డక్కిలి వెలుగు కార్యాలయంలో అవినీతి జరిగిట్లు, రుణాలు వివరాలు ఇవ్వాలని ఎపి ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనరు గద్దల మునెయ్య సమాచార హక్కు మేరకు అర్జీ ఇచ్చారు.అయితే స్థానికంగా పనిచేసే సిబ్బంది సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో ఆయన డక్కిలి వెలుగు కార్యాలయంలో నిధులు మహిళలకు ఏమేరకు ఇచ్చారు అనే విషయంపై సమాచారం ఇవ్వాలని కోరారు.అంతేగాక వెలుగు కార్యాలయంలో నిధులు దర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారంపై తిరుపతి డీఆర్‌డీఏపీడీ డక్కిలి మండలంలోని వెలుగు కార్యాలయంపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు.ఈమేరకు మండలంలోని 27 గ్రామ పంచాయితీల్లో పలు బృందాలు చేపట్టి విచారణ సాగించారు. ఈ విచారణ నివేదికను తిరుపతి జిల్లా కలెక్టరుకు నివేదించారు.ఈ నివేదికలో డక్కిలి వెలుగు కార్యాలయంలో పని చేస్తున్న 11 మంది సిబ్బంది రూ.1,32,03629 స్వాహా చేసినట్లు వివరించారు. ఇందులో విచారణ సాగుతున్న సమయంలో అక్రమాలకు పాల్పడ్డ సిబ్బంది రూ.26,35,224 రికవరీ అయింది. అయితే ఇంకా సిబ్బంది రూ1,05,68,407 రికవరీ వారి నుంచి కావాల్సి ఉంది.గతంలో డక్కిలి వెలుగు కార్యాలయంలో పనిచేసిన నలుగురు సిబ్బంది కే.వజ్రమ్మ, ఆర్.విజయమ్మ, టి.నాగూరమ్మ. ఏ.సురేఖలు ఇప్పటికే సస్పెన్షన్‌కు గురై ఉన్నారు.వీరితో పాటు ప్రస్తుతం మరో 7మంది అయిన ఏపీఎం ఎం.పోలమ్మ,సీసీలుగా పనిచేస్తున్న ఎం.వెంకటేశ్వర్లు,కే.రత్నయ్య, పి.వెంకట రమణమ్మ,కే,మంజుల,వై.ఆదిలక్ష్మి,జి.సునీలలను తాజాగా సస్పెండ్ చేస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా పీడీ ఉత్తర్వులు జారీ చేశారు.

# సిద్దేశ్వరంతోనే రాయలసీమకు సాగునీరు

## సిద్దేశ్వరం సీమ పాటను ఆవిష్కరించిన అతిథులు

**అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** సిద్దేశ్వర ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు డాక్టర్ సిగిలిరేవు రామాంజినేయులు రచించిన గానం చేసిన సిద్దేశ్వరం అనే రాయలసీమ పాట ఆవిష్కరణ సభ నిర్వహించారు. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షులు, సీమ ఉద్యమకారులు తిప్పిరెడ్డి, నాగార్జున రెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలవనరుల శాఖ విశ్రాంత ఇంజినీర్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి హాజరై సిద్దేశ్వరం పాట సీడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతానికి అన్ని రాజకీయ పార్టీలు, పాలకులు ద్రోహం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ సస్యశ్యామలమవుతుందన్నారు. అందుకే సిద్దేశ్వరం ప్రాజెక్టు అవసరాన్ని తెలియజేస్తూ ఎంతో శ్రమకోర్చి ఈ పాటను సీమ ప్రజలకు కానుకగా ఇస్తున్నామన్నారు. సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ.. సీమప్రజలకు సాగునీటి అవసరాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు మరెన్నో జరగాలన్నారు. సీమ ప్రజా సంకల్పం నీ ఏకతాటి పైకి వచ్చి సిద్దేశ్వరం ప్రాజెక్టును నిర్మించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.




సీఎం చంద్రబాబుకు రూ.11,12,50,00ల విరాళం చెక్కును అందిస్తున్న పోలీసు అధికారుల సంఘం

## వరద బాధితుల కోసం పోలీసుల అధికారుల సంఘం రూ.11,12,50,00ల విరాళం

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు వరద బాధితుల సహాయం కోసం సీఎం సహాయ నిధికి ఏపీ పోలీసు అధికారుల సంఘం రూ.11,12,50,000ల భారీ ఆర్థిక సాయాన్ని అందించింది.విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలుసుకుని విరాళ మొత్తానికి భారీ చెక్కును అందజేసారు. దీపక్ నెక్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత వరద సహాయక నిధి కోసం రూ.కోట్టిని సీఎం చంద్రబాబుకు విరాళంగా అందజేసారు.

## ఒవైసికి భయపడిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

### బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పాతనగరంలోని చెరువులో అక్రమ కట్టడాలను నిర్మించి కళాశాలను నిర్వహిస్తున్న ఒవైసి బ్రదర్స్ భవనాలను ఎప్పుడు కూల్చివేస్తారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యుడు టి.రాజాసింగ్ ప్రశ్నించారు. కూల్చివేస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హీరో అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, కుంటలు, నాలాలల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలను కూల్చివేస్తున్న నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హైడ్రా కూల్చివేతలను నిలిపివేసింది. వానలు తగ్గుముఖం పడటంతో ఆదివారం మరోసారి హైడ్రా 30 టీమ్‌లతో ఐదుచోట్ల కూల్చివేతలు చేపట్టింది. ఈ నేపథ్యంలో గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యుడు టి.రాజాసింగ్ స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఒవైసి బ్రదర్స్ నిర్మించిన ఫాతిమా కళాశాల భవనాన్ని ఎప్పుడు కూలుస్తారో చెప్పా లంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఆదేశాలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు.

## బాలికపై పలుమార్లు ముగ్గురు యువకుల అత్యాచారం

### నిందితులపై పోక్సో కేసు నమోదు, రిమాండ్‌కి తరలించిన పోలీసులు

**దుబ్బాక, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దుబ్బాక మండలంలోని ఒక గ్రామానికి చెందిన 9వ తరగతి చదివే మైనర్ బాలికపై ముగ్గురు యువకులు మాయ మాటలు చెప్పి, వేరు వేరు సమయాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడగా, మైనర్ బాలిక గర్భం దాల్చడంతో ముగ్గిరి యువకులపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించిన సంఘటన దుబ్బాక మండల పరిధిలో చోటుచేసుకుంది. ఆదివారం సిద్దిపేట ఏసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఏసిపి జి.మధు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 9వ తరగతి చదివే మైనర్ బాలిక ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో తల్లి బాలికను సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లింది. వైద్యపరీక్షలు చేయగా బాలిక గర్భం దాల్చిందని వైద్యులు తెలిపారు. వెంటనే వైద్యులు సిద్దిపేట భరోసా కేంద్రానికి సమాచారం అందించగా భరోసా కేంద్రానికి చెందిన అధికారులు గర్భవతి అయిన బాలికను విచారించగా బాలిక తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలానికి చెందిన ఒక యువకుడు, అక్బర్‌పేట భూంపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు గత మార్చి, ఏప్రిల్ నెల నుండి బాలిక తల్లి లేని సమయంలో వివిధ సమయాల్లో ఇంటికి వచ్చి బాలికకు మాయ మాటలు చెప్పి లోబర్చుకొని పలు మార్లు అత్యాచారం చేయడంతోనే బాలిక గర్భం దాల్చిందని తెలిపారు. దీంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు యువకులనపై ఫోక్సో కేసు నమోదు చేసి నింధితులను రిమాండ్‌కి తరలించడం జరిగిందని తెలిపారు. ఎవరైన బాలికలపై, మహిళపై అఘాయిత్యాలకు, ఆకృత్యాలకు, వేధింపులకు పాల్పడితే చట్టపరమైె కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో దుబ్బాక సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనే బిసిలకు గుర్తింపు

### మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీలకి కాంగ్రెస్ పార్టీ అధ్వ ర్యంలోనే తగిన గుర్తింపు ఉంటుందని మాజీ పీఆర్‌టీయూ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం వెనుకబడిన తరగతులకి లభించిన గౌరవం అని భట్టాపురం మోహన్ రెడ్డి అన్నారు. టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ నియామకం జరిగిన తరువాత ఆయనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ టీఎస్ మాజీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డితో కలిసి సన్మానించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకునిగా ప్రస్థానం ప్రారంభించి నేడు టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలను సమన్వయం చేస్తూ పెండింగ్‌లో ఉన్న డీఏలతోపాటు వేతన సవరణ త్వరితగతిన జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగిన సహకారం అందిస్తూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు సహకరించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మాజీ ఎమ్మెల్సీ బి మోహన్ రెడ్డి కోరారు.

## బిసిల రిజర్వేషన్‌లను 20 శాతం నుంచి 24కు పెంచాలి

### రాహుల్‌గాంధీకి లేఖ రాసిన ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 20 నుంచి 42కు పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అధిష్టాన వర్గాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఆయన లేఖ రాయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాహుల్‌గాంధీ బిసిల గురించి అనుకూలంగా మాట్లాడుతున్నారని, కాని ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌ల గురించి మాట్లాడటం లేదని, రాహుల్ గాంధీ వాగ్దానాలను అమలు చేయడం లేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సిలీంగ్ అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలు లేదని హెచ్చరించారు. అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్‌లు కల్పించి, 50 శాతం సిలీంగ్‌పై పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందని, కాని 50 శాతం జనాభా ఉన్న బిసిలకు రాజ్యాంగ సవరణ చేయరా, దేశంలో ఇదేమి న్యాయమని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 20 శాతం నుంచి 42 శాతంకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌లను బిసిలు ముట్టడించాలని ఆయన పిలుపునిచ్చారు.

# పోలీసు పహారాలో గణేశ నవరాత్రుల వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గణేశ ఉత్సవాలు శనివారం ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా మండపాల వద్ద భారీ పోలీసు పహారా కొనసాగుతోంది. జంటనగరాలు, శివార్లలోనే మండ పాలు ఎక్కువగా ఉండడంతో బందోబస్తు ఈ ప్రాం తంలోనే అధికంగా ఉండడం గమనార్హం. మరోవైపు వినా యకచవితి ఉత్సవాలు మొదలై సోమవారానికి నాటికి మూడు రోజులు కానుండడంతో నిమజ్జనానికి ట్యాంక్ బండ్‌లోని నెక్లెస్‌రోడ్ సహా రాష్ట్రంలోని చెరువులు, కుంటల వద్ద పోలీసు, పౌర అధికారులు ఏర్పాట్లు చేయసాగారు.

తెలంగాణలో బోనాలు, బతుకమ్మ వేడుకల తరువాత ముఖ్యమైన పండగల్లో ఒకటిగా పేరొందిన వినాయక చవితి వేడుకలు ఈసారి మరింత శోభాయమానంగా సాగుతోంది. 11 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పోలీసు యంతాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఉగ్రవాదులతో పాటు సంఘ విద్రోహకుల నుంచి ముప్పు వుందని నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అన్ని మండపాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చే శారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేలకుపైగా విగ్రహాలు ప్రతిష్టించినట్లు పోలీసులకు సమాచారం అందింది. అన్ని మండపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం తో పాటు వీటిని సమీపంలోని పోలీసు స్టేషన్లకు, కమాండ్ కంట్రోల్ కేంద్రాలకు అనుసంధానం అయ్యేలా చూశారు. ప్రతీ మండపం వద్ద పోలీసులతో పాటు నిర్వాహ కుల తరపున కొందరు వాలింటర్లు 24 గంటల పాటు పహారా వుండేలా చూడసాగారు. దేశంలోని ముఖ్యమైన గణపతి మండపాల్లో ఒకటైన ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ధూంధాంగా పూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాడు ఖైరతాబాద్ గణేషుడికి సిఎం రేవంత్ రెడ్డి మొదటి పూజలు చేయగా ఆయనతో పాటు పలువురు ప్ర ముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ

## నేటి నుంచి నిమజ్జనం మొదలు

బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేశ వేడుకలను పురస్కరించుకుని చేబట్టిన భద్రతను ఉన్నతాధికారులు నిరంతరం స మీక్షిస్తున్నారు. జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలో పోలీసు పహారా ఏర్పాటు చేశారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలున్న పాతబస్తీలో మరింత మంది పోలీసు లను మొహరించారు. పాతబస్తీపై పోలీసులు నిరంతరం నిఘా వుంచారు. జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వీటిని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనసంధానించారు. ఇక్కడి నుంచి అధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. కాగా గణేష్ విగ్రహాల నిమజ్జనం మూడో రోజు అంటే సోమవారం నుంచి మొదలవుతుం డడంతో ఇందుకు అనుగుణంగా ట్యాంక్‌బండ్‌తో పాటు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో చెరువులు కుంటల ఏర్పాట్లు చేశారు. ఇక్కడ క్రేన్లతోపాటు నిరంతరం విద్యుత్ లైట్లు వుండేలా చర్యలు తీసుకున్నారు. నెక్లెస్ రోడ్ మార్గంలో నిమజ్జనం ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించారు. గణేష్ విగ్రహాల నిమజ్జంనం ఐదవ, ఏడవ, తొమ్మిదవ రోజున ఎక్కువగా జరగడం ఆన వాయితి. చివరగా 11వ రోజున అంటే ఈ నెల 17వ తేదీన భారీ వి గ్రహాల నిమజ్జనం ఎక్కువగా వుంటాయి. ఖైరతాబాద్ వినాయక విగ్రహం సహా నగరంలోని పెద్ద విగ్రహాలన్నీ అదే రోజున నిమజ్జనం అవుతాయి. కాగా నిమజ్జనం కో సం ట్యాంక్‌బండ్‌తో పాటు అన్ని చెరువులు, కుంటల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. 11 రోజుల పాటు సాగే ఈ వేడుకలకు ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు.

## నేడు 16వ ఫైనాన్స్ కమిషన్ మీటింగ్

### 15వ కమిషన్ నిధులు రానట్లే!

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలకు, మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు విషయంపై 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశం సోమవారం జరగనుంది. గ్రామాలకు, మున్సిపాలిటీలకు కేంద్ర నిధుల నుంచి కేటాయింపులు కోరుతూ కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. నిధులు ఏవిధంగా కేటాయింపులు, ఎంత మేరకు కేటాయింపులు అన్న అంశాలపై అధికారులకు చర్చించనున్నారు. గతంలో పోలిస్తే భిన్నంగా ఈ సారి నిధులు కేటాయింపు జరిగే అవకాశాల ఉన్నాయని అధికారులు అంటున్నారు. మరోవైపు 15వ కమిషన్ కాలం ముగిసింది. అయితే రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇక రానట్లేనని తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు పూర్తిచేసి ముఖ్యమంత్రి జోక్యం, కేంద్ర బృందంతో మాట్లాడితే తప్ప నిధులు విడుదల అయ్యే అవకాశాలు కొంత మేర ఉన్నాయని ఓ అధికారి పేర్కొంటున్నారు.

# నేడు సిఎంతో ఐఐహెచ్‌టి ప్రారంభోత్సవం

### లలితా కళాతోరణంలో ప్రారంబించనున్న సిఎం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టి)ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నాంపల్లిలోని లలితా కళాతోరణంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. చేనేత రంగంలోని కొత్త పద్దతలలో శిక్షణ ఇచ్చేందుకు ఐఐహెచ్‌టిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఆరు ప్రదేశాలలో మాత్రమే ఈ సంస్థలు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన తరువాత, ఈ ప్రాంతానికి సేవలు అందిస్తున్న ఐఐహెచ్‌టి నెల్లూరు జిల్లా వెంకటగిరి మారిందన్నారు. తెలంగాణలో అందుబాటులో లేకపోవడంతో మన ప్రాంత విద్యార్థులు ఏపికి, ఒడిశాకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ సంస్థ ప్రతి సంవత్సరం 60 మంది విద్యార్తులకు చేనేత, టెక్స్‌టైల్ సాంకేతితో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులను అందిస్తుందన్నారు. ఈ డిప్లొమా ప్రభుత్వ టెక్స్‌టైల్ ఇనిస్టిట్యూట్‌తో పాటు ప్రైవేటు టెక్స్‌టైల్‌లో డిప్లొమాలు అందిస్తాయన్నారు.

ఈ డిప్లొమా ప్రభుత్వ టెక్స్‌టైల్ ఇనిస్టిట్యూట్‌లతో పాటు ప్రైవేటు టెక్స్‌టైల్, అపెరల్ ఇండస్ట్రీస్, ఫ్యాషన్ సెక్టార్‌లలో ఉత్పత్తి, క్వాలిటీ కంట్రోల్, మార్కెటింగ్ విభాగాలలో లాభదాయకమైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు.

తెలంగాణలో ఐఐహెచ్‌టి ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ యువత ప్రధానంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారు తమ సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పరచుకోవడంతో పాటు ఇతర సామాజిక వర్గానికి చెందిన వారికి కూడా చేనేత రంగంవైపు ఆకర్షణ కలుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఈకార్యక్రమంలో నేతన్నలకు చేయూత పథకం కింద 36,133 మంది లబ్దిదారులకు రూ.290కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

## నేడు పిజిఇసెట్ సీట్ల కేటాయింపు

### రేపటి నుంచి 13 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్-2024కి సంబంధించి నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. పీజీఈసెట్-2024 కి సంబంధించి ఈ నెల 4, 5 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి వకాశం కల్పించగా... వారికి ఈ నెల 6న ఎడిట్ ఆప్షనకి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(సెప్టెంబర్ 9) సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్తులు ఈ నెల 10 నుంచి 13 వరకు ఆయా ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 20న జారీ చేయగా.. జులై 30 నుంచి ఆగస్టు 24 వరకు వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశమిచ్చారు. ఆగస్టు 25న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి పేర్లను ప్రకటించారు. వారికి ఈ నెల 4, 5 వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

## సిపిజిఇటి-2024లో 21,505 మందికి సీట్ల కేటాయింపు.. 13 వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేల్లో పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2024లో మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో 21,505 మందికి సీట్లను కేటాయించినట్టు సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ యూనివర్సిటీలతోపాటు తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలో పీజీతో పాటు డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. ఎంఎ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంఎల్ఐఎస్‌సీ, పీజీ డిప్లమా, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్‌లో సీట్లను భర్తీ చేయనున్నారు. మొత్తం 28,323 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 21,505 మందికి సీట్లను కేటాయించినట్టు కన్వీనర్ తెలిపారు. వారిలో 5811 మంది పురుషులు ఉండగా.. 15,694 మంది మహిళలున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 13 వరకు టీసీతో కాలేజీల్లో చేరాలని కన్వీనర్ స్పష్టం చేశారు.

# రేపటి నుంచి సెట్ పరీక్షలు

### 12 వరకు కొనసాగింపు

### ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు

### టిజిసెట్ మెంబర్ సెక్రటరీ నరేష్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల అర్హత కోసం నిర్వహించే స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2024 పరీక్షలు రేపటి(మంగళవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. టీజీ సెట్-2024 పరీక్షలను ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్వహించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. అభ్యర్థులు 15 నిమిషాల ముందుగానే పరీక్షాల కేంద్రాలకి చేరుకోవల్సి ఉంటుందని సభ్య కార్యదర్శి స్పష్టం చేశారు. మంగళవారం(సెప్టెంబర్ 10) ఉదయం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5975 మందికి.. మధ్యాహ్నం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5775 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. బుధవారం(సెప్టెంబర్ 11) ఉదయం సెషన్‌లో 24 సెంటర్లలో 5964 మందికి.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెషన్‌లో 20 కేంద్రాల్లో 4515 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. ఇక ఈ నెల 12న నిర్వహించే పరీక్షలో ఉదయం సెషన్‌లో 22 కేంద్రాల్లో 5834 మందికి.. మధ్యాహ్నం సెషన్‌లో 23 కేంద్రాల్లో 5431 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 10న 11,750 మంది.. 11న 10,479 మంది, 12న 11,265 మందికి పరీక్షలను నిర్వహించనున్నారు. మొత్తంగా మూడు రోజులపాటు టీజీ సెట్-2024కి 33,764 మంది పరీక్షలకి హాజరు కానున్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కావాలా? ఉగ్రవాద పునరుద్ధరణా?

### 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** గణేశన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కరీంనగర్‌లోని టవర్ సర్కిల్ వద్ద గణేశ్ మండపాన్ని దర్శించుకున్న బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. హిందూ బంధువులందరికీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలు ముగిసే వరకు దీక్ష తీసుకుని భక్తి యుత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించు కోవాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర హోదాను ఇవ్వాలని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం భావిస్తోందని, ఉగ్రవాదులతో లింకులున్న పార్టీలతో జత కట్టి మళ్లీ 370 ఆర్టికల్‌ను తీసు కొచ్చి ఉగ్రవాద హోదాను పునరుద్ధరించాలని కాంగ్రెస్ కూటమి భావిస్తోందని అన్నారు. దేశ ప్రజలారా.. ఆలోచించడని, జమ్మూకాశ్మీర్ ప్రజ లకు మీరంతా అప్పీల్ చేయండని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని, మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని, వాతావరణ శాఖ తెలిపిందని, ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వర్షాలు కురవాలని వానదేవుడిని కోరుకుంటున్నామని అన్నారు. రాజకీయ విమర్శలను పక్కనపెట్టిట అందరూ కలిసికట్టుగా ఉంటూ బాధితులను ఆదుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రజలంతా తన వంతుగా బాధితులకు సాయం అందించాలని కోరారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌తో కోదండరెడ్డి, పుంజాల అలేఖ్య భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని అగ్రికల్చర్ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తమ్ ఇంటికి వెళ్లిన కోదండరెడ్డిని శాలువాతో సత్కరించారు. రాష్ట్ర నాటక అకాడమి ఛైర్‌పర్సన్ పుంజాల అలేఖ్యను కూడా ఆయన సత్కరించారు. ప్రభుత్వ విధానాలు ప్రజల వద్దకు తీసుకెళ్ళడానికి నాటక అకాడమి ఛైర్మన్‌గా కృషిచేయాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ కమిషన్ ఛైర్మన్‌గా కోదండరెడ్డి తన అనుభవాన్ని రైతు శ్రేయస్సుకు ఉపయోగపడే విధాన రూపకల్పన కోసం కృషిచేస్తారని ఆశాభావం ఉత్తమ్ వ్యక్తం చేశారు.

## నూతన టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ప్రజాప్రతినిధుల అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఇటీవలే నియామకమైన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు శాలువాలు పూల బోకెలు అందించి ఆయనను అభినందించారు. అభినందించిన వారిలో నాగరాజు, దానం నాగేందర్, మల్‌రెడ్డిరంగారెడ్డి, కవ్వంపల్లె సత్యనారాయణ, రేచుపల్లి భూపతి రెడ్డి అనేకమంది ఎమ్మెల్సీలు, ఎంపిలు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శాలువతో సన్మానించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నేతలు కలిశారు.

# నేటితో ముగియనున్న దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ దరఖాస్తు గడువు

### 11న సీట్ల కేటాయింపు..

### 13లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ(దోస్త్)-2024లో భాగంగా ఇప్పటికే మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసి స్పెషల్ ఫేజ్ కూడా అవకాశం కల్పించారు. ఇంకా కొందరు డిగ్రీలో చేరే అవకాశం ఉండటంతో స్పెషల్ డ్రైవ్‌కి అవకాశం కల్పించారు. ఈ నెల 4 నుంచి స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. నేటి(సెప్టెంబర్ 9)తో గడువు ముగియనుంది. ఇంజినీరింగ్‌కి సంబంధించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో ఈ నెల 4 నుంచి దోస్త్‌లో స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు. దరఖాస్తు సమయంలోనే వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. ఈ నెల 9న స్పెషల్ కేస్ (పీహెచ్‌సీ, ఎన్‌సీసీ, తదితర)వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 11న సీట్లను కేటాయింపు చేస్తారు. సీటు పొంది విద్యార్థులు ఈ నెల 13 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. 14లోపుగా ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో చేరాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్‌లో దరఖాస్తు చేసుకొని సీటు రాని విద్యార్థులందరూ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

## హైదరాబాద్ నగరంలో దారుణం

### 20 రోజులుగా హోటల్ గదిలోనే బందీగా బాలిక

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** నగరంలో దారుణం వెలుగు చూసింది. నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన బాలికను హైదరాబాద్‌లోని ఓ హోటల్ గదిలో 20 రోజులుగా బంధించారు. సమాచారం తెలుసుకున్న షీ టీమ్ సిబ్బంది ఆదివారం సాయంత్రం బాలికను రక్షించారు. పోలీసుల కథనం ప్రకారం..భైంసాకి చెందిన బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతని ట్రాప్‌లో చిక్కుకున్న బాలికకు మాయామాటలు చెప్పి హైదరాబాద్‌కు రప్పించాడు. అనంతరం నారాయణగూడలోని ఓ హోటల్ గదిలో 20 రోజులుగా బంధించాడు. ఎట్టకేలకు బాలిక..ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించి వాట్సాప్‌లో లోకేషన్ షేర్ చేసింది. దీంతో బాలిక తల్లిదండ్రులు హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని షీ టీమ్స్‌ని ఆశ్రయించారు. నారాయణగూడలోని హోటల్‌లో బాధితురాలి లోకేషన్ గుర్తించిన పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని బాలికను రక్షించారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా రాజన్న ఆలయ అభివృద్ధి

### శృంగేరి పీఠాధిపతి సూచనలు, సలహాల మేరకు ముందుకు వెళ్తాం

### ఆలయ పరిసరాల్లో నిర్మాణాలపై గతంలో ఇచ్చిన జీవో 149 రద్దుపై చర్చ

### సమీక్షాసమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నమూనాలను పరిశీలించి, ఆలయ అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ అధికారులతో కలిసి శనివారం ఆలయ ఈఓ గెస్ట్ హౌస్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ ఆలయం దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి వారి దర్శనం వేగంగా కల్పించేందుకు, మెరుగైన వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గతంలో శృంగేరి పీఠాన్ని సందర్శించినప్పుడు ఆలయ విస్తరణ నమూనాలతో రావాలని వారు తెలిపారని విప్ గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.50కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ క్రమంలో త్వరలో శృంగేరి పీఠాన్ని సందర్శించి ఆలయ విస్తరణపై నమూనాలను శృంగేరి పీఠాధిపతి ఉత్తరాధి విధుశేఖర భారతి స్వామి వారిని కలిసి వారి సూచనలు, సలహాల ప్రకారం



ఆగ్రహ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపడుతామని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 149 రద్దుపై చర్చ... గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో నూతనంగా 1000 మీటర్ల పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చి జీవో 149 రద్దుపై చర్చించారు. ఈ జీవో వలన పట్టణంలో ఆలయ పరిసరాల్లో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 149 రద్దుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. వేములవాడ పట్టణంతో పాటు ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. వారి వెంట డిఈ రఘునందన్, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి.రమేష్ బాబు, ఇన్‌ఛార్జ్ స్థానాచార్య ఎన్.ఉమేష్, ప్రధాన అర్చకులు సురేష్, ఉప ప్రధానార్చకులు సిహెచ్.శరత్, ఏఈ రామ్ కిషన్ రావు, ఎడ్ల శివ సాయి తదితరులున్నారు.

## రైలు కిందపడి కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో ఓ పోలీస్ కానిస్టేబుల్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. సికింద్రాబాద్ గోపాలపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహరాజు గత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బుకు సంబంధించి సమస్యలు తాళలేక జీవితంపై విరక్తి చెంది ఘట్‌కేసర్ మండలం హెచ్‌పిసిల్ ఎదురుగా జాతీయరహదారి పక్కన తన బైక్‌ను నిలిపి రైలు పట్టాల పడుకున్నాడు. రైలు అతనిపై నుంచి వెళ్లడంతో తల, మొండెం వేరుగా విడిపోయి మృతిచెందాడు. ఆత్మహత్య చేసుకున్న నరసింహారాజుకు హైదరాబాద్ అంబర్‌పేట్‌కు చెందిన వాడు కాగా అతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థిక సమస యలతోనే రైలు కింద పడి ఆత్మహ్యాకు పాల్పడ్డారని తెలుస్తోంది. ఈమేరకు సికింద్రాబాద్ జిఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

# పారాలింపిక్స్‌లో ముగిసిన భారత్ పతకాల వేట

## 29 పతకాలతో 18వ స్థానంలో భారత్

## అత్యధికంగా 219 పతకాలతో అగ్రస్థానంలో చైనా

## రెండు, మూడు స్థానాల్లో బ్రిటన్, అమెరికా




**ఢిల్లీ:** పారాలింపిక్స్ గేమ్స్-2024లో భారత్ పతకాల వేట ముగిసింది. ఇందులో భాగంగా ఆదివారం చివరి రోజు పూజా ఓజా చివరి అథ్లెట్‌గా నిలిచింది. ఓజా మహిళల కయాక్ 200 మీటర్ల ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలం కావడంతో పతకాల పోటీ నుండి నిష్క్రమించింది. దీంతో ఈ పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 29 వద్ద ముగిసింది. ఇక ఈ పారిలింపిక్స్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్ పతకాల మోత మోగించింది. స్విట్జర్లాండ్, బెల్జియం, దక్షిణ కొరియా, టర్కీ, అర్జెంటీనా అగ్రశ్రేణి దేశాలను ఓడించి పారిస్ పారా గేమ్స్‌ను ప్రపంచంలోని టాప్ 20 దేశాల జాబితాలో భారత్ చేరింది.

ఈ పారాలింపిక్స్‌లో భారత్‌కు మొత్తం 29 పతకాలు లభించగా, ఇందులో 7 స్వర్ణం, 9 రజతం, 13 కాంస్య పతకాలు ఉన్నాయి. పారాలింపిక్స్ పతకాల పట్టికలో భారత్ 18వ స్థానానికి చేరింది. ఈ పాలింపిక్స్‌లో 219 పతకాలతో (స్వర్ణం 94, రజతం 75, కాంస్యం 50) చైనా అగ్ర స్థానంలో ఉండగా, 124 పతకాలు (49 స్వర్ణం, 44 రజతం, 31 కాంస్యం)తో బ్రిటన్ రెండో స్థానం, 104 పతకాలతో (36 స్వర్ణం, 41 రజతం, 27 కాంస్యం) అమెరికా మూడో స్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో విజయం సాధించడానికి పోటీ పడిన పాకిస్తాన్ పతకాల పట్టికలో 79వ స్థానంతో ముగించింది. ఇక పారాలింపిక్స్‌లో భాగంగా భారత్‌కు మరో స్వర్ణ పతకం, కాంస్య పతకం లభించింది. దీంతో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 29కి చేరింది. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-41 విభాగంలో నవదీప్ సింగ్ ఈ గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నాడు. అయిత అనూహ్య పరిణామాల నేపథ్యంలో నవదీప్‌కు ఈ స్వర్ణ పతకం చేరింది. భారత్ కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుఝామున జరిగిన ఫైనల్లో 47.32 మీటర్ల త్రో విసిరిన నవదీప్, తొలుత రెండో స్థానంలో నిలిచి రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇదే విభాగంలో ఇరాన్‌కు చెందిన అథ్లెట్ సదేగ్ బీత్ సయా 47.64 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. అయితే అంతర్జాతీయ పారాలింపిక్స్ కమిటీ నిబంధనలు ఉల్లంఘించినందుకు సదేగ్‌పై అనర్హత వేటు పడింది. ఈ ఈవెంట్‌లో రెండు సార్లు అతడు ఎల్లో కార్డ్ అందుకున్నాడు. ఫలితంగా ఆఖరి రెండో కార్డ్‌తో పతకానికి అనర్హుడయ్యాడు. అనూహ్యంగా అతనిపై వేటు పడటంతో తదుపరి రెండో స్థానంలో నిలిచిన నవదీప్‌కు రజత పతకం కాస్తా స్వర్ణంగా మారింది. కాగా పారాలింపిక్ కమిటీ 8.1 నియమం ప్రకారం క్రీడల్లో అథ్లెట్ దురుసు ప్రవర్తన, రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు ప్రదర్శించడం నిషేధం. ఒకవేళ ఈ నిబంధనలను అథ్లెట్లు ఉల్లంఘిస్తే రెండు పసుపు కార్డులు అందుకుంటారు. ఫలితంగా రెడ్ కార్డు (అనర్హత) ఎదుర్కోవాల్సిన ఉంటుంది. ఈ విధంగానే సదేగ్‌పై అనర్హత వేటు పడటంతో భారత్‌కు కలిసొచ్చింది. అలాగే మహిళల టీ13 విభాగంలో సిమ్రన్ శర్మ కంచు మోత మోగించింది. సిమ్రాన్ 200 మీటర్ల టీ 12 ఫైనల్ రేసులో 24.75 సెకన్లలో పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలిచింది. 100 మీటర్ల పరుగు పందెంలో పతకాన్ని చేజార్చుకున్న సిమ్రాన్ 200 మీటర్ల రేసులో సత్తా చాటింది.

**భారత్‌కు స్వర్ణం సాధించింది వీరే**

కాగా పారాలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన భారత్ అథ్లెట్లలో భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హర్వీందర్ సింగ్, పారా అథ్లెటిక్స్ పురుషుల క్లబ్ త్రోలో ధరంబీర్, పురుషుల హై జంప్ టీ 64 విభాగంలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-41 విభాగంలో నవదీప్ సింగ్ ఉన్నారు.



## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో.. బోణీ కొట్టిన భారత్ హాకీ టీమ్

**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టైటిల్ వేటను విజయంతో మొదలెట్టింది. విశ్వ క్రీడల తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలో పంజా విసిరింది. ఆదివారం ప్రారంభమైన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో టీమిండియా బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ అద్భుతంగా ఆడి 3-0తో చైనాను చిత్తుగా ఓడించింది. ఆట ఆరంభంలోనే చైనా ఆటగాళ్లు కౌంటర్ అటాక్‌తో భయపెట్టారు. కానీ భారత్ డిఫెన్స్ వాళ్లను సమర్థవంతంగా అడ్డుకుంది. అభిషేక్ సింగ్5వ నిముషంలోనే గోల్ కొట్టి భారత్ ఆదిక్యాన్ని 1-0కు పెంచాడు., ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచలేకపోయాడు. అయితేనేమి ఆ వెంటనే సుఖ్‌జీత్, ఉత్తమ్‌లు తలా ఒక గోల్‌కొట్టడంతో భారత్ 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖర్లో చైనా ఆటగాళ్లు గోల్ కొట్టేందుకు ఎంతో ప్రయత్నించి పెనాల్టీ కార్నర్‌లతో పరువు కాపాడుకోవాలని చూశారు. కానీ భారత్ డిఫెన్స్ వాళ్ల ఎత్తులను చిత్తు చేసింది. తర్వాతి మ్యాచ్‌లో భారత్ జట్టు ఈ నెల 9వ తేదీన జపాన్‌తో తలపడనుంది.




## టి20 సిరీస్ ఆసీస్ క్లీన్ స్వీప్

### స్కాట్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన మూడో టీ20లో 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆసిస్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాటిష్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. స్కాట్లాండ్ బ్యాటర్లల్లో బ్రాండెన్ మెక్‌కల్లమ్ 56 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 3 వికెట్లతో సత్తా చాటగా, హార్డీ, అబాట్ తలా రెండు వికెట్లు సాధించారు. అనంతరం 150 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 16.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయిఛేదించింది. బౌలింగ్‌లో అదరగొట్టిన గ్రీన్, బ్యాటింగ్‌లోనూ దుమ్మురేపాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సల సాయంతో 62 పరుగులతో అర్ధ చెంచరీ చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, మార్ష్ 31పరుగులు చేశాడు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్లీ క్యూరీ2 వికెట్లుపడగొట్టగా, సోలే, జర్వీన్ తలా వికెట్ సాధించారు. ఇక ఈ సిరీస్‌లో విజయం సాధించిన కంగారులు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మూడు టీ20, మూడు వన్డేల సిరీస్‌తో ఇంగ్లడ్‌తో ఆస్ట్రేలియా తలపడనుంది.

## దులీప్ ట్రోఫీలో ఇండియా బి విజయం



**ఢిల్లీ:** దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్ నాలుగు రోజుల్లోనే ముగిసింది. బెంగుళూరు వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా-ఏపై ఇండియా-బి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా-బి బ్యాటర్ ముషీర్ ఖాన్ భారీ శతకంతో 181 పరుగు చేసి విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 321 పరుగులు చేసింది. 94 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన జట్టును 56 పరుగులు చేసిన నవదీప్ సైనీ సహకారంతో ముషీర్ ఆదుకున్నాడు. ఇండియా-ఏ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 4 వికెట్లు, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు, ఆవేశ్ ఖాన్ 2 వికెట్లు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్టు పడగొట్టారు.

### భారీ శతకంతో విజృంభించిన ముషీర్ ఖాన్

ఇండియా-బి బౌలర్లు కలిసికట్టుగా రాణించడంతో ఇండియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగులకు ఆలౌట్ అయింది. ముఖేశ్ కుమార్ 3 వికెట్లు, నవ్‌దీప్ సైనీ 3 వికెట్లు, సాయికిషోర్ 2 వికెట్లు, యశ్‌దయాల్, సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. ఇండియా-ఏ ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ 37 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఇండియా-ఏ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 5 వికెట్లతో రాణించడంతో ఇండియా-బి రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులకు ఆలౌట్ అయింది. ఖలీల్ అహ్మద్ 3 వికెట్లు, ఆవేశ్ ఖాన్, తనుశ్ కోటియన్ తలో వికెట్ తీసుకున్నారు. ఇండియా-బి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ 61 పరుగులు, సర్ఫరాజ్ ఖాన్ 46 పరుగలతో రాణించారు. వికెట్ కీపర్ ధృవ్ జురెల్ ఏడు క్యాచ్‌లు పట్టుకున్నాడు. ఇక 275 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దగిన ఇండియా-ఏ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఓటమి పాలైంది. ఆ జట్టు 198 పరుగులకు ఆలౌట్ అయి, 76 పరుగుల తేడాతో పరాజయాన్ని ఎదుర్కొంది. కెఎల్ రాహుల్ 57 పరుగులతో ఇండియా-ఏను ఆదుకునేందుకు విఫలయత్నం చేశాడు. ఆఖర్లో ఆకాశ్‌దీప్ వేగంగా 43 పరుగులు సాధించినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇండియా-బి బౌలర్లలో యశ్ దయాల్ 3 వికెట్లు, ముకేశ్ కుమార్, నవ్‌దీప్ సైనపీ తలో 2 వికెట్లు, నితీశ్‌రెడ్డి, సుందర్ చెరో వికెట్ పడగొట్టారు.



## యుఎస్ ఓపెన్ విజేతగా సబలెంక

**ఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2024 మహిళల ఛాంపియన్‌గా అరీనా సబలెంక నిలిచింది. ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన జెస్సికా పెగులాపై 7-5, 7-5 తేడాతో సబలెంక గెలుపు సాధించింది. దీంతో తన కెరీర్‌లో తొలిసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ట్రోఫిని అందుకున్న వెంటనే కోర్టంతా తిరుగుతూ ఆమె ఉద్వేగానికి గురయింది. ప్రపంచ నంబర్ 2 ర్యాంకర్ అయిన సబలెంక గత యూఎస్ ఓపెన్ ఫైనల్స్‌కు చేరినప్పటకీ ఆమె టైటిల్‌ను సాధించ లేకపోయింది.

కోకో గాఫ్ చేతిలో ఓటమి చవిచూసింది. అయితే ఇప్పుడు ఈ యూఎస్ ఓపెన్‌ను గెలిచిన 26 ఏండ్ల బెలారస్ క్రీడాకారిణి సబలెంక తన గ్రాండ్ స్లామ్‌ల సంఖ్యను మూడుకు చేర్చింది. 2023, 2024లో సబలెంక ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ నెగ్గింది.

# వాణిజ్యం

## నేడే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** హెల్త్ అండ్ లైఫ్ ప్రీమియంలపై 18శాతం జిఎస్‌టిని తగ్గించడంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జిఎస్‌టి కౌన్సిల్ అనేక ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి సోమవారం సమావేశం కానుంది. ఇన్సూరెన్స్ ప్రీమియంలపై పన్ను భారాన్ని తగ్గించడానికి దేశవ్యాప్తంగా మద్దతు పెరుగుతున్నప్పటికీ, ప్రయోజనాలు వాస్తవానికి పాలసీదారులకు చేరుతాయా లేదా బీమా కంపెనీల వద్దనే ఉంటాయా అనే దానిపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. జిఎస్‌టిని తగ్గించినప్పటికీ బీమా సంస్థలు ఆర్థిక ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయకుండా ఉంచవచ్చు. దేశంలోని ఇన్సూరెన్స్ కంపెనీలు కరోనా తర్వాత పాలసీ క్లెయిమ్స్ పెరిగిన వేళ తమ పాలసీ ప్రీమియంలను పెంచాయి. జిఎస్‌టి తగ్గించబడినా కూడా ఈ పద్ధతి కొనసాగు తుందని చాలా మంది మంత్రులు భయపడుతున్నారు. లాభదాయక నిరోధక చట్టాలు ఇకపై సక్రమంగా లేనందున, పన్ను తగ్గింపు పాలసీదారులకు తక్కువ ప్రీమియంలకు దారితీస్తుందనే హామీ చాలా తక్కువగా ఉంది. రూ.50 వేల నుంచి రూ.60 వేల మధ్య వార్షిక ప్రీమియంలతో బీమా పాలసీలకు పన్ను మినహాయింపు అందించడం అనేది చర్చలో ఉన్న ఒక ప్రతిపాదన. ఇది చాలా మధ్యతరగతి కుటుంబాలకు పెద్దగా సహాయం చేయకపోవచ్చు. నలుగురితో కూడిన సాధారణ కుటుంబం తరచుగా రూ.15 లక్షల కవర్‌తో ఆరోగ్య ఈబీమా పాలసీ కోసం దాదాపు రూ.50వేలు చెల్లిస్తుంది. తీవ్రమైన అనారోగ్యం సంభవించిన ప్పుడు ఇది సరిపోదు. సీనియర్ సిటిజన్‌లకు, వయస్సు ఆరోగ్య ప్రమాదాల కారణంగా ప్రీమియంలు మరింత ఎక్కువగా ఉంటాయి. పన్ను ప్రయోజనాల కోసం అటువంటి పరిమితులను సెట్ చేయడం జిఎస్‌టి వ్యవస్థను క్లిష్టతరం చేస్తుంది. ఇది వాస్తవానికి పన్నును సరళీకృతం చేయడానికి ఉద్దేశించబడింది. ప్రస్తుత తరుణంలో ఆరోగ్య బీమాపై జిఎస్‌టి తగ్గింపుతో వచ్చే ఆదాయ నష్టం గురించి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జాగ్రత్తపడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం కేవలం హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంల నుంచి రూ.8,200 కోట్లకుపైగా వసూలు చేయబడింది.




## టాటా సన్స్ చైర్మన్ యేడాది వేతనం రూ.135 కోట్లు

**ముంబై, సెప్టెంబర్ 8:** టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వేతనం యేడాదికి రూ.135 కోట్లు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆయన ఈ మొత్తం అందుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 20శాతం అధికం. దేశంలోని ఏ ఇతర కంపెనీ బాస్ కూడా ఇంత మొత్తంలో వేతనం అందుకోకపోవడం విశేషం. టాటా సన్స్ సిఎఫ్ఒ సౌరభ్ అగర్వాల్ కూడా యేడాదికి రూ.30 కోట్లు వేతనం అందుకున్నారు. టాటా గ్రూపులో రెండో అతిపెద్ద వేతనం ఆయనదే. టిసిఎస్, టాటా స్టీల్, తాజ్ హోటల్స్ చీఫ్‌ల కంటే ఆయన వేతనమే ఎక్కువ. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ వార్షిక నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. 2016లో టాటా బోర్డులో చేరిన చంద్రశేఖరన్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.113 కోట్లు ఆర్జించారు. ఈ యేడాది రూ.135.32 కోట్లు పొందారు. ఇందులో రూ.121.5 కోట్లు కమీషన్ కాగా, మిగిలిన మొత్తం ఆయన వేతనం. ఇక టిసిఎస్ సిఇఒ కృతి వాసన్ వార్షిక వేతనం రూ.25 కోట్లు కాగా, ఐహెచ్‌సిఎల్ హెడ్ పునీత్ చత్వాల్ వేతనం రూ.19కోట్లుగా ఉంది. టాటా స్టీల్ చీఫ్ టివి నరేంద్రన్ యేడాదికి రూ.17 కోట్లు



అందుకుంటున్నారు. ఇక టాటా గ్రూపులో అత్యధిక వేతనం అందుకుంటున్న వారిలో టాటా పవర్ సిఇఒ ప్రవీర్ సిన్హా, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సునీల్ డిసౌజా యేడాదికి రూ.10 కోట్లు చొప్పున అందుకుంటున్నారు. టాటా కెమికల్స్ సిఇఒ ఆర్ ముకుందన్ రూ.8కోట్లు ఆర్జిస్తున్నారు. టాటా గ్రూపు సిఇఒలకు వేతనంతో పాటు కంపెనీలో వాటాలూ ఉంటాయి. అయితే విప్రో సిఇఒగా వ్యవహరించిన థియరీ డెలాపోర్టే గత ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.167కోట్లు కంపెనీ నుంచి అందుకున్నారు. ఈ మొత్తంలో పరిహార ప్యాకేజీతో పాటు ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్ చెల్లింపులు ఉన్నాయి. దీంతో వేతనం పరంగా చంద్రశేఖరన్ అత్యధిక వేతనం అందుకుంటున్న వ్యక్తిగా నిలిచారు.

## అప్పుల కోసం స్పైస్‌జెట్ తిప్పలు!

**ముంబై, సెప్టెంబర్ 8:** గ్రౌండ్ అయిన విమానాలను తిరిగి సర్వీసులోకి తెచ్చేందుకు స్పైస్‌జెట్ సంస్థ ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్, వారెంట్స్ రూపంలో రూ.3,200 కోట్లు సేకరించాలని ప్రణాళికలు చేస్తోంది. అయితే అప్పులను తీర్చడానికి గానూ, ఇప్పటికే గ్రౌండ్ అయిన విమానాలను కూడా తిరిగి సర్వీసులోకి తెచ్చేందుకు ఈ ఫండ్స్‌ను సేకరించి, వాటికోసం వాడనున్నట్లు సంస్థ తెలిపింది. అయితే స్పైస్‌జెట్ ఇన్వెస్టర్ల ప్రజెంటేషన్‌లో రూ.736 కోట్లను ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా, వారెంట్స్‌ను ఇష్యూ చేయడం ద్వారా, వారెంట్స్‌ను ఇష్యూ చేయడం ద్వారా సేకరించాలని, మరో రూ.2500 కోట్లను క్యూఐపి ద్వారా సేకరించాలని ప్రణాళికలు చేస్తున్నట్లు సంస్థ తెలిపింది. అయితే గతేడాదే డిసెంబర్ నెలలో రూ.2,250 కోట్లు సేకరిస్తామని కంపెనీ తెలిపినా, కేవలం రూ.1,060 కోట్లను మాత్రమే ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా సేకరించగలిగింది. ప్రస్తుత రూ.3,200 కోట్ల ఫండ్స్ సేకరణ మాత్రం షేర్‌హోల్డర్ల అనుమతులపై ఆధారపడి ఉంది. కాగా తమ సంస్థలో విమానాలు తగ్గడం, వర్కింగ్ కేపిటల్ ఖర్చులు పెరగడం, ఎయిర్‌పోర్టుల వద్ద ఫిక్స్‌ండ రెంటల్స్ ఉండడం, బకాయిలు లాంటి నలు సమస్యలను సంస్థ ఎదుర్కొంటోంది.




## ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు

**ముంబై, సెప్టెంబర్ 8:** గడచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు వారాల పాటు బుల్ జోరును కొనసాగించిన తర్వాత అనూహ్యంగా నష్టాలను చవి చూశాయి. దీనికి ప్రధానంగా అమెరికా మార్కెట్లలో కల్లోలం ప్రధాన కారణంగా నిలిచింది. అయితే ఈక్రమంలో చాలా మంది పెట్టుబడిదారులు రానున్న వారం ఎలా ఉంటాయనే గందరగోళం ఉంది. ఈ క్రమంలో మార్కెట్లను ప్రభావితం చేయనున్న అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం. వాస్తవానికి మార్కెట్లు ఓవర్ బాట్ జోన్‌లో ఉన్నందున ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో షార్ప్ కరెక్షన్ కనిపించింది. ఎఫ్ఎంసిజి, ఫార్మా వంటి డిఫెన్సివ్ స్టాక్‌లు కరెక్షన్ సమయంలో స్థితిస్థాపకతను చూపుతాయని భావిస్తున్నారు. నిపుణులు ఈ అనిశ్చిత దశలో వ్యాపారులు నష్టాన్ని కలిగించే ట్రేడ్‌లను సగటున తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో పెట్టుబడిదారుల చూపు దేశీయంగా పెట్టుబడిదారులు సెప్టెంబర్ 12న భారత దేశ పారిశ్రామికోత్పత్తి సూచిక, వినియోగదారుల ధరల సూచిక విడుదలతో కీలక ఆర్థిక సూచికల డేటా కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లో ఇప్పటికీ ఐపిఒల రద్దీ కొనసాగుతూనే ఉంది. కొత్తగా 13 ఐపిఒలు మార్కెట్లోకి వస్తుండగా, 8 లిస్టింగ్‌లు కూడా జరగనున్నాయి. గడచిన వారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.2,430.48 కోట్లను ఇన్ ఫ్యూజ్ చేశారు. ఇదే క్రమంలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా కొనుగోళ్ల జోరును కొనసాగించి రూ.7,442.19 కోట్లను మార్కెట్లో పెట్టుబడులుగా పెట్టారు. అలాగే ఎఫ్‌పిఐలు రూ.10,978 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలలో పెట్టుబడిపెట్టాయి. భారతీయ పెట్టుబడిదారులు యుఎస్‌పై దృష్టిసారించి గ్లోబల్ మార్కెట్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తారు. వాస్తవానికి ట్రేడర్లు, ఇన్వెస్టర్లు ప్రారంభంలో ఊహించిన దాని కంటే బలహీనమైన యుఎస్ ఉద్యోగ డేటాకు ప్రతిస్పందిస్తారు. సెప్టెంబర్ 11న అమెరికా ద్రవ్యోల్బణం నివేదిక, సెప్టెంబర్ 14న ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా అదనపు కీలకమైన డేటా, ఫెడ్ సంభావ్య ద్రవ్య విధాన కదలికలపై మరింత అంతర్దృష్టిని అందిస్తుంది.



## ఐపిఒకు ట్రాఫిక్‌సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్

**ముంబై, సెప్టెంబర్ 8:** ట్రాఫిక్ సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం కంపెనీ ఐపిఒ సెప్టెంబర్ 10 నుంచి 13 వరకు అందుబాటులో ఉండనుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.70గా నిర్ణయించింది. ట్రాఫిక్‌సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ ఐపిఒ రూ.44.87 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఐపిఒ పూర్తిగా తాజా ఇష్యూగా కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రమోటర్లుగా జితేంద్ర నారాయణ్ దాస్, పూనమ్ దాస్ ఉన్నారు. ఐపిఒ ప్రారంభానికి ముందే ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ షేర్లపై భారీ స్పందన కనిపిస్తోంది. దీంతో ఐపిఒకు గ్రే మార్కెట్లలో బలమైన స్పందన నమోదైంది. ప్రస్తుతం గ్రేమార్కెట్లో ఒక్కో షేరుపై రూ.80 ప్రీమియం ధర పలుకుతోంది. ఇదే ధర లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే ఒక్కో షేరు మార్కెట్లో రూ.150 ధరకు బలమైన జాబితాను నమోదు చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే కంపెనీ షేర్లపై బెట్టింగ్ వేసి షేర్లు పొందే దరఖాస్తుదారులు 115 శాతం రాబడిని అందుకుంటారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ షేర్ల లిస్టింగ్ సెప్టెంబర్ 17న ఉంటుందని తెలుస్తోంది.




## వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, సెప్టెంబర్ 8:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన వినియోగదారులకు షాక్‌ఇచ్చింది. తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. అయితే 3 నెలల కాల వ్యవధి మినహా ఎలాంటి రుణ రేట్లను బ్యాంకు సవరించలేదు. మూడు నెలల కాలానికి రుణ రేటు 9.25 శాతం నుంచి ఇప్పుడు 9.30 శాతానికి పెరిగింది. ఈ పెంపు సెప్టెంబర్ 7 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంకు తన వెబ్‌సైట్‌లో చూపిస్తుంది. వడ్డీరేట్లు ప్రస్తుతం 9.10శాతం నుంచి 9.45శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ వడ్డీరేటు 9.10శాతం, ఒక నెలకు 9.15 శాతం, మూడు నెలల వ్యవధి కాలానికి మాత్రం ఇంతకు ముందు 9.25శాతం ఉండగా, ఇప్పుడు 5బిపిఎస్ పాయింట్ల పెంపుతో 9.30శాతానికి పెరిగింది. ఆరు నెలలకు 9.40శాతం, ఒక సంవత్సరం కాలానికి 9.45శాతం వద్ద ఉంది. ఈ పెంపుదలతో బ్యాంకు నుంచి మూడు నెలల కాలానికి తీసుకునే హోమ్ లోన్, వ్యాపార, వ్యక్తిగత రుణంపై వడ్డీ పెరగనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14